ఫండే
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం : fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
15-4-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 74, పేజీలు : 10+4 వెల : 6.50

వచ్చే పదేళ్లలో మరో కొవిడ్ తరహా మహమ్మారి 5లో
పత్తి ఫ్యాక్టరీలో భారీ అగ్ని ప్రమాదం 7లో


హైదరాబాద్‌లో శుక్రవారం ఆవిష్కరించిన 125 అడుగుల అంబేద్కర్ మహావిగ్రహం

## అంబేద్కర్ ఆశయాలు పాటించడమే
# మనం ఇచ్చే ఘన నివాళి

### ప్రకాశ్ అంబేద్కర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్14:** దేశానికి రెండో రాజధానిగా హైదరాబాద్‌లోనే ఉండాలనే బిఆర్ అంబేద్కర్ ఆశయం నెరవేరలేదని ఆయన మనవడు ప్రకాశ్ అంబేద్కర్ తెలిపారు. హుస్సేన్‌సాగర్ వద్ద నెలకొల్పిన 125 అడుగుల బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన రాజ్యాంగ నిర్మాత ఆశయాలు, కీర్తిని గురించి ప్రసంగించారు. ≫2

# అడుగుజాడ అంబేద్కర్‌ది

## దేశాన్ని శక్తిమంతం చేసిన రాజ్యాంగం ఆయనిచ్చినదే
## అంబేద్కర్ స్ఫూర్తితోనే పేదరిక నిర్మూలన చర్యలు చేపట్టాం
## 132వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన సిఎం జగన్


శుక్రవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న సిఎం జగన్, తదితరులు

**విజయవాడ, ఏప్రిల్14, ప్రభాతవార్త ప్రతినిధి:** భారత దేశాన్ని విశ్వవ్యాప్తంగా అత్యంత శక్తివంతంగా ఎదిగేందుకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చర్యలు తీసుకున్నారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.రాజ్యాంగ రచనల్లో ఆయన ఆయా ప్రాధాన్యతారంగాల అభివృద్ధికి సూచించిన మార్గదర్శకాలు దేశం అభివృద్ధి చెందటానికి దోహదం చేసాయన్నారు. కులరహిత సమాజాన్ని తన రాజ్యాంగరచన ద్వారా దేశంలో నెలకోల్పేందుకు బాబాసాహేబ్ స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. ఆయన స్ఫూర్తితోనే పేదరికం అంతిమ లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. విశ్వవ్యాప్తంగా గుర్తింపు పొందే దిశలో ఈ ఏడాది జూలై నాటికి విజయవాడలో బాబాసాహేబ్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. భారతరత్న బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శుక్రవారం తన వ్యక్తిగత కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి విగ్రహానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలన్ని ఆదర్శనీయంగా తీసుకున్నాయన్నారు. రాష్ట్రం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం ప్రత్యేకంగా ≫2



## ప్రభుత్వ బంగ్లా ఖాళీ చేసిన రాహుల్
### సామాన్లు సోనియా నివాసానికి తరలింపు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ తన ఎంపి పదవిపై అనర్హత వేటుపడటంతో ఢిల్లీలోని ప్రభుత్వ బంగ్లాను శుక్రవారం ఖాళీ చేశారు. ఏప్రిల్ 22లోగా ఆయన తన బంగ్లాను ఖాళీ చేయాలని లోక్ సభ హౌజింగ్ కమిటీ ఇప్పటికే నోటీస్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో రాహుల్ తనకు కేటాయించిన ప్రభుత్వ బంగ్లాను ఖాళీ చేశారు. ఢిల్లీలోని 12తుగ్లక్ లేన్‌లోని ప్రభుత్వబంగ్లాలో ఉన్న సామానును శుక్రవారం ట్రక్కుల ద్వారా తరలించారు. ఢిల్లీలోని 10 జనపథ్‌లోని సోనియాగాంధీ నివాసానికి సామాన్లనుతరలించారు. రాహుల్‌గాంధీ 2004 నుంచి వరుసగా నాలుగుసార్లు లోక్ సభకు ఎన్నికయ్యారు. తొలిసారి ఎన్నికైననాటి నుంచి ఆయన ఢిల్లీలోని తుగ్లక్ లేన్ లోని భవనంలోనే ఉంటున్నారు. ≫2

## ఒక్కరోజులోనే 11,109 కేసులు
### విజృంభిస్తున్న కరోనా
### కరోనాతో 29 మంది మృతి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:** భారత్‌లోకరోనా కొత్తకేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 11,109 కేసులు నమోదయితే 29 మంది మృతిచెందారు. దీనితో క్రియాశీలకేసులు 50వేలకు చేరువగా ఉన్నాయి. మొత్తం 49,622కి పెరిగినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. చనిపోయిన వారిలో ముగ్గురు చొప్పున ఢిల్లీ, రాజస్థాన్‌లోను ఛత్తీస్‌ఘర్, పంజాబ్‌లలో ఇద్దరు చొప్పున, హిమాచల్, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్; మహారాష్ట్ర, ఒడిశా, పుదుచ్చేరి, తమిళనాడు, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్‌లలో ఒక్కొక్కరుచొప్పున మరణించారు. వీరితోపాటు మరో తొమ్మిది మంది ఉన్నట్లు కేరళ వెల్లడించింది. గత 24గంటల్లో 6456 మందిరోగులు కోలుకున్నారు. మొత్తం రికవరీలు 4,42,16,583కి పెరిగింది. జాతీయ స్థాయిలో కరోనా రికవరీరేటు 98.71శాతంగా ఉంది. మరణాల రేటు 1.19శాతంగా ఉన్నట్లు తేలింది. రోజువారి పాజిటివిటీరేటు 5.01శాతంగా ఉంటే వారం ప్రాతిపదికన పాజిటివిటీరేటు 4.29శాతంగా ఉంది. గత 24 గంటల్లో కేవలం 467డోసులు మాత్రమే టీకాలు వేసామని ఆరోగ్యశాఖ ప్రకటించింది. దేశవ్యాప్తంగా ఇప్పటివరకూ 220.66కోట్ల టీకాలు వేసారు. 95.21కోట్లు రెండో డోసు, ≫2

# ఉక్కు ప్రై'వేటు' ఆగదు..

## వైజాగ్ స్టీల్‌ప్లాంట్ నుంచి పెట్టుబడుల ఉపసంహారణ కొనసాగుతుందన్న కేంద్రం

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపేది లేదని కేంద్రం స్పష్టం చేసింది. రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్(ఆర్ఐఎన్)లో పెట్టుబడుల ఉపసంహారణ ప్రక్రియను నిలుపదల చేయలేదని తెలిపింది. ఈ ప్రక్రియను నిలుపుదల చేసినట్లు వస్తున్న వార్తలను కేంద్ర ఉక్కుమంత్రిత్వ శాఖ తీవ్రంగా ఖండించింది. స్టీల్‌ప్లాంట్‌లో పెట్టుబడుల ఉపసంహారణ ప్రక్రియ కొనసాగుతొందని స్పష్టం చేసింది. స్టీల్‌ప్లాంట్ పనితీరు మెరుగుకు ప్రభుత్వం, రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ తన వంతు కృషి చేస్తున్నాయంటూ ఈ మేరకు ఉక్కుమంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. ఇప్పటికిప్పుడు స్టీల్ ప్లాంట్ ప్రైవేటుపరం చేయాలని కేంద్రం అనుకోవడం లేదని, ప్లాంటును బలోపేతం చేసే ప్రయత్నాలు చేస్తున్నామంటూ కేంద్రమంత్రి పగ్గన్ సింగ్ నిన్న ప్రకటించారు.

ఈ విషయంలో ఉక్కు యాజమాన్యం, కార్మిక సంఘాలతో ప్రత్యేకంగా చర్చిస్తామని తెలిపారు. మంత్రి కేంద్రమంత్రి పగ్గన్ సింగ్ ప్రకటన గమనించినప్పుడు ఆయన వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ తాత్కాలిక ఆగుతుందనే విషయం స్పష్టమవుతుంది. ఈ రోజు ఉక్కు మంత్రిత్వ శాఖ ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ ప్రైవేటీకరణ ప్రకటన కొనసాగుతుంది. ఇందుకు సంబంధించిన సాంకేతికం శాలను వివరించింది.

విద్యుదాఘాతానికి నలుగురు మృతి 2లో



## జనసేన ప్రధాన కార్యదర్శిగా నాగబాబు

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శిగా కొణిదెల నాగబాబును నియమిస్తూ పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేసారు. నాగబాబు ప్రస్తుతం జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడిగా ఉన్నారు. ఆయన సేవలు పార్టీకి మరింత ఉపయోగపడే విధంగా కీలక బాధ్యతలను అప్పగించారు. పార్టీ పరంగా కొన్ని కీలకనిర్ణయాలను తీసుకునే అవకాశం ప్రధాన కార్యదర్శికి ఉంటుంది. నాగబాబు ఇకపై పార్టీకార్యకలపాలను పూర్తి స్థాయిలో చూస్తారు. ఆయన వివిధ ప్రాంతాల్లో పార్టీ క్యాడర్‌ను పటిష్టం చేసేందుకు ఎక్కువగా దృష్టి పెడతారు. విదేశాల్లో ఉన్న జనసేన పార్టీ ప్రతినిధులు, అభిమానాల్ని సమన్వయ పరిచే బాధ్యతల్ని కూడా నాగబాబు నిర్వర్తిస్తారు. ఎన్ఆర్ఐల సేవలను పార్టీ కోసం ఉపయోగించుకోనన్నారు. నెల్లూరుకు చెందిన వేములపాటి అజయ్‌కుమార్‌ను ≫2

## వివేకా హత్యకేసు
# ఉదయ్‌కుమార్ రెడ్డి అరెస్టు

### గతంలో అవినాష్‌కు వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేసిన ఉదయ్
### మరో 15మందికి త్వరలో నోటీసులు!


**పులివెందుల, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో సీబీఐ అధికారులు వేముల మండలం గొల్లలగూడూరు గ్రామానికి చెందిన గజ్జల ఉదయ్‌కుమార్‌రెడ్డి అనే వ్యక్తిని శుక్రవారం అరెస్టు చేసి మరోసారి దూకుడు పెంచారు. ఉదయ్‌కుమార్‌రెడ్డి తండ్రి ప్రకాష్‌రెడ్డి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మామకు చెందిన దినేష్‌నర్సింగ్ హోంనందు చాలా ఏళ్లుగా పనిచేస్తూ వారి కుటుంబానికి నమ్మకస్తుడిగా ఉన్నారు. వైఎస్ అవినాష్‌రెడ్డి ఎంపీ అయిన తరువాత ప్రకాష్‌రెడ్డి కొడుకు అయిన ఉదయ్‌కుమార్‌రెడ్డి కొంతకాలం వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేశారు. ఉదయ్‌కుమార్‌రెడ్డి యురేనియం కర్మాగారంలో ఉద్యోగం చేస్తున్నారు. వివేకా హత్య జరిగిన రోజు ఉదయ్‌కుమార్‌రెడ్డికి కూడా ఎక్కువ ఫోన్‌కాల్స్ వెళ్లినట్లు, హత్య సంఘటనలో ఆధారాలను తుడిచిన విషయంలో పాత్ర ఉందని సీబీఐ అధికారులు గుర్తించారు. ఈ కేసులో పలుమార్లు ఇప్పటికే విచారించారు. ఈ మధ్యకాలంలోనే సీబీఐ


ఉదయ్‌కుమార్ రెడ్డి

విచారణను ఏప్రిల్ చివరికల్లా పూర్తి చేయాలని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సూచించడంతో సీబీఐ అధికారులు విచారణను వేగవంతం చేశారు. ఇందులో భాగంగానే ఉదయ్‌కుమార్‌రెడ్డిని సీబీఐ అధికారులు అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. దీంతో పులివెందుల నియోజకవర్గంతో పాటు కడపజిల్లా వ్యాప్తంగా ఉదయ్‌కుమార్ ≫2

## హిందూరాజ్యం కోసం
# ప్రధాని మోడీ కుట్రలు

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో హిందూరాజ్యంను అమలులోకి తీసుకుని వచ్చేందుకు ప్రధాని నరేంద్రమోడీ కు ట్రలు పన్నుతున్నారని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాష్ కారత్ అన్నారు. ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోన్మాద భారతీయ జనతా పార్టీని, ప్రధాని నరేంద్ర మోడీని సాగనంపుదామం, దేశాన్ని కాపాడుదమంటూ విజయవాడలో సీపీఎం, సీపీఐ సంయుక్తంగా "ప్రచారభేరీ"ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రకాశ్‌కారత్ మాట్లాడుతూ ఇప్పుడు మన దేశాన్ని పాలిస్తున్న వారు స్వతంత్ర సంగ్రామంలో ఎన్నడు పాల్గొనలేదన్నారు. ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని పాశ్యాత్య వైఖరిలో కాకుండా మనుస్మృతి అనుసరించాలని చెప్పుకొచ్చిందన్నారు. ఆర్ఎస్ఎస్ బ్రిటిష్ వాళ్ళకు వ్యతిరేకంగా పోరాడలేదన్నారు. వాళ్ళు ముస్లింలకు వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు. మోడీ రాజ్యాంగంపై ప్రమాణం చేసి ఆ రాజ్యాంగాన్ని వమ్ముచేసి హిందు


సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు ప్రకాష్ కరత్

రాజ్యం ఏర్పాటుకు ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు నోరు ఎత్తడానికి లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏజెన్సీలను ఉపయోగించి ప్రతిపక్ష నాయకులను భయపెడుతున్నారన్నారు. మోడీ ప్రభుత్వం హిందుత్వ సిద్ధాంతం తెచ్చేందుకు ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ముస్లింలు, మైనార్టీల లవ్‌జిహద్, గోహత్య అంటూ కొత్త చట్టాలు తెస్తూ కేసు పెడుతున్నారన్నారు. 2014లో అదాని ఆస్తి రూ.50వేల కోట్లు నుంచి 2022 నాటికి రూ.10,50లక్షల కోట్లుకు చేరిందని తెలిపారు. మోడీ ప్రభుత్వంలలో అసమానతలు పెరిగిపోయాయన్నారు. సాధారణ ప్రజలు ఈ సమయంలో ధరలు పెరుగుదల వల్ల ఎంతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారులపై సంపదపన్ను, క్యాపిటల్‌గేన్స్ టాక్స్, ఇతర టాక్స్‌లు వేయడం లేదన్నారు. దీనితో సాధారణ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారులపై సంపద పన్ను, క్యాపిటల్‌గేన్స్ టాక్స్, ఇతర ట్యాక్స్‌లు వేయడం లేదన్నారు. దీనితో సాధారణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.
చిన్న తరహా పరిశ్రమలు ఉద్యోగాల కల్పన ≫2



## ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు సిబిఐ నోటీసులు
### లిక్కర్ స్కాంలో రేపు విచారణ

**హైదరాబాద్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో సిబిఐ అధికారులు ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌ను టార్గెట్ చేశారు. ఇప్పటివరకు ఆప్ పార్టీకి చెందిన ముఖ్య నేత ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా సహా పలువురిని విచారించడంతో అరెస్టు చేసిన సిబిఐ తాజాగా ఇదేకేసులో సిఎం కేజ్రీవాల్‌కు శుక్రవారం నాడు నోటీసులు జారీచేసింది. ఈ నెల 16వ తేదీన విచారణకు రావాలని ఆ నోటీసులో ఆదేశించారు. ఢిల్లీలోని సిబిఐ ప్రధానకార్యాలయంలో ఈ విచారణ జరిగే వీలుంది. కాగా ఈ నోటీసులపై కేజ్రీవాల్ ≫2


శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న చంద్రబాబు

## జగన్ హయాంలో
# దళితులపై దమనకాండ
### అంబేద్కర్ దేవుడితో సమానం: చంద్రబాబు

**గుడివాడ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పాలనలో దళితులపై దమనకాండ జరుగుతుందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు విమర్శించారు. కృష్ణాజిల్లా, గుడివాడ వికెఆర్ అండ్ వివిఎన్‌బి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో ఆయన పాల్గొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో దళితులపై 6వేలకు పైగా దారుణాలు జరిగాయన్నారు. జగన్ లాంటి పాలకులు దళితుల్ని, ప్రజల్ని వేధిస్తారన్న విషయం మహానుభావుడు అంబేద్కర్‌కు తెలిసుంటే రాజ్యాంగం ద్వారానే ఇటువంటివారు అధికారంలోకి రాకుండా చేసేవారన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ భారతదేశ ఆస్తి అని, ఆయన పూర్తిగా ప్రజల మనిషి, ఆయన ఏ వర్గానికో ప్రాంతానికో పరిమితం కాదని, ఆయన రాసిన రాజ్యాంగాన్ని నిజంగా అమలు చేయడమంటే సమాజంలో ఆర్థిక అసమానతలు లేకుండా చేయడమేనన్నారు. ఎన్డీఏ కన్వీనర్‌గా నాడు కెఆర్.నారాయణన్‌ను రాష్ట్రపతిగా ప్రతిపాదించానన్నారు. ప్రతిభాభారతి, జిఎంసి బాలయోగిలను శాసనసభ, లోక్‌సభ స్పీకర్లను చేసింది తెలుగుదేశం పార్టీయేనన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ వేసి అది ఇచ్చిన 42ప్రతిపాదనలను ఆమోదించి అంటరానితనం నిరూ మ్మలనకు టిడిపి ఎనలేని కృషి చేసిందన్నారు.

డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ గురించి నేటి యువత తెలుసుకోవాలన్నారు. సాధారణ కుటుంబంలో పుట్టి అసా ధారణ శక్తిగా ఎదిగిన మహానుభావుడు అంబేద్కరన్నారు. ఆయన చరిత్రతోపాటు ప్రజాహితం కోసం పనిచే సిన గొప్పవాళ్ళ గురించి యువత ఖచ్చితంగా తెలుసుకోవాలని సూచించారు. బడుగు బలహీనవర్గాలు, దళి తుల్ని ఆర్థికంగా, సామాజికంగా చైతన్యవంతుల్ని చేయడానికి, వారిలో ధైర్యం నూరుపోయడానికి తాను అం బేద్కర్ మార్గానే ఎంచుకొని, ఆయన చూపిన బాటలోనే నడిచానని స్వర్గీయ ఎన్టీఆర్ ఒక సందర్భంలో చెప్పారన్నారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి సమాజంలో చిన్నచూపుకు గురవుతున్న వర్గాలనుఆదుకోవడానికి వారికి అంబేద్కర్ ≫2



అంబేద్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం న్యూఢిల్లీలో విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, ప్రధాని మోదీ, సోనియాగాంధీ తదితరులు

# జగన్ హాయాంలో దళితులపై దమనకాండ

>> రిజర్వేషన్లు కల్పించారన్నారు. అంబేద్కర్ మహాశయుడు కేవలం ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వాడనే దురాభిప్రాయాన్ని వీడాలన్నారు. రాజ్యాంగం రాసిన తరువాత అంబేద్కర్ నెహ్రూ కేబినెట్లో మంత్రిగా చేరారన్నారు. ఆ సమయంలో మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు ఇవ్వాలని ప్రతిపాదించారని, కానీ ఆనాడు ఆ బిల్లు చట్టసభల్లో పాస్ కాలేదన్నారు. ఆనాటి అంబేద్కర్ కలను ఎన్టీఆర్ నిజం చేశారన్నారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించి, అంబేద్కర్‌కు నిజమైన వారసుడిగా పేరుపొందారన్నారు. వారసులు అంటే మహానుభావుల ఆశయాల్ని నిజంచేసే వారి సిద్ధాంతాల్ని ఆచరణలో అమలు చేసేవారన్నారు. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ చైర్మన్ అయ్యాక అంబేద్కర్ భారతరత్న వచ్చే విధంగా కృషి చేశారన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని పార్లమెంట్‌లో ప్రతిష్ఠించడంలో తెలుగుదేశం పార్టీ ఎనలేని కృషి చేసిందన్నారు. ఇళ్ల నిర్మాణంలో నూటికి 50శాతం రిజర్వేషన్లు ఎస్సీ, ఎస్టీలకు అమలుచేసిన ఘనత, ఎస్సీ ఎస్టీలకు నాణ్యమైన ఉచితవిద్య అందించేందుకు రెసిడెన్షియల్, గురుకుల పాఠశాలలతో సరికొత్త విద్యా వ్యవస్థకు శ్రీకారం చుట్టింది ఎన్టీఆరేనన్నారు. 125అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించి, అమరావతిలోని స్మృతివనం నిర్మాణానికి అంకురార్పణ చేశామన్నారు. టిడిపి ప్రభుత్వం అమరావతిలో ప్రారంభించిన స్మృతివనం ప్రాజెక్టుల వైసిపి ప్రభుత్వం పూర్తిగా అటకెక్కించిందన్నారు. రివర్ ఫాలనవల్ల 15ఎకరాల్లో రూ.100కోట్లతో నిర్మించ తలపెట్టిన అంబేద్కర్ స్మృతివనం ప్రాజెక్టు జగన్ ప్రభుత్వం తిలోదకాలు ఇచ్చిందన్నారు. సబ్‌ప్లాన్ ప్రకారం ఎస్సీలకు నిధులు కేటాయించి, ఆ సొమ్మును వారి సంక్షేమానికి వినియోగించాలి. చట్టప్రకారం ఎస్సీలకు దక్కాల్సిన హక్కులు, న్యాయాన్ని కూడా లేకుండా చేశారని విమర్శించారు. ఒక్కఛాన్స్ అని అధికారంలోకి వచ్చి ఎస్సీలకు తీరని ద్రోహం చేసిన వ్యక్తిగా జగన్ చరిత్రలో నిలిచిపోతాడన్నారు. ఎస్సీ కుటుం బాలల్లో ఎంతమంది చదువుకున్న పిల్లలు ఉంటే అందర్నీ ఉన్నత విద్యావంతుల్ని చేసింది టిడిపి అన్నారు. ఒక కుటుంబంలో ఇద్దరు పిల్లలుంటే జగన్ అమ్మఒడి ఒక్కరికే ఇస్తూ, మరొకరి చదువుకు అడ్డు పడుతున్నాడన్నారు. టిడిపి హాయాంలో ఎస్సీల కోసం 27 ప్రత్యేక పథకాలు అమలు చేశామన్నారు. జగన్ ముఖ్యమంత్రి కాగానే వాటన్నింటిని రద్దు చేశారన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వారిని కులాలకు అతీతంగా ఆదుకుంటేనే ఆర్థిక అసమానతలు తగ్గుతాయన్నారు. రూ.33వేలకోట్ల సబ్‌ప్లాన్ నిధుల్ని జగన్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. అంబేద్కర్ విదేశీ విద్య, బెస్ట్ అవైలబుల్ స్కూళ్లు, కులాంతర వివాహం చేసుకునే వారికి ఇచ్చే ఆర్థిక ప్రోత్సాహం వంటివాటిని రద్దుచేశారన్నారు. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎస్సీలకు 150యూనిట్ల ఉచిత విద్యుత్ అందించానన్నారు. దాన్ని కూడా జగన్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. 4ఏళ్లలో విద్యుత్ ఛార్జీలు దారుణంగా పెంచారన్నారు. విద్యుత్ ఎక్కువ వాడుతున్నారని పింఛన్లు, రేషన్‌కార్డులు తీసేస్తున్నారన్నారు. చరిత్రలో ఎప్పుడులేని విధంగా జగన్ ప్రభుత్వంలోనే దళితులపై దాడులు ఎక్కువయ్యాయన్నారు. తెలుగుదేశంపార్టీ తెలుగుదేశంకోసం, తెలుగుజాతి కోసం, పేదలకోసమే పనిచేసు ఉదని, పేదరికమే లేని సమాజమే తెలుగుదేశం లక్ష్యమన్నారు. అంబేద్కర్ మహాశయుడి స్ఫూర్తితో, ఎన్టీఆర్ బాటలో తెలుగుదేశం పార్టీ పేదల సేవలోనే తరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రావి వెంకటేశ్వరరావు, వెనిగండ్ల రాము, మాజీ ఎంపి కొనకళ్ళ నారాయణ, మాజీ మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, కొల్లు రవీంద్ర, పిన్నమనేని వెంకటేశ్వరరావు, పోలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, మాజీ ఎమ్మెల్యేలు నల్లగట్ల స్వామిదాసు, బూరగడ్డ వేదవ్యాస్, బోడే ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ వైవిబి.రాజేంద్రప్రసాద్, నాయకులు పట్టాభి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# అడుగుజాడ అంబేద్కర్‌ది

>> సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామన్నారు.మహిళలకు అన్ని విధాలుగా ప్రయోజనం చేకూర్చే కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు.అంబేద్కర్ స్ఫూర్తిగా రాష్ట్ర ప్రభుత్వంఎస్సీ,ఎస్టీ వర్గాల హక్కులను కాలరాయడానికి ప్రయత్నించే ఆరాచకశక్తులపై అత్యంత కఠినంగా చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.దళిత,ఆదివాసి వర్గాలకు వ్యతిరేకంగా నేరాలకు పాల్పడే వారు ఎవ్వరైనప్పటికి ఉపేక్షించేది లేదని తెల్పిచెప్పారు.ఎస్సీ,ఎస్టీ చట్టానికి సంబంధించి రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా పోలీసుశాఖ కఠిన నిర్ణయాలు తీసుకుందన్నారు.తప్పుచేసిన వారు తమ వారైనా సరే.సంబంధిత పోలీసు అధికారులపైన ఆ శాఖ అత్యంత కఠినంగా చర్యలు తీసుకుందన్నారు.అణగారిన వర్గాలు పోలీసుల దగ్గరయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎస్సీఎస్టీ అత్యాచారం,హత్యకు గురైన వారి కుటుం బాలకు ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తున్నామన్నారు.గడిచిన ఆరేళ్లలో పోలిస్తే రాష్ట్రంలో 2020లో ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టపరిధిలో భారీగా కేసులు తగ్గాయన్నారు.తమ ప్రభుత్వం అణగారిన వర్గాలకు అండగా నిలుస్తోందన్నారు.ఎస్సీలకు ప్రజాకోర్టులో ఇచ్చిన హామీలు నేరవేరుస్తున్నామన్నారు. ఎస్సీలపై హద్దులు మీరి ప్రవర్తించడమే కాకుండా.నిర్లక్ష్యంగా వ్యవహారించిన ఎస్సైనీ.సీఐలపై తీవ్రస్థాయిలో చర్యలు తీసుకున్నామన్నారు .వేధింపులకు గురైన కేసుల్లో బాధితులకు ఆర్థిక సహాయాన్ని ఎప్పటికప్పుడు అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వాలు ఎస్సీ,ఎస్టీల ఆత్మగౌరవానికి భంగం కలిగించే రీతిలో వ్యవ హరించాయన్నారు,వారి కనీస హక్కులకు భంగం కలుగుతున్నా,నిమ్మకు నీరె త్తిన రీతిలో వ్యవహరించాయన్నారు.ఎస్సీ,ఎస్టీ చట్టం అమలుపై క్రమం తప్ప కుండా సమీక్ష జరుగాల్సివుండగా 2013 తరువాత ఇప్పటి వరకు రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీల అభ్యున్నత,వారి హక్కులకు సంబంధించి ఎస్సీ.ఎస్టీలపై వేధింపుల నిరోధక చట్టం అమలుపై రా ష్ట్ర స్థాయి హైపవర్ విజిలెన్స్,మానిటరింగ్ కమిటీ సమావేశం జరుగలేదన్నారు,చట్టం అమలులో గత ప్రభుత్వం దృష్టి పెట్టలేదన్నారు,అత్యంత దుర్మార్గంగా వ్యవహరించిందన్నారు.ఉన్నత స్థాయిలో ఎన్నడు ఎస్సీ,ఎస్టీల సంక్షేమంపైన దృష్టి పెట్టలేదన్నారు.అయితే తమ ప్రభు త్వం ఇకపై ఈ కోవకు చెందిన పరిస్థితులుండవన్నారు.జరిగిందేదో జరిగిపోయిం దన్నారు. ఇప్పుడు మనం ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. వారానికి ఒక సారి జిల్లా కలెక్టరు,జిల్లా ఎస్పీలు కలిసి ఎస్సీ,ఎస్టీ కాలనీల్లోకి వెళ్ళాలన్నారు. ఎస్సీ,ఎస్టీ కేసుల్లో అత్యాచారాలు,హత్యకు గురైన కుటుంబాలకు ఉద్యోగావకాశాలు,రూ.10లక్షల వరకు నష్టపరిహారం అందిస్తామన్నారు.జిల్లా స్థాయిలో హైపవర్ విజిలెన్స్.మానిటరింగ్ కమిటీలు మూడు నెలలకు ఒకసారి సమావేశం కావాల న్నారు.ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం పరిధిలో కేసులపై జరిగే సమీక్షలో పాల్గొనాలన్నారు.ఎస్సీ,ఎస్టీ చట్టం అమలుకు సంబంధించి కమిటీలో ఉన్న సభ్యులు తమ సలహాలు,సూచనలపై తీసుకో వాల్సిన చర్యలపై అధికారులు మేధోమథనం చేయాలన్నారు.తదుపరి దీనిపై కార్యచరణకు దిగాలన్నారు.ఆర్థికంగాను,సామాజికంగాను సమర్థవంతంగా,విటిపై మరోసారి చర్చించాలన్నారు. ప్రత్యేక కోర్టులపైనా ,ప్రత్యేకంగా న్యాయవాదుల నియామకంపైనా,బాధితులకు అందాల్సిన సహాయంపైన దృష్టి పెట్టాలన్నారు. అణగారిన వర్గాలకు మంచి జరగాలన్నారు.ఆ ఉద్దేశంతో హోంమంత్రి .విద్యాశాఖ మంత్రి పదవులను ఎస్సీలకు.డిజీప్ ఎస్టీ వర్గానికి చెందిన వారన్నారు.అణగారిన వర్గాలకు అన్యాయం జరుగకూడదనే ఉద్దేశంతోనే,వారికి కంపర్ట్ అవ్వడానికి ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.విజయవాడ నగరంలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని,స్మృతి వనాన్ని,అధ్యయన కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంతర్జాతీయ పర్యాటక ప్రాంతంగా ఈ ప్రదేశాన్ని తీర్చిదిద్దుతున్నట్లు వివ రించారు,కార్యక్రమంలో మంత్రులు అదిమూలపు సురేష్, పినిపే విశ్వరూప్, బాపట్లఎంపి నందిగం సురేష్,పామర్రు ఎమ్మెల్యే కైలె అనిల్‌కుమార్,సామాజిక న్యాయంశాలకు సంబంధించి ప్రభుత్వ సలహాదారులు జుపూడి ప్రభాకర్‌రావు పాల్గొన్నారు.

# ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు సిబిఐ నోటీసులు

>> ఇంతవరకు స్పందించలేదు. ఆయన సిబిఐ విచారణకు వెళతారా...? ఏదైనా కారణాలు చూపి గైర్హాజర్ అవుతారా...? అనేది ఇంకా తెలియరాలేదు. ఇదే విషయమై ఆప్ నేతలు కూడా ఇంకా స్పందించలేదు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఆప్ ముఖ్య నేతల్లో ఒకరిగా వున్న మనీష్ సిసోడియాను సిబిఐ, ఈడీ వర్గాలు పలుమార్లు విచారించిన మీదట చివరగా ఫిబ్రవరి 28వ తేదీన ఈడీ అరెస్టు చేయడం తెలిసిందే. అ ంతకు ముందు ఆప్ నేతలతో సంబంధాలు కలిగివున్న సత్యేంద్ర జైన్, విజయ్ నాయర్ సహా పలువురిని సిబిఐ అరెస్టు చేయడం విదితమే. సిసోడియా సహా వీరంతా ఇంకా తీహార్ జైల్లోనే వుండడం గమనార్హం. కాగా ఇదే కేసులో బిఆర్ఎస్ ఎంఎల్‌సి, తెలంగాణ సిఎం కెసిఆర్ తనయ కవితను ఈడీ అధికారులు మూడుసార్లు విచారిం చడం తెలిసిందే. ఒక దశలో కవితను అరెస్టు చేస్తారని వార్తలు వచ్చినా విచారణకే ఈడీ అధికారులు పరిమితం చేశారు. ఇదే కేసులో మిస్టర్ 420గా వున్న బడా మోస గాడు సుఖేష్ చంద్రశేఖర్ తాను ఆప్ నేతలతో పాటు బిఆర్ఎస్ నేతలకు కూడా కోట్లాది రూపాయలు నిధులు ఇచ్చినట్లు ఆరోపించడం రాజకీయంగా సంచలనం రేపింది. దీంతో పాటు తాను కవిత సహా పలువురితో చాటింగ్ చేసినట్లు అతను తీహార్ జైలు నుంచి లేఖలు విడుదల చేయడం మరింత దుమారం రేపింది. సుఖేష్ ఆరోప ణలను కవిత సహా ఆప్ నేతలు ఖండించారు.

**పోస్టర్ల వ్యవహారంపై కేజ్రీవాల్‌కు గోవా పోలీసుల తాఖీదులు:** ఇదిలావుండగా మద్యం కుంభకోణం కేసులో సిబిఐ నుంచి తాఖీదులు అందుకున్న ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌కు గోవా పోలీసులు పోస్టర్ల వ్యవహారంలో నోటీసు లు జారీ చేయడం కలకలం రేపింది. గత ఏడాది జరిగిన గోవాలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో పబ్లిక్ ప్రాపర్టీస్‌పై అక్రమంగా ఆప్ పార్టీకి చెందిన పోస్టర్లను అంటించారని, ఇది గోవా చట్టాల ప్రకారం నేరమని, ఈ కేసు లో ఏప్రిల్ 27వ తేదీ లోగా విచారణకు రావాలని గోవా పోలీసులు కేజ్రీవాల్‌ను ఆదేశించారు. దీనిపై స్పంది ంచిన కేజ్రీవాల్ తాను గోవాకు తప్పకుండా వెళతానని, అక్కడి పోలీసుల విచారణ కు హాజరవుతానని, ఆప్ పార్టీపై మోపిన అభియోగాలకు సమాధానం ఇస్తానని తెలిపారు.

# ఉదయ్‌కుమార్ రెడ్డి అరెస్టు

>> రెడ్డి అరెస్టు వ్యవహారం కలవరం రేపుతోంది. వివేకా హత్యకేసులో నిజానిజాలు ఒక కొలిక్కి వచ్చినట్లు, త్వరలో విచారణను బయటపెట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సుప్రీంకోర్టు ఆదేశాలతో సీబీఐ విచార ణాధికారులను మార్చిన తరువాత మొట్టమొద టిసారిగా సీబీఐ పులివెందులకు వచ్చి ఉదయ్‌కుమార్‌రెడ్డిని అరెస్టు చేయడం చూస్తూ ఉంటే సుప్రీం కోర్టు ఇచ్చిన గడువులోపు ఈ కేసును పూర్తి చేస్తా రని తెలుస్తోంది. అలాగే త్వరలో 15మందికి పైగా సీబీఐ నోటీసులు ఇచ్చే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.

# జనసేన ప్రధాన కార్యదర్శిగా నాగబాబు

>> జాతీయ మీడియాకు పార్టీ తరఫున అధికార ప్రతినిధిగా నియమించారు. రాజకీయ శిక్షణా తరగతులు,బూత్‌స్థాయి పర్యవేక్షణ,పార్టీ అంతర్గత క్రమశిక్షణ బాధ్యతలన్ని కుడా అప్పగించారు. వీరిద్దరూ పార్టీకి మేలైన సేవలు అందిస్తారని పవన్ కల్యాణ్ విశ్వాసం వ్యక్తం చేసారు. నాగబాబు,అజయ్‌కు ఆయన అభినందనలు తెలిపారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:14/04/23

DAY - SINGAM SERIES Dr No:182
1st Prize Rs.100000/- 329756
2nd Prize Rs.7000/- 91871
3rd Prize Rs.3500/-
00897 12814 17249 26907 35097
41252 68016 71548 87670 91064
4th Prize Rs.200/-
1398 2390 3507 6097 6979 7507 7705
8462 8707 9988
5th Prize Rs.100/-
0236 1282 2267 2646 2725 7885 8357
8386 8495 8876
6th Prize Rs.50/-
0218 1448 2627 4644 6078 7504 8570
0420 1492 2804 5014 6112 7558 8612
0527 1599 3014 5050 6242 7566 8845
0616 1651 3235 5060 6444 7666 9116
0782 1654 3434 5205 6531 7669 9313
0822 1680 3658 5397 6561 7721 9409
0892 1873 3808 5467 6857 7859 9413
1024 2000 3910 5510 6940 7879 9455
1075 2163 3981 5544 7005 7900 9680
1076 2170 4158 5564 7093 7930 9782
1084 2210 4278 5595 7141 7948
1221 2249 4444 5668 7162 7978
1268 2302 4459 5796 7203 8003
1326 2358 4540 5919 7417 8352
1333 2425 4623 6051 7435 8397

DAY - KUIL SERIES Dr No:182
1st Prize Rs.100000/- 619824
2nd Prize Rs.7000/- 41850
3rd Prize Rs.3500/-
01419 11657 34496 42830 46270
49835 51793 54286 76883 83227
4th Prize Rs.200/-
0085 0696 1391 3960 5522 5990 6438
6688 6784 7207
5th Prize Rs.100/-
1123 1749 1974 2181 5092 5891 6055
7308 9762 9860
6th Prize Rs.50/-
0157 2026 3592 5182 6860 7793 9089
0362 2046 3622 5197 6973 7959 9401
0471 2056 3723 5208 7108 8132 9419
0807 2203 3758 5320 7167 8208 9490
0998 2253 3844 5421 7170 8221 9557
1010 2690 3891 5587 7241 8338 9629
1042 2719 4000 5679 7290 8364 9689
1413 2766 4118 5827 7310 8381 9755
1479 2883 4229 5874 7373 8498 9756
1541 3045 4454 6081 7459 8694 9871
1786 3340 4648 6579 7512 8724
1820 3391 4686 6607 7637 8735
1873 3420 4908 6744 7701 8859
1929 3496 4933 6817 7708 8876
1934 3530 4957 6855 7782 9019

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:14/04/23

DAY - ROSA SERIES Dr No:182
1st Prize Rs.100000/- 945183
2nd Prize Rs.7000/- 76745
3rd Prize Rs.3500/-
06654 13824 20314 27726 28599
32354 58868 62583 70034 70303
4th Prize Rs.200/-
0361 0443 0581 1221 2536 5807 6727
7319 7608 8228
5th Prize Rs.100/-
0731 0818 1058 3299 4053 5868 7144
7396 8912 9069
6th Prize Rs.50/-
0044 1496 2932 5044 6672 8162 9456
0252 1734 2991 5278 6747 8214 9571
0367 1842 3069 5317 6811 8297 9656
0400 1903 3224 5434 6848 8313 9702
0497 1905 3259 5623 6900 8392 9758
0536 2089 3606 5660 7254 8405 9784
0597 2141 3684 5791 7390 8517 9797
0845 2283 3886 5848 7641 8707 9819
0883 2299 3952 6141 7701 8732 9980
0980 2475 4029 6271 7824 8794 9993
1178 2488 4261 6348 7851 8843
1301 2593 4377 6482 7938 8856
1347 2658 4444 6508 7943 9221
1348 2802 4463 6583 7950 9307
1407 2898 4738 6624 8076 9432

DAY - DEAR SERIES Dr No:182
1st Prize Rs.100000/- 752965
2nd Prize Rs.7000/- 55397
3rd Prize Rs.3500/-
08196 11183 29543 30436 37228
49594 59569 65054 73367 93213
4th Prize Rs.200/-
0970 1593 2734 3580 3982 4482 5270
6229 6355 9218
5th Prize Rs.100/-
0094 0676 1896 4247 4593 4693 5775
6797 6933 8526
6th Prize Rs.50/-
0041 1422 3194 4470 5769 7431 9541
0099 1618 3373 4601 5908 7784 9544
0122 1790 3454 4704 6007 8005 9597
0349 1918 3590 4705 6011 8061 9627
0379 1945 3610 4913 6493 8274 9638
0384 2040 3854 5011 6527 8306 9666
0722 2048 3867 5032 6568 8503 9750
0757 2259 3902 5041 6684 8689 9786
0865 2281 3906 5076 6825 8711 9846
1054 2493 3938 5214 6877 8988 9954
1078 2532 4000 5440 6920 9037
1111 2654 4051 5510 6931 9106
1134 2678 4244 5518 6997 9236
1311 2752 4416 5599 7208 9264
1330 2960 4417 5756 7326 9421

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:14/04/23

DAY - THANGAM SERIES Dr No:182
1st Prize Rs.100000/- 327749
2nd Prize Rs.7000/- 37688
3rd Prize Rs.3500/-
03339 17262 19981 23549 28917
48905 49643 51267 51587 76736
4th Prize Rs.200/-
0848 1698 3442 3735 4058 6099 6292
7218 7443 8324
5th Prize Rs.100/-
2231 3453 3595 3940 5175 5880 6608
7032 7071 7710
6th Prize Rs.50/-
0016 0867 2942 4593 5533 7280 9054
0026 0901 2993 4599 5774 7417 9058
0078 1359 3169 4601 5803 7459 9081
0103 1559 3247 4701 5923 7634 9159
0224 1773 3430 4742 6314 7689 9440
0343 1794 3650 4753 6385 7719 9577
0483 2002 3753 4801 6473 7736 9595
0526 2119 3969 4815 6511 7876 9748
0591 2281 4070 4820 6519 7939 9807
0607 2517 4150 5005 6601 7943 9980
0625 2559 4314 5013 6654 7980
0681 2679 4322 5073 6763 8307
0733 2695 4441 5356 7026 8395
0750 2758 4543 5461 7131 8587
0832 2830 4584 5511 7134 8656

DAY - VAIRAM SERIES Dr No:41
1st Prize Rs.50000/- 158967
2nd Prize Rs.7000/- 68125
3rd Prize Rs.3500/-
03819 15781 22847 35160 36319
54954 60303 63031 68211 96236
4th Prize Rs.200/-
1540 1694 1965 2695 5420 5975 6095
8457 9204 9285
5th Prize Rs.100/-
0405 1025 1316 1833 1902 5754 6466
6974 7426 9373
6th Prize Rs.50/-
0055 0887 2668 4106 5897 7582 8596
0078 1034 2767 4146 5931 7604 8724
0204 1151 3065 4254 6066 7701 8726
0208 1175 3089 4262 6136 7923 8858
0227 1410 3198 4349 6158 7962 9107
0235 1425 3228 4741 6349 8012 9126
0354 1482 3236 4828 6385 8080 9304
0425 1524 3273 4862 6585 8157 9414
0458 1602 3289 4931 6691 8260 9916
0514 1670 3359 5329 6781 8265 9972
0521 1847 3392 5375 6834 8292
0651 2043 3732 5538 7052 8338
0721 2275 3886 5695 7204 8374
0736 2349 3950 5802 7249 8437
0833 2665 4058 5828 7543 8533

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:14/04/23

DAY - NALLANERAM SERIES Dr No:182
1st Prize Rs.50000/- 742930
2nd Prize Rs.7000/- 27589
3rd Prize Rs.3500/-
29666 30265 46213 54398 60798
61604 71139 81212 86651 91284
4th Prize Rs.200/-
1853 1923 2103 2388 3149 3956 5326
5586 7443 8501
5th Prize Rs.100/-
1140 1997 3017 3148 4304 4370 4985
7168 8318 8605
6th Prize Rs.50/-
0104 1421 2764 3932 5577 7356 8985
0314 1422 2765 4070 5590 7379 9249
0365 1497 2843 4122 5776 7432 9265
0428 1889 2931 4212 5815 7513 9531
0512 2175 2980 4449 6136 7689 9546
0711 2178 3063 4483 6222 7767 9556
0722 2235 3152 4606 6500 7830 9765
0744 2249 3220 4634 6581 7945 9860
0754 2256 3342 4647 6600 7984 9907
0845 2366 3371 5106 6709 8042 9933
0857 2530 3411 5244 6744 8085
1039 2599 3441 5276 6789 8225
1124 2601 3610 5308 6931 8310
1339 2639 3747 5331 7269 8628
1350 2756 3793 5442 7322 8869

DAY - MANI SERIES Dr No:41
1st Prize Rs.50000/- 583312
2nd Prize Rs.7000/- 00603
3rd Prize Rs.3500/-
11516 21513 23919 36098 47452
49679 62123 86702 89334 91639
4th Prize Rs.200/-
2012 2691 3768 4827 5848 7581 7763
7947 8620 9307
5th Prize Rs.100/-
0662 2710 4011 4563 4985 5081 6114
6474 7022 7288
6th Prize Rs.50/-
0080 1321 3077 4728 6265 7875 9252
0091 1332 3097 4865 6359 7938 9261
0106 1349 3265 4901 6525 7941 9464
0323 1356 3428 4934 6661 7962 9553
0507 1541 3511 5120 6744 8076 9659
0674 1593 3667 5138 6813 8077 9764
0724 1607 3726 5197 6947 8181 9837
0748 1678 3999 5228 6980 8224 9870
0798 1890 4150 5267 7060 8349 9969
0900 1900 4214 5316 7351 8491 9975
0997 1912 4316 5347 7509 8537
1025 2103 4344 5473 7553 8574
1117 2234 4555 5881 7592 8768
1127 2609 4686 6107 7687 8783
1186 2997 4696 6253 7696 8784

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:14/04/23

DAY - KUMARAN SERIES Dr No:182
1st Prize Rs.50000/- 959813
2nd Prize Rs.7000/- 57276
3rd Prize Rs.3500/-
00559 05548 09370 15585 42763
43124 55276 56409 66948 79124
4th Prize Rs.200/-
0816 1658 1739 3232 4152 4698 4753
7277 9681 9893
5th Prize Rs.100/-
0716 3683 4077 4798 5377 6606 7445
7626 8997 9903
6th Prize Rs.50/-
0237 1787 3108 4662 6368 7591 9224
0282 1975 3202 4703 6523 7660 9231
0336 2009 3233 4724 6529 7760 9251
0343 2125 3236 4772 6615 7818 9400
0369 2163 3476 5071 6654 7859 9560
0445 2172 3967 5116 6716 7880 9617
0782 2317 3975 5255 6839 7932 9806
0866 2408 3983 5286 6878 7999 9855
0867 2582 4376 5539 6897 8066 9963
1062 2603 4400 5596 7059 8489 9996
1297 2637 4405 5889 7117 8642
1346 2664 4546 5898 7139 8648
1525 2754 4553 5922 7384 8927
1724 2759 4592 6005 7406 8971
1735 2810 4594 6142 7578 9061

DAY - VISHNU SERIES Dr No:182
1st Prize Rs.50000/- 736694
2nd Prize Rs.7000/- 48400
3rd Prize Rs.3500/-
10416 24556 37980 38676 42803
50237 57140 59011 80143 92975
4th Prize Rs.200/-
1054 1635 1785 4872 6388 6455 6840
8173 8489 9076
5th Prize Rs.100/-
0485 0648 1300 2548 2820 3775 4668
5109 5364 7382
6th Prize Rs.50/-
0042 1238 2109 3678 4996 7204 8827
0108 1240 2222 3688 5210 7316 8901
0231 1314 2437 3699 5214 7409 8953
0339 1315 2509 3720 5653 7619 9342
0418 1418 2544 3812 5852 8041 9689
0419 1458 2565 3863 5930 8068 9719
0430 1484 2569 4266 5979 8071 9858
0583 1524 2594 4352 6026 8320 9926
0625 1696 2617 4447 6178 8408 9976
0724 1752 2826 4452 6198 8461 9998
0938 1866 3058 4501 6216 8520
0989 2050 3071 4662 6270 8625
1103 2058 3355 4748 6333 8732
1105 2081 3422 4793 6846 8771
1152 2106 3524 4910 7162 8789

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:14/04/23

SWARNALAXMI SERIES Dr No:182
1st Prize Rs.50000/- 532341
2nd Prize Rs.7000/- 98907
3rd Prize Rs.3500/-
17371 21651 32844 43234 54718
65313 65902 76433 87509 98104
4th Prize Rs.200/-
1333 1398 1496 2299 3377 3551 4059
4135 4698 5287
5th Prize Rs.100/-
0440 2082 2318 3403 4372 5795 7163
7416 7712 8926
6th Prize Rs.50/-
0013 1786 3503 4604 5836 6972 8784
0023 1976 3504 4714 5879 7015 8785
0037 2168 3516 4894 5981 7067 8807
0049 2230 3536 4940 6073 7106 8870
0050 2287 3645 5063 6144 7492 8960
0490 2582 3665 5142 6274 7558 9294
0500 2605 3737 5265 6326 7647 9527
0783 2996 3803 5273 6386 7757 9563
0793 3082 3864 5423 6452 7809 9575
0981 3199 3908 5455 6466 7865 9581
1238 3208 4091 5563 6516 8066
1264 3259 4149 5602 6546 8218
1559 3282 4255 5635 6719 8248
1750 3301 4264 5778 6746 8385
1759 3406 4601 5787 6861 8447

DAY - LION SERIES Dr No:41
1st Prize Rs.50000/- 742825
2nd Prize Rs.7000/- 75944
3rd Prize Rs.3500/-
18758 29166 29984 31634 42433
53370 64390 64882 86633 97779
4th Prize Rs.200/-
1573 1913 2807 3013 3984 4769 6294
6691 6734 9127
5th Prize Rs.100/-
0325 2323 2501 3653 3675 3676 5721
9410 9836 9852
6th Prize Rs.50/-
0008 1618 2790 4183 5134 7049 8320
0038 1657 2817 4344 5388 7089 8361
0299 1685 2859 4360 5416 7191 8673
0582 1705 2989 4418 5537 7253 8926
0971 1853 3135 4522 5632 7354 9198
1003 1867 3181 4638 5726 7394 9214
1096 1897 3222 4685 5819 7591 9372
1177 1959 3254 4702 5892 7665 9620
1181 2052 3524 4790 5963 7679 9785
1321 2096 3583 4872 6102 7821 9833
1365 2244 3709 4934 6181 7870
1418 2367 3931 4983 6182 7946
1441 2677 4078 5039 6210 8121
1469 2762 4113 5071 6331 8246
1547 2765 4157 5124 6402 8275

శుక్రవారం హైదరాబాద్‌లో అంబేద్కర్ మహావిగ్రహావిష్కరణ దృశ్యం



# మనం ఇచ్చే ఘన నివాళి

>> ఈ వేడుకల్లో తెలంగాణ సిఎం కెసిఆర్, మంత్రులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. బిఆర్ అంబేద్కర్ భారీ విగ్రహం ఏర్పాటు చేసినందుకు సిఎం కెసిఆర్ ముందుగా శుభాకాంక్షలు తెలుపుతున్నానని ప్రకాశ్ అంబేద్కర్ పేర్కొన్నారు. సమాజంలో మార్పు కోసం ఆయన భావజాలం ఎంతో అవసరమని తన ఆదర్శాలను పాటించడమే మనం అందరం ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. స్వాతంత్ర్యం రాక ముందు ఆంగ్లేయులు భారతావనిని ఏ విధంగా దోచుకున్నారో గ్రహించి... 1923లోనే రూపాయి సమస్యపై ఒక పరిశోధన పత్రాన్ని రాశారని కొనియాడారు. అంటరాని తనాన్ని పారద్రోలడానికి బిఆర్ అంబేద్కర్ ఎంతగానో కృషి చేశారని అంబేద్కర్ వివరించారు. నవ భారతంలో కొన్ని అతిచిన్న కులాలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నాయని వెల్లడించారు. ఆర్థిక దుర్బలత్వంపై పోరాడేందుకు ఇక్కడి సిఎం కృషి చేస్తున్నారని కొనియాడారు. అలాగే రాజ్యాంగ నిర్మాత ఆశయాలను కూడా కెసిఆర్ ముందుకు తీసుకెళుతున్నారని ఆనందం వ్యక్తం చేశారు.

**హైదరాబాద్ గురించి ఆనాడే చెప్పిన రాజ్యాంగ రూపశిల్పి:** చిన్న రాష్ట్రాల ప్రతిపాదనకు ముందుగా అంబేద్కర్ మద్దతి ఇచ్చారని ఆయన మనువడు గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు కోసం పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేశారని, ఆయన ప్రాణ త్యాగం చేసేవరకు సమస్య పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం కూడా ఎంతో పోరాటం జరిగిందని పేర్కొన్నారు. రూపాయి బలోపేతం... దాని ఆవశ్యకతను ఆనాడే అంబేద్కర్ నొక్కి చెప్పారని తెలియజేశారు. దేశానికి రక్షణ సమస్య వస్తే మరో రాజధాని అవసరమని అందుకు హైదరాబాద్‌నే సరైందని చెప్పారని పేర్కొన్నారు. ఎందుకటే పాక్, చైనా నుంచి భాగ్యనగరం ఎంతో దూరంలో ఉందని భావించి... ఆనాడే ఎంతో దూరదృష్టితో ఆలోచించారని తెలిపారు.

**తెలంగాణ దేశానికి కొత్త దారి చూపింది:** ప్రస్తుతం దేశంలో జాతీయ నాయకులు కరువయ్యారని, వాజ్‌పేయి వంటి జాతీయ నాయకులు కనిపించట్లేదని ఆవేదన చెందారు. అభివృద్ధిలో తెలంగాణ దేశానికి కొత్తదారి చూపించిందన్నారు. జాతి,ధర్మాలకు అతీతంగా రాజకీయాలు ఉండాలని బిఆర్ అంబేద్కర్ మనవడు ప్రకాశ్ అంబేద్కర్ కోరారు. దళితబంధును ప్రారంభించినందుకు సిఎం కెసిఆర్‌కు ధన్యవాదాలు, ఆర్థిక దుర్బలత్వంపై ఎలా పోరాడాలో దేశానికి ఒక మార్గం చూపారని తెలిపారు. పేదరిక నిర్మూలన కోసం ఉద్దేశించిన ఈ కార్యక్రమం కొత్త దిశ చూపిందన్నారు. అంబేద్కర్ జయంతి రోజు ఆయన ఆర్థిక అశయాలను ముందుకు తీసుకెళ్తున్నందుకు కెసిఆర్‌కు మరోసారి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు.

# విద్యుదాఘాతానికి నలుగురు మృతి
## పలువురికి తీవ్రగాయాలు

**పెద్దతిప్ప సముద్రం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** బంధుమిత్రుతో సుఖ సంతోషాలతో ఓ శుభకార్యం జరుగుతున్న తరుణంలో శుభకార్యానికి వచ్చిన వారు ఒక్కసారిగా దు:ఖసాగరంలో మునిగిపోయారు. విద్యుత్ ఘాతకానికి నలుగురు చనిపోగా పలువురు తీవ్ర గాయాలు కావడంతో ప్రథమ చికిత్స కోసం ఆసుపత్రులలకు తరలించారు. ఈ విషాద సంఘటన అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గంలోని పెద్ద తిప్ప సముద్రం మండలంలోని సంపతి కోట గ్రామ పంచాయతీకి చెందిన కానుకమాకులపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం పీటియం మండలంలోని కానుక మాకులపల్లె గ్రామంలో గృహప్రవేశ కార్యక్రమానికి విచ్చేసిన బంధువులు కార్యక్రమం అనంతరం అక్కడికి చేరిన బంధువులంతా సంతోషంతో కలసి భోజనం తినడానికి సిద్ధంగా ఉన్న సమయంలో ఒక్కసారిగా గాలి జోరుగా విచడంతో ఇంటి ముందు ఏర్పాటటు చేసిన షేమియా షెడ్ పక్కనే ఉన్న విద్యుత్ తీగలపై పడడంతో ఆ ప్రాంతమంతా విద్యుత్ ప్రవహించడంతో ప్రమాదం ప్రవహించి పలువురు మృతి చెందగా మరికొంత మం దికి తీవ్ర గాయాలయ్యాయి.

మృతి చెందిన వారిలలో బి. కొత్తకోట మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెం దిన లక్ష్మమ్మ (70), విజయ ప్రశాంత్ (25) ఇద్దరూ అక్కడిక్కడే మృతి చెందారు. వడిగల వారి పల్లెకు చెందిన లక్ష్మణ (53), బి. కొత్తకోటలో ప్రియా మ్యూజికల్స్ షాప్ యజమానిని బి. కొత్తకోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మద్యలో మృతి చెందాడు, శాంతి కుమారి (38) పరిస్థితి విషమంగా ఉండడంతో కర్నాటక బట్లపల్లి ఆసుపత్రికి తరలించి చికిత్స పోందుతూ మృతి చెందింది. ఈ సంఘటనా స్థలానికి డిఎస్పీ కేశప్ప చేరుకొని ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీసి స్థలాన్ని పరిశీలించారు. జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ. మధు రామ చంద్రుడు తెలిపారు.



# గుంటూరురేంజ్ డిఐజి గా పాల్‌రాజు బాధ్యతల స్వీకారం

**గుంటూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** గుంటూరు రేంజ్ డిఐజిగా పాల్‌రాజు బాధ్యతలు చేపట్టారు. శుక్రవారం ఉదయం స్థానిక డిఐజి కార్యాలయంలో డిఐజిగా పాల్‌రాజు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన డిఐజిని పలువురు పోలీస్ అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

# హిందూరాజ్యం కోసం ప్రధాని మోదీ కుట్రలు

>> ఎక్కువగా చేస్తాయన్నారు. వాటిని మోదీ ప్రభుత్వం వాటిని ప్రోత్స హిందడం లేదని విమర్శించారు. వ్యవసాయ సంక్షోభానికి మోదీ ప్రభుత్వమే కారణమన్నారు. మూడు నల్లచట్టాలు చేసారన్నారు. రైతులు ఏడాది పోరాటం చేసి తిప్పికొట్టారన్నారు. ఏపీలో బీజేపీభాగస్వామ్యం లేని ప్రభుత్వం ఉందన్నారు. తెలంగాణ, కేరళ,తమిళనాడు కేంద్రానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నాయన్నారు,అక్కడ బిజెపి యేతర ప్రభుత్వాలు ఉన్నాయన్నారు,ఏపీలో ఉన్న జగన్ ప్రభుత్వం బిజెపికి అనుకూలంగా వ్యవ హరిస్తోందన్నారు.సీపీఐ జాతీయ కార్యదర్శి బినయ్ విశ్వం మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ నిరం కుశ విధానాలకు వ్యతిరేకంగా సీపీఐ,సీపీఎం లు కలిసి పోట్ చేస్తున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు పూర్తిగా కేంద్ర మార్గదర్శనంలో జరుగుతున్నాయన్నారు.

# ప్రభుత్వ బంగ్లా ఖాళీ చేసిన రాహుల్

>> రాహుల్‌పై దాఖలైన ఓ పరువు నష్టం కేసులో ఇటీవల సూరత్ కోర్టు ఇచ్చిన తీర్పు వల్ల ఆయన ఎంపి పదవిని కోల్పోయారు. ఆ కేసులో ఆయనకు రెండేళ్ల జైలుశిక్ష విధిస్తూ తీర్పు రావడంతో లోక్‌సభ సెక్రటేరియట్ ఆయన ఎంపి పదవిని రద్దు చేసిన విషయం తెలిసిందే. తనకు విధించిన రెండేళ్ల జైలు శిక్షను నిలిపివేయాలంటూ సూరత్ సెషన్స్ కోర్టులో రాహుల్ వేసిన పిటిషన్ ఈ నెల 20న విచారణకు రానున్నది.ఒకేవ శిక్షను నిలిపివేస్తూ తీర్పు వస్తే రాహుల్ ఎంపిపదవిని పునరుద్ధరించే వీలుంటుంది.

# ఒక్కరోజులోనే 11,109 కేసులు

>> 22.87 కోట్లు ప్రికాషన్‌డోసులు వేసామని వివరించింది. దేశంలో ఇప్పటివరకూ 92.32 కోట్ల మందికిపరీక్షలునిర్వహించామని, గత 24 గంటల్లో 2,21,725 మందికి పరీక్షలునిర్వహిస్తే 11,109 కేసులకు పాజిటివ్ వచ్చిందని కేంద్రం తన బులిటెన్‌లోప్రకటించింది.

## వారం - వర్జ్యం

15-4-2023 శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
చైత్ర మాసం, కృష్ణ పక్షం, కారి అశ్వని
దశమి రా.07-24; శ్రవణం ఉ.06-26
తదుపరి ధనిష్ఠ తె.04-47
వర్జ్యం ఉ.10-09 ల 1-38
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** సాహస యాత్రలు చేస్తారు. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**వృషభం:** కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మిథునం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. సామాన్య ధన లాభం.

**కర్కాటకం:** ఉద్యోగులకు స్థాన చలనం. కుటుంబంలో కలతలకు అవకాశం.

**సింహం:** మిత్రులను కలుసుకుంటారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**కన్య:** సామాన్య ధన లాభం. అకారణ మంగా మానసికంగా ఆందోళన చెందుతారు.

**తుల:** ఆర్థికంగా బాగుంటుంది. ఉత్సాహంగా గడుస్తుంది.

**వృశ్చికం:** వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి బాగుంటుంది. ప్రయాణ సూచనలున్నాయి.

**ధనుస్సు:** బంధు, మిత్రులతో స్వల్ప మనస్పర్థలకు అవకాశాలున్నాయి.

**మకరం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**కుంభం:** రుణాలు లభిస్తాయి. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మీనం:** ఖర్చులు అధికం. అనుకున్నది సాధించలేకపోవచ్చు. చర్చలు వాయిదా.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# అంబేద్కర్ అత్యుత్తమ ప్రజాస్వామ్య వ్యవస్థ రూపశిల్పి

## గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్



శుక్రవారం అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** భారత రాజ్యాంగరచనను చేయడంతో పాటుగా, అత్యుత్తమ ప్రజాస్వామ్యవ్యవస్థకు రూపశిల్పిగా బాబా సాహెబ్ అంబేద్కర్ ఆధునీక ప్రపంచ చరిత్ర లో చిరస్థాయిగా నిలిచివుంటారని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ శ్లాఘించారు. అంబేద్కర్ దళిత, బహుజన వర్గాల ఆత్మగౌరవాన్ని నిలపడమే కాకుండా, వారిని సామాజికంగా, ఆర్ధికంగా, రాజకీయంగా బలపడటానికి చక్కటి ప్రణాళికతో రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. విజయవాడలో శుక్రవారం రాజభవన్‌లోని దర్బార్ హాలులో అంబేద్కర్ 132వజయంతి వేడుకలు ఘనంగా జరిగాయి, వేడుకల్లో పాల్గొన్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ఆయన సతీమణి సమీరా నజీర్‌లు కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జస్టిస్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ సామాజిక వ్యవస్థలో ఉన్న అసమానతలకు వ్యతిరేకంగా తన వాణిని విన్పించడమే కాకుండా, బలమైన ఉద్యమ నిర్మాణాన్ని అంబేద్కర్ చేసారన్నారు. ఆయన మంచి విద్యావేత్తగా, రాజకీయవేత్తగా, న్యాయవాదిగా, సామాజిక సంస్కర్తగా ఆయన అనితర సాధ్యమైన ప్రతిభను కన్పరిచారన్నారు.

భావ ప్రకటనా స్వేచ్ఛను ఆయన రాజ్యాంగపరంగాఅన్నిసామాజికవర్గాలకు కల్పించారన్నారు. పౌరులందరికి సమాన చట్ట రక్షణను కల్పించారన్నారు. అణగారిన సామాజిక వర్గాలు ఎదుర్కొంటున్నఅన్యాయం. వివక్ష, అసమానతలలకు వ్యతిరేకంగా అంబేద్కర్ తన గళం విన్పించారన్నారు. ఆయన రాజ్యాంగపరంగా ప్రజలందరికి వ్యవస్థలో సమానహక్కులు కల్పించారన్నారు. ప్రశ్నించే అవకాశాన్ని కల్పించారన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో అసమానతలకు తావులేని మంచి వ్యవస్థను నిర్మించే దిశలో ప్రజలంతా భాగస్వాములు కావాలన్నారు. పవిత్రమైన రాజ్యాంగాన్ని గౌరవించాలన్నారు.

# కులరహిత సమాజమే అంబేద్కర్ ఆశయం

## మంత్రులు మేరుగు నాగార్జున, ఆదిమూలపు సురేష్



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మంత్రులు నాగార్జున,సురేష్ తదితరులు

**విజయవాడ, ఏప్రిల్14, ప్రభాతవార్త ప్రతినిధి:** కులరహిత సమాజం కోసమే బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని ఏపీ సీఎం సాంఘిక సంక్షేమశాఖమంత్రి మెరుగ నాగార్జున, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. భారత దేశాన్ని విశ్వవ్యాప్తంగా అత్యంత శక్తివంతంగా ఎదిగేందుకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చర్యలు తీసుకున్నారన్నారు. రాజ్యాంగ రచనల్లో ఆయన ఆయా ప్రాధాన్యతారంగాల అభివృద్ధికి సూచించిన మార్గదర్శకాలు దేశం అభివృద్ధి చెందటానికి దోహదం చేసాయన్నారు. అందరికి సమాన అవకాశాలు, హక్కులు కల్పించేందుకు బాబా సాహెబ్‌ను స్ఫూర్తి దాయకంగా సంక్షేమాన్ని సీఎం జగన్ అమలు చేస్తున్నారు.. ఆయన ఆశించిన పేదరిక నిర్మూలన అంతిమ లక్ష్యంగా సీఎం జగన్ నాయకత్వంలో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. దేశంలోని ఎక్కడాలేని రీతిలో సంక్షేమ పథకాలు ఏపీ సీఎం జగన్ ఆధ్వర్యంలో జరుగుతున్నాయన్నారు. భారతరత్న బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శ్రీతుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రం సమీపంలోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి మంత్రులు నాగార్జున, ఆదిమూలపు సురేష్, వైకాం గ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంఎల్‌సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు మల్లది విష్ణువర్ధన్, ఎంపీ నందిగం సురేష్, ప్రభుత్వ సలహాదారులు జుపూడి ప్రభాకరరావు, మాదిగ సంక్షేమ సంస్థ అధ్యక్షుడు కొమ్మూరి కనకారావు, కవి రచయిత కత్తి పద్మారావు, విజయవాడ నగర మేయర్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కళాక్షేత్రంలో జరిగిన అంబేద్కర్ జయంతి సభలో మంత్రులు నాగార్జున, సురేష్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం నిలిచిందన్నారు. ఆ రాజ్యాంగం ఇచ్చిన శక్తితో సీఎం జగన్ ఆధ్వర్యంలోని తమ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తుందన్నారు. విద్యా, వైద్యం, ఆర్ధిక చేయూతను అందిస్తోందన్నారు. మహిళా సాధికారతకు పెద్ద పీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కత్తి పద్మారావు రచనలకు ప్రోత్సహంగా రూ. లక్షను మంత్రులు నాగార్జున, ఆదిమూలపు సురేష్ అందించారు. పలు కార్పొరేషన్ల చైర్మన్లు వద్దాది మధుసూధనరావు, పి. గౌతమ్‌రెడ్డి, తోలేటి శ్రీకాంత్, కూరపాటి గీతాంజలిదేవి, బండి శివశక్తి పుణ్యశీల, అడపా శేషగిరి, టి. జమల పూర్ణమ్మ, సంపత్ విజాత, విజయవాడ నగర డిప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతూ శైలజారెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి, డైరెక్టర్ హర్షవర్ధన్, ఎన్టీఆర జిల్లా కలెక్టరు ఢిల్లీరావు తదితరులు పాల్గొన్నారు.

# దేశ గమనాన్నే మార్చిన గొప్ప వ్యక్తి అంబేద్కర్

## సంస్థకు మంచిపేరు తెచ్చేలా అంబేద్కర్ బాటలో పయనిద్దాం: టిటిడి ఇఒ ధర్మారెడ్డి



**తిరుమల,ఏప్రిల్ 14ప్రభాతవార్తప్రతినిధి:** విదేశాలకు వెళ్ళి సంపాదించిన జ్ఞానంతో దేశ గమనాన్నే మార్చిన గొప్ప వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి చెప్పారు. అంబేద్కర్ గొప్ప సంఘ సంస్కర్త, రాజకీయనాయకుడు, పోరాట యోధుడని కొనియాడారు. టిటిడి ఉద్యోగులు అంబేద్కర్ చూపిన మార్గంలో మరింత కష్టపడి పనిచేసి సంస్థకు మంచిపేరు తేవాలని ఇఒ పిలుపునిచ్చారు. డాక్టర్ అంబేద్కర్ 132వ జయంతిని మహతి కళాక్షేత్రంలో టిటిడి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఒ ధర్మారెడ్డి మాట్లాడుతూ ప్రతికూలపరిస్థితులకు భయపడి వెనుకడుగు వేయకుండా వాటిని తనకు అనుకూలంగా మార్చుకుని అనుకున్నది సాధించిన డాక్టర్ అంబేద్కర్ పట్టుదల అందరికీ ఆచరణీయమని ఆయన కొనియాడారు. ఆర్థిక సమస్యలు, అడుగడుగునా అంటరానితనం, కుల వివక్ష ఎదుర్కొన్న అంబేద్కర్ వీటికి భయపడి లక్ష్యసాధన నుండి పారిపోలేదని చెప్పారు. అంబేద్కర్ పట్టుదల ప్రతి ఒక్కరూ ఆచరణీయమన్నారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం మాట్లాడుతూ దేశంలో నేడు అన్ని వ్యవస్థలు క్రమపద్ధతిలో నడుస్తున్నాయంటే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే కారణమన్నారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శమన్నారు. గత నాలుగేళ్ళుగా టిటిడిలో గతంలో ఎన్నడూలేని విధంగా చైర్మన్, ఇఒ ఉద్యోగుల సమస్యలను మానవతాహృదయంతో పరిష్కరిస్తున్నారని అన్నారు. భారత్ ఆధార్ ప్రాజెక్టు మాజీ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ పిఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ భారత ప్రజలను ఛాందసవాదులుగా ,మూర్ఖులుగా ,బానిసలుగా బతకవద్దని అంబేద్కర్ సూచించారని తెలిపారు. చదువు ద్వారానే జ్ఞానం లభిస్తుందని, తద్వారా హక్కులు సాధించుకోవచ్చని ఆయన బలంగా నమ్మారన్నారు. ఈ కారణంగానే పలు అంశాల్లో ఆయన పిహెచ్‌డిలు చేశారని చెప్పారు. వీరు మూడేళ్ళ వ్యవధిలో అర్థశాస్త్రం, న్యాయశాస్త్రంలో పిహెచ్‌డిలు పొందడం గొప్ప విషయమన్నారు. కొలంబియా వర్సిటీలో ఉన్న సమయంలో ప్రాచీన భారత వాణిజ్యం లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో ఉన్న సమయంలో ద ప్రాబ్లం ఆఫ్ రూపీ ఇట్ ఆరిజన్ సొల్యూషన్ అనే గ్రంధాలు రచించారని తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో ఎస్వీయూనివర్సిటీ విశ్రాంత ఉపకులపతి ,పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్, టిటిడి సివిఎస్ఒ నరసింహకిశోర్, యోగి వేమన యూనివర్సిటీ అధ్యాపకురాలు ఆచార్య వినోదిని, విజయవాడకుచెందిన సుప్రసిద్ధ విమర్శకులు జి. లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ సాంఘిక ప్రజాస్వామ్యంతోనే రాజకీయ ప్రజాస్వామ్యం సాధ్యమవుతుందన్నారు. ఈ సందర్భంగా గుంటూరుకు చెందిన ప్రజాకవి డాక్టర్ జైబీమ్ బాలకృష్, ఉదయ్ బృందం అంబేద్కర్ పై ఆలపించిన గీతం సభను ఉర్రూతలూగించింది. టిటిడిలో విధులు నిర్వహిస్తున్న 45మంది ఉద్యోగులకు కమ్యూనల్ అవార్డులు అందజేశారు. వీరికి ఐదుగ్రాముల వెండి డాలర్, అంబేద్కర్ చిత్రపటం అందజేశారు. డిప్యూటీ ఇఒలు వెంకటయ్య, దేవేంద్రబాబు, సుబ్రమణ్యం, ఎఇఒలు ఎస్. మణి, నిర్మల, సత్రేనాయక్, ముని రత్నం తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి డిఇఒ భాస్కర్‌రెడ్డి, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి, డిప్యూటీ ఇఒలు గోవిందరాజన్, ఆనం దరాజు, స్నేహలత, నాగరత్న, జగదీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌పై దాడి నా సొంత ఆలోచనే: నిందితుడు శ్రీనివాసరావు

## కోడికత్తి కేసులో సంచలన విషయాలు వెల్లడించిన ఎన్ఐఎ, జరిగిన దానికి సిఎం జగన్, నా తల్లిదండ్రులకు క్షమాపణ చెబుతున్నా



సీఎం జగన్‌పై విశాఖలో దాడిచేసిన నిందితుడు శ్రీను, పక్కన దాడి ఘటనలో గాయపడిన సీఎం జగన్(ఫైల్)

**విజయవాడ,ఏప్రిల్14, ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం జగన్ విపక్షనేతగా ఉన్న సందర్భంలో ఆయ నపై కోడికత్తితో హత్యాయత్నం కేసులో సంచలన విషయాలు ఎన్ఐఎ వెల్లడించింది. ఈ కేసులో తప్పుగా ఆలోచించి, జగన్‌పై కోడికత్తితో దాడి చేసానని, ఇందుకు ఆయనకు, తన తల్లిదండ్రులకు క్షమాపణ చేబుతున్నానని నిందితుడు జనిపల్లి శ్రీనివాసరావు ఇచ్చిన వాంగ్మూలాన్ని ఎన్ఐఎ కోర్టుకు దాఖలు చేసిన కౌంటర్ ఫైలకు జతపర్చింది. జగన్‌పై కోడికత్తితో హత్యాయత్నం కేసులో కుట్ర కోణం లేదని నిన్నవిచారణ సంస్థ ఎన్ఐఏ స్పష్టం చేసింది. ఈ కేసులో కుట్రను వెలికి తీసేలా దర్యాప్తు చేయాలంటూ ముఖ్య మంత్రి జగన్ విజయవాడ ఎన్ఐఏ కోర్టులో పిటిషన్లు దాఖలు చేసారు. వీటిపై ఎన్ఐఏ కౌంటర్ వేస్తూ సీఎం జగన్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేయాలని కోర్టును కోరింది. విచారణ సమయంలో నిందితుడు శ్రీని వాసరావు చెప్పిన వివరాలను కూడా కోర్టుకు అందజేసింది. విచారణలో శ్రీనివాసరావు జగన్ అంటే తనకు చాలా ఇష్టమని స్పష్టం చేసాడు. జగన్ అధికారంలోకి రావాలని కోరుకున్నానన్నాడు. మీడియా ద్వారా జగన్‌కు సానుభూతి వచ్చేందుకే కోడికత్తితో దాడి చేసానని పేర్కొన్నాడు. జగన్‌ను పొడిచిన కోడికత్తిని రెండు సార్లు స్టెరిలైజ్ చేసానని తెలిపాడు. ఎయిర్‌పోర్టులో జగన్‌కు టీ ఇచ్చేందుకు వెళ్ళానన్నాడు. మీరు 160 సీట్లుతో గెలుస్తారని ఆయనకు చెప్పానన్నాడు. దానికి ఆయన చిరునవ్వు నవ్వారన్నారు. జగన్‌ను పొడిచిన వెంటనే వైకాంగ్రెస్‌పార్టీ వాళ్ళు నన్ను బాగా కొట్టారన్నారు. పోలీసులు వారి బారి నుంచి నన్నుకాపాడి ఒక గదిలో బంధించారన్నాడు. ఆ తరువాత నన్ను పోలీసులు స్టేషన్‌కు తీసుకుని వెళ్ళారన్నాడు. విచారణ సందర్భంలో ఏపీ పోలీసులు నన్ను బాగా కొట్టారన్నాడు. నా సొంత ఆలోచన మేరకే జగన్‌పై దాడి చేసానని తాను తెలిపినట్లు నిందితుడు శ్రీనివాసరావు తన వాంగ్మూలంలో పేర్కొన్నాడు, ఒక పార్టీకి అనుకూలరీతిలోను, వ్యతిరేక రీతిలో చెప్పాలని పోలీసులు నాపై ఒత్తిడి తీసుకురాలేదన్నాడు. అందు వలనే జడ్జి వద్ద పోలీసులపై తాను ఒక్క ఆరోపణ కుడా చేయలేదని స్పష్టం చేసాడు, జగన్ అధికారంలోకి వస్తే ప్రజలు సమస్యలు తీరుతాయని భావించినట్లు తెలిపాడు, జగన్‌కు, నా తల్లిదండ్రులకు క్షమాణలు చెపుతున్నాడన్నాడు. ఇదే అంశంపై జైలులో ఉండగా 24 పుస్తకం రాసానన్నారు. అయితే పోలీసులు పుస్తకాన్ని జైలుల్లోనే లాగేసుకున్నారన్నాడు. శ్రీనివాసరావు వాంగ్మూలాన్ని రాత పూర్వకంగాను, రికార్డు చేసిన ఆధారాన్ని ఎన్ఐఏ కోర్టుకు అప్పగించింది.

# భావితరాలకు మార్గదర్శకమైన రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు అంబేద్కర్

## ఆర్టీసీ హౌస్‌లో ఘనంగా అంబేద్కర్ 132వ జయంతి

### ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావు

**సచివాలయం. ఏప్రిల్ 14,ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి. ఆర్. అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆర్టీసీ హౌస్‌లో అంబేద్కర్ చిత్రపటానికి ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావు మరియు సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఎండి తిరుమలరావు మాట్లాడుతూ భావి తరాలకు మార్గదర్శకమైన రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు డా. బి. ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరికి ఓటు అనే గొప్ప ఆయుధాన్ని అందించారని, స్వేచ్ఛ, సమానత్వం కోసం పరితపించిన మహోన్నతుడు అంబేద్కర్ అని కీర్తించారు. ప్రపంచ దేశాల్లో మన రాజ్యాంగానికి చాలా ప్రాముఖ్యత ఉన్నదన్నారు. దేశానికి దిశానిర్దేశం చేసిన ఘనత అంబేద్కర్‌దే అన్నారు. విద్య యొక్క గొప్పతనం తెలుసుకుని అక్షరాన్ని ఆయుధంగా మార్చుకుని, రెండు సంవత్సరాల పాటు ఎంతో శ్రమించి రాజ్యాంగాన్ని రచించడం, అది ప్రపంచ దేశాలకు సైతం స్ఫూర్తిగా నిలవడం, అటువంటి మహనుభావుడైన అంబేద్కర్ మన దేశంలో జన్మించడం నిజంగా మనందరికీ గర్వకారణమని కొనియాడారు. ప్రతి ఒక్కరూ సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా బలోపేతమవ్వాలని, అందరికీ ప్రాథమిక హక్కులు కల్పించాలని, వివక్ష లేకుండా సమన్యాయం జరగాలనే ముఖ్య ఉద్దేశంతో అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారన్నారు. భవిష్యత్ తరాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ గొప్పతనానికి నిదర్శనంగా రాష్ట్ర ప్రభుత్వం కోనసీమ జిల్లాకు ఆయన పేరు పెట్టడం జరిగిందన్నారు. డా. బి. ఆర్. అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్ళడం, ఆ విధంగా నడుచుకోవడమే మహనీయులకు మనం ఇచ్చే నిజమైన నివాళని ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావు అన్నారు. ఈ కార్య క్రమంలో ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఏ) ఏ. కోటేశ్వరరావు, హెడ్డాఫీస్. పి. ఓ (హెచ్. ఆర్. డి) శ్రీమతి మాణిక్యం, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఇ) పి. కృష్ణమోహన్, ఎ. డి. (విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ) శ్రీమతి శోభామంజరి, సిటిఎం నాగేం ద్ర ప్రసాదు, సి. ఇ. ఐటి వి. సుధాకర్, వివిధ అసోసియేషన్ ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# అంతరిక్ష కేంద్రంలో అంబేద్కర్‌కి నివాళి

**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో పలుచోట్ల కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం స్థానిక బ్రహ్మప్రకాష్ హాలులో జరిగిన కార్యక్రమంలో పలువురు షార్ అధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ జాతికి చేసిన సేవలను కొనియాడారు. అధికారికంగా శ్రీహరికోటలో జరిగిన కార్య



అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న గోపీకృష్ణ

క్రమంలో ఎస్ఎంసి మెంబర్లు, అసోసియేట్ డైరెక్టర్ ఆర్. వెంకట్రా మన్, కంట్రోలర్ ఎం. శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ డైరెక్టర్లు ఆర్. సెంథిల్ కుమార్, జి. రమేష్‌బాబు, సయ్యద్ హమీద్, ఎస్. ముత్తుచెలియన్, ఎస్. సునీల్, సిజిఎం ఎస్. శంకరన్, హెడ్ పిజిఏ గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. షార్‌లోనిపలుచోట్ల అంబేద్కర్‌జయంతిని ఘనంగా నిర్వహించారు. పలువురు ఉద్యోగసంఘాల నాయకులు కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



# మార్కెటింగ్ కొనుగోళ్లకు ప్రాధాన్యత!

## అన్నమయ్యకాలిబాట మార్గం అభివృద్ధికి అడుగులు

### నేడు టిటిడి బోర్డు సమావేశం

**తిరుమల,ఏప్రిల్ 14ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సమావేశం శనివారం ఉదయం తిరుమలలోని అన్నమయ్యభవనంలో జరగనుంది. ఈ సమావేశంలో కీలకంగా పలు అంశాలతో బాటు మార్కెటింగ్ కొనుగోళ్ళు, అన్నమయ్యకాలిబాట మార్గం అభివృద్ధికి అడుగులు, ఉద్యోగుల నగదు రహిత వైద్యసాయం పెంపు, ఉద్యోగుల ఇళ్ళస్థలాలు సమస్యపై చర్చించి నిర్ణయాలు తీసుకునే దిశగా చూడనున్నారు. పద్మావతి చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం పనులు, మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు, అలాగే నవీముంబైలోని ఉల్వేలో వెంకన్న ఆలయ నిర్మాణానికి భూమిపూజ, వకుళమాత ఆలయం వరకు రోడ్డునిర్మాణం తదితర అంశాలు చర్చకు రానున్నాయి.

# తెలుగురాష్ట్రాల్లోని 59 ఆలయాల్లో

## ప్రతి పౌర్ణమికి సత్యనారాయణస్వామి వ్రతం

### ఆదర్శగురుకుల విద్యపునఃప్రారంభం

### ఉత్తరభారతదేశంలోనూ వేదవిశ్వవిద్యాలయం సేవలు

**తిరుమల,ఏప్రిల్ 14ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన హిందూ ధర్మప్రచారంలో భాగంగా నేటి యువతకు, ప్రజలకు భగవంతుని ఖ్యాతి మరింత ఇనుమడింపజేసేలా, తెలుగురాష్ట్రాల్లోని 59 ముఖ్యమైన ఆలయాల్లో ప్రతినెలా



పౌర్ణమిరోజు సత్యనారాయణస్వామివ్రతం చేయాలని నిర్ణయించారు. వేదవిశ్వవిద్యాలయం ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్, హిందూ ధర్మప్రచారపరిషత్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం శుక్రవారం సాయంత్రం పద్మావతి విశ్రాంతి భవనంలో టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో యుజిసి గుర్తింపు ఉన్న ఏకైక వేదవిశ్వవిద్యాలయం శ్రీవేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయమన్నారు. ఈ వేద విశ్వవిద్యాలయం సేవలు ఉత్తరభారత దేశంలోనూ విస్తరించాలని నిర్ణయించినట్లు చైర్మన్ సుబ్బారెడ్డి తెలిపారు. ఈనెల 28న వేదవిశ్వవిద్యాలయం స్నాతకోత్సవం నిర్వహించనున్నారు. రుషికేశ్‌లో వేదవిద్యాలయం సేవలుప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇప్పటికే ఉన్న వేదపాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించామన్నారు. వేదవర్సిటీలో పురాణప్రవచనం, యోగ, ధ్యానం అంశాల్లో ప్రత్యేకంగా సర్టిఫికెట్ కోర్సులుప్రారంభించాలని నిర్ణయించామని సుబ్బారెడ్డి వివరించారు. కరోనా కారణంగా వర్సిటీలో నిలిచిపోయిన ఆదర్శ గురుకుల విద్యను పునఃప్రారంభించనున్నామన్నారు. టిటిడి ఉద్యోగులలాగా వేదిక్‌వర్సిటీ శాశ్వత ఉద్యోగులకు హెల్త్ స్కీమ్ అమలుచేయనున్నట్లు చెప్పారు. ఈ విద్యాసంవత్సరంలో 40మంది విద్యార్థులకు పిహెచ్‌డి ప్రవేశాలు కల్పించడానికి అనుమతించామన్నారు. ఈ సమావేశంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవి, టిటిడి బోర్డు సభ్యులు రాములు, మల్లేశ్వరి, వేదవర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, టిటిడి సివిఎస్ఓ నరసింహకిశోర్, ధార్మికప్రాజెక్టుల ప్రోగ్రామింగ్ అధికారి రాజగోపాల్, డిఇఒ భాస్కర్‌రెడ్డి, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి ,డిపిపి కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ఊరి బాగుకోసమే సచివాలయ వ్యవస్థ

## సంక్షేమంలో తండ్రిని మించిన తనయుడు జగన్

### రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ

### పల్లెగండ్రేడు సచివాలయ భవనం ప్రారంభం

**విజయనగరం (గుర్ల), ఏప్రిల్14 ప్రభాతవార్త :** ఊరి బాగు కోసం, ప్రజలందరికీ మేలు చేయడం కోసం ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్ మోహనరెడ్డి సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టారని, రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. సంక్షేమంలో ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి తండ్రిని మించిన తనయుడని కొనియాడారు. గుర్ల మండలం పల్లె గండ్రేడు గ్రామం వద్ద సుమారు రూ. 40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి బొత్స మాట్లాడుతూ గతంలో గ్రామాల్లో ప్రజలకు సేవలు అందించేందుకు ఒకరో ఇద్దరో ప్రభుత్వ సిబ్బంది ఉండేవారని, కాని ఇప్పుడు సచివాలయ వ్యవస్థ ద్వారా అత్యున్నత విద్యార్హతలతో కూడిన పదిమంది సచివాలయ కార్యదర్శులు అందుబాటులోకి వచ్చారన్నారు. అభివృద్ధి, ఆరోగ్యం, సంక్షేమాన్ని ప్రజలకు అందించడం, ప్రభుత్వ సేవలను ప్రజలముంగిటకే చేర్చడం వీరి విధులని పేర్కొన్నారు. ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని అమలు చేయడం, సంక్షేమ కార్యక్రమాల ద్వారా, ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి కొత్త చరిత్ర సృష్టించారని, ఆయన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డిని మించిన తనయుడని అనిపించుకున్నారని పేర్కొన్నారు. తండ్రి కంటే కొడుకు పాలన ప్రజలకు రెట్టింపు ధైర్యాన్ని ఇచ్చిందని కొనియాడారు. అవినీతి, లంచగొండితనం లేని ఆదర్శ పాలనను అందిస్తూ, అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరుస్తున్నారన్నారు. పేదల ఆకలితో రాజకీయాలు చేయబోమని, అర్హతే ప్రామాణికంగా పార్టీలకు అతీతంగా పథకాలను అందిస్తున్నామన్నారు. గ్రామంలో సంక్షేమ పథకాల అమలు తీరును తెలుసుకున్నారు. గ్రామానికి త్రీఫేస్ విద్యుత్ సరఫరా చేస్తామని, రాజులపేట వరకు రోడ్డు, ఎస్సి కాలనీలో సిసి రోడ్లను నిర్మిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ నేరుగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని చెప్పారు. ఒక్క పల్లె గండ్రేడు గ్రామంలోనే గత నాలుగేళ్లలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు సుమారు రూ. 8.5 కోట్లను అందజేశామని చెప్పారు. గ్రామానికి సాగునీరు అందించామని, జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ త్రాగునీటిని సరఫరా చేస్తున్నామని చెప్పారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. గతానికీ, ఇప్పటి ప్రభుత్వానికి తేడా చూడాలని కోరారు. ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్ మోహనరెడ్డి రాష్ట్రానికి ఆశాదీపమని, ఆయనకు ప్రజలంతా అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ అన్ని సంక్షేమ పథకాల్లో మహిళలకు పెద్దపీట వేయడం జరుగుతోందన్నారు.



శుక్రవారం గండ్రేడు గ్రామం వద్ద సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ తదితరులు

అర్హులందరికీ పథకాలు అందిస్తున్నా మని చెప్పారు. చేయూత, ఆశరా, అమ్మఒడి, విద్యాకా నుక, విద్యా దీవెన, వసతి దీవెన తదితర పథకాలను వివరించారు. విజయనగరంలో ప్రభుత్వ వైద్య కళాశాలను నిర్మిస్తున్నారని, దీనివల్ల ఆధునిక వైద్య సేవలు జిల్లాలోనే అందుబాటులోకి వస్తాయని చెప్పారు. త్వరలో భోగాపురం విమానాశ్రయానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారన్నారు. ఒకవైపు సంక్షేమంతోపాటు, మరోవైపు పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. గ్రామంలో నాలుగు విద్యుత్ స్థంభాలు, త్రాగునీటి బోరు నిర్మాణానికి ఎంపీ నిధులను కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో జెడ్పిటిసి శీర అప్పలనాయుడు, ఎంపిపి పొట్నూరు ప్రమీల, జెడ్పి సిఇఒ ఎం. అశోక్‌కుమార్, డిఎల్‌డిఒ లక్ష్మణరావు, ఆర్‌డిఒ ఎం. వి. సూర్యకళ, కె. వి. సూర్యనారాయణరాజు, పొట్నూరు సన్యాసినాయుడు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసే ఆలోచన లేదు

## మాజీ మంత్రి డి.ఎల్. రవీంద్రారెడ్డి



**ఖాజీపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బడుగు బల హీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఖాజీపేట మండల కేంద్రమైన స్థానిక అంబేద్కర సర్కిల్ నందుగల అంబేద్కర్ విగ్రహా నికి డి. ఎల్. రవీంద్రారెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళుల ర్పించారు. అనంతరం ఆయన తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారత రాజ్యాంగం నడవలే దని భారతి రాజ్యాంగం నడుస్తున్నదని గతంలో ప్రశాంత్ కిషోర్ సలహాతో కోడి కత్తి కేసు, వివేకానందరెడ్డి మర్డర్ కేసులతో ప్రజల్లో సానుభూమి సంపాదించుకొని జగన్ ముఖ్యమంత్రి పదవి పొందారని ఇప్పుడు మరలా ప్రశాంత్‌కిషోర్ సలహా మేరకు వై. ఎస్. కుటుంబంలోని తన తల్లిని చెల్లిలని కూడా అధికారం కోసం చంపడానికి వెనుకాడడని డి. ఎల్ అన్నారు.

EASTERN POWER DISTRIBUTION COMPANY OF A.P. LTD
OPERATION CIRCLE : ELURU
e-TENDER NOTICE Nos. 01 to 23/OC/ELR/2023-24
23 No. e-tenders are invited from the Registered Contractors for "Carrying out Continuous monthly Spot billing work on works contract basis in 23No. Sub-divisions of Operation Circle, Eluru for a period of 23 Months i.e., from 01-05-2023 to 31-03-2025". For downloading detailed tender notice explore website **www.apeasternpower.com/ www.apeprocurement.gov.in** or contact office of the Superintending Engineer, Operation, Eluru. Last date for Submission of tender in on line on **Dt. 01.05.2023 at 16:00 Hrs.**
**Ph : 08812-233208, 9440902927** Advt-09 **Superintending Engineer**

వార్త


ప్రతీకార చర్యతో ప్రజ్వరిల్లే వారి గాయాలు ఎప్పుడూ మండుతూనే ఉంటాయి.

-ఫ్రాన్సిస్ బేకన్

# విద్యార్థుల జీవితాలతో వ్యాపారాలొద్దు!

గంటె బరువైతే వంట బాగావస్తుందా? మోత బరువుతప్ప. అందరికి నాణ్యమైన విద్యాబోధన సౌకర్యం కల్పించేందుకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి లక్షలాదికోట్ల రూపాయలు వెచ్చించారు, వెచ్చిస్తున్నారు. అధికారుల మీద అధికారులను నియమిస్తున్నారు. వివిధ పథకాల పేరుతో దేశవ్యాప్తంగా లక్షలాది కోట్లు గుమ్మరించారు. కానీ ప్రకటనలు ఇచ్చే విషయంలో పథకాలు ప్రవేశపెట్టే దాంట్లో ఉన్న ఉత్సాహం ఆచరణలో కన్పించడంలేదు. ప్రధానంగా మితిమీరిన నిర్లక్ష్యం, అంతకుమించిన అవినీతి వల్లనే ఆశించిన ఫలితాలు రావడం లేదు. అసలు విద్య ఒకవ్యాపారంగా రూపాంతరం చెందిన తర్వాత పరిస్థితి మరింతగా దిగజారిపోయింది. దీనికితోడు ఇతర రంగాల్లాగానే కొందరు రాజకీయ నాయకులు ఈ విద్యావ్యాపారంలో ప్రవేశించడంతో పరిస్థితి అదుపుతప్పింది. తెలుగు రాష్ట్రాల్లోనేకాదు దేశవ్యాప్తంగా పరిస్థితి ఇలాగానే ఉంది. ఎంతో మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎంతటి మానసిక ఒత్తిడికి గురవుతున్నారో వర్ణించలేం. ముఖ్యంగా ఇంటర్మీడియేట్ కోర్సు ఎంతో కీలకమైంది. ఉన్నత విద్యకు పునాది వంటిది. విద్యార్థుల భవిష్యత్తుకు బాటలుపడే కీలక దశ అదే. అందుకే ఆ స్థాయిలో అటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎంతో జాగ్రత్తలు తీసుకుంటారు. పిల్లలకు నాణ్యమైన చదువు చెప్పించేందుకు తలతాకట్టు పెట్టి లక్షలాది రూపాయలు వెచ్చిస్తున్నారు. విద్యార్థులు కూడా ఇళ్లుఒళ్లు పట్టించుకోకుండా తపస్సు మాదిరి ఈ రెండేళ్లపాటు అహర్నిశలు కష్టపడి చదువుతున్నారు. శక్తికి మించిన శ్రమ చేస్తున్నారు. ఈచదువుల కోసమే ఆరోగ్యాన్ని కూడా పణంగా పెడుతున్న విద్యార్థులు ఎందరో ఉన్నారు. ఈ పోటీలో కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా, ఇంటర్ విద్య బోధనను పరీక్షల నిర్వహణను పర్యవేక్షించాల్సిన సంబంధిత అధికారుల నిర్వాకంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ప్రభుత్వరంగంలో నడుస్తున్న జూనియర్ కళాశాలల్లో విద్యాప్రమాణాలు రోజురోజుకు పడిపోతున్నాయి. ప్రభుత్వరంగంలో ప్రమాణాలు ఏస్థాయిలో పడిపోతున్నాయో అంతకురెట్టింపు స్థాయిలో ప్రైవేట్ రంగం నాణ్యత పెంచినట్లు రకరకాల విన్యాసాలతో నమ్మించి, కోట్లాది రూపాయలు సొమ్ముచేసుకుంటున్నారు. ప్రభుత్వ కళాశాలల్లో వేలాది అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. తాత్కాలిక అధ్యాపకులతో నడుస్తున్న కాలేజీలు మరికొన్ని ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలతో ఏర్పడిన అవినాభావ సంబంధమో మరే కారణమోకానీ వారిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వ కళాశాలలను ఒక వ్యూహం ప్రకారం దెబ్బతీస్తున్నారనే భావన కలిగేలా పరిస్థితి దర్శనమిస్తున్నది. పాలకుల చేతకానితనాన్ని చాటుతూ ఇంటర్మీడియేట్ స్థాయిలోనే విద్యావ్యాపారం మూడు పువ్వులు, ఆరుకాయలుగా వర్ధిలుతున్నది. రెండు తెలుగు రాష్ట్రాల్లో పరిశీలించినా దాదాపు ఇరవైవేల కోట్లకుపైగా చేరుకున్నట్లు అంచనా. ఈనాడు అన్ని వ్యాపారాల్లో కల్లా విద్యావ్యాపారం అనూహ్యమైన లాభాలు తెచ్చిపెడుతున్నది. కొన్ని కార్పొరేట్ యాజమాన్యాలు అయితే ప్రభుత్వాన్ని శాసించే స్థాయికి ఎదిగిపోయాయి. ప్రభుత్వ ఆదేశాలు తమని ఏమీచేయలేవనే ధీమా కొందరు ప్రైవేట్ యాజమాన్యాలకు పెరిగిపోయింది. నిర్దిష్టమైన ఫీజులు వసూలు చేయాలనే ప్రభుత్వ ఉత్తర్వులను అధికశాతం యాజమాన్యాలు పట్టించుకోవడం లేదు. కళాశాలల్లో ఉండాల్సిన క్రీడామైదానాలు, సైన్సు ల్యాబ్‌లు, లైబ్రరీలు మరుగుదొడ్లు, సరిపడ వెలుతురు, గాలివుండేలా నిబంధనలను రూపొందించి, వీటిని పాటించేవారికే అనుతులు ఇవ్వాలని చట్టం స్పష్టంగా చెబుతున్నా పట్టించుకోవడం లేదు. ఆటస్థలాలు సంగతి దేవుడెరుగు. కాలుమోపడానికి ఖాళీస్థలం కూడా లేని కళాశాలలు ఎన్నోఉన్నాయి. అసలు అనుమతిలేకుండా నడుస్తున్న కాలేజీలు కూడా ఉన్నాయంటే అధికారయంత్రాంగం ఏమేరకు సమర్థవంతంగా పర్యవేక్షణ చేస్తున్నదో అర్థమవుతున్నది. చివరి నిమిషంలో ఆ విద్యార్థులను మరో గుర్తింపు కలిగిన కాలేజీ పేరుపై పరీక్షలు రాసేందుకు అనుమతిస్తున్నారు. వీటిని నిరోధించడానికి నెలనెలా వేలాది రూపాయలు ప్రజాధనాన్ని జీతభత్యాల రూపేణ తీసుకుంటున్న సంబంధిత అధికారులు ఎందుకు చేతులుకట్టుకొని కూర్చుంటున్నారో అర్థం కాకపోవడానికి అదేమి బ్రహ్మరహస్యంకాదు. ఇక పరీక్షల నిర్వహణలో లోపాల గూర్చి ఎంత తక్కువగా చర్చించితే అంత మంచిదేమో. ఎంసెట్ పరీక్షాపత్రాలు ఇన్నేళ్లుగా ఒక్కసారి కూడా తప్పులు లేకుండా ఇవ్వలేకపోయారంటే అర్థం చేసుకోవచ్చు. చాలావిషయాలు బయటకు పొక్కనివ్వడం లేదు. ఒకవేళ తెలుసుకున్నా ఆధారాలు దొరకకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తమ చేతికి మట్టి అంటకుండా పక్కమనిషికి కూడా అనుమానం రాకుండా రహస్యంగా పనిచేసి పెట్టడంలో కొందరు అధికారులు ఆరితేరిపోయారు. కాలేజీలను విద్యార్థులతోసహా అమ్మకాలకు పెడుతున్నారంటే పరిస్థితి ఏస్థాయికి దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. చదివే జీవన్మరణ సమస్యగా రాత్రింబవళ్లు కృషిచేస్తున్న విద్యార్థుల భవిష్యత్ గురించి ఆలోచిస్తే ఆవేదన కలగకతప్పదు. అందరూ ఇలా చేస్తున్నారని చెప్పడం లేదు. వారిలో కూడా కొందరు ఇప్పటికీ విద్యాబోధనే పరమావధిగా భావించేవారు ఉన్నారు. ఇలాంటి వారు తగ్గిపోతున్నారు. విద్యను వ్యాపారంగా మార్చే వారిని విమర్శించేకంటే నెలనెలా వేలాది రూపాయలు ప్రజాసొమ్మును జీతాల రూపేణ తీసుకుంటున్న అధికారగణాన్ని తప్పుపట్టాలి.

ఒర నుంచి తీసిన కత్తివంటి శత్రువు కంటే, మంచిగా ఉంటూ హానిచేసే బంధువు ప్రమాదకారి.



తిరుక్కురళ్

ప్రార్థన ఏమాత్రం వ్యర్థం కాదు. కాని అది ఎప్పుడెలాంటి ఫలితాన్నిస్తుందో మనకు అర్థంకాదు.



గాంధీజీ

## ప్రజావాక్కు

### చలువ పందిర్లు ఏర్పాటు చేయాలి

తెలంగాణలో ఎండలు దంచి కొడుతున్నాయి. ఉదయం 11 నుంచి సాయంత్రం నాలుగు వరకు వేడి తీవ్రత ఎక్కువగా ఉంటోంది. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలు, హైదరాబాద్ మహానగరంలో చాలా చోట్ల బస్టాండ్‌ల వద్ద నిలువ నీడలేక ప్రయాణికులు, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా చంటిపిల్లల తల్లులు, వృద్ధులు ఆర్టీసీ బస్సుల కోసం ఎదురుచూసే సమయాల్లో ఇదికన్పిస్తుంది. జిహెచ్‌ఎంసిలో గతంలో ఉన్న బస్లాండ్లను తొలగించారు. వాటి స్థానంలో కొత్తవి నిర్మించలేదు. వేసవి తీవ్రత నుంచి ప్రజలకు ఉపశమనంకలిగేలా చలువపందిర్లు ఏర్పాటుచేయాలి. అదేవిధంగా చలివేంద్రాలుఅందుబాటులో ఉండేలా ఆర్టీసీచర్యలు చేపట్టాలి. తద్వారా జనం, ప్రయాణికులకు వేసవి తాపం నుంచి ఉపశమనం కలిగించవచ్చు. చలివేంద్రాలతో దాహార్తి తీర్చవచ్చు. ప్రయాణికుల సంక్షేమానికి ఆర్టీసీ ఇలా చేస్తే బాగుంటుంది.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### అసత్య ప్రచారం అనర్థదాయకం!

ముఖ్యమంత్రి ఇటీవల కాలంలో తనకు ఇల్లు, వాకిలి లేదని, ఆస్తిపాస్తులు లేవని, మీడియా సంస్థలు కూడా లేవని అధికార వేదికలపై నుంచి ప్రకటనలు చేస్తున్నారు. అయితే ఈ రోజు దినపత్రికల్లో ఆయన దేశంలోనే అత్యంత ధనిక సిఎం అని ఎన్నికలసంఘంవారి వద్దనుంచి సేకరించిన వివరాలు ప్రచురించాయి. ముఖ్యమంత్రిస్థాయిలోఉన్నవారు ఇలా నిస్సిగ్గుగా ప్రజలకు అబద్దాలుచెప్పడం ప్రజలను నమ్మించవచ్చునన్న ధీమాగా భావించాలి. ఇప్పుడు వాస్తవాలు తెలిసాయి. కనుక ప్రజలు నిజాయితీ లేని వారికి తగు సమయంలో గుణపాఠం చెప్పాలి.

-జి.భారతీదేవి, ఏలూరు జిల్లా

### ప్రమాదంలో ప్రజాస్వామ్యం

ప్రతిపక్ష పార్టీఎన్నికల్లో గెలుపొందితే ఓర్వలేరు. మంచి పేరుతెచ్చుకుంటూ రాజకీయంగా ఎదుగుతున్నవారిపై దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతారు. వారిని నానా రకాలుగా వేధించి అరెస్టు చేయిస్తారు. తమ నేతను చిన్నమాట అన్నాఇలానే చేస్తారు. ఆయనపై వ్యతిరేక వార్తలను ప్రసారం చేసే ఛానల్స్‌ని వార్తా సంస్థలని మూయించేస్తారు. ఇలాచేయడం సమంజసమేనా? ప్రజాస్వామ్యవాదులు ఇలా చేస్తారా? రాజకీయాలలో విమర్శలు, ప్రతివిమర్శలు, గెలుపోటములు, సహజమని బిజెపి పాలకులకు తెలియదా? ఎమర్జెన్సీ అమలు చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసారని విరుచుకుపడే నేటి నాయకులు ఇప్పుడు చేస్తున్నదేమిటి?

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### డిప్యూటీ ముఖ్యమంత్రా లేక డిప్యూటీ మంత్రా?

కళత్తూరు నారాయణస్వామి మన రాష్ట్రానికి ఒకడిప్యూటీ (ఉప) ముఖ్యమంత్రి. సామాజిక న్యాయంలో భాగంగాదళిత సామాజిక వర్గానికి చెందిన వారికి ఆ పదవి దక్కింది. అయితే గత ఎన్నికల సందర్భంలో ఓట్ల కోసం ఒక గ్రామానికి రోడ్డు వేయిస్తానని వాగ్దానం చేశారు. నాలుగు సంవత్సరాలు గడిచినారోడ్డు వేయించలేకపోయారు. మరల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆ గ్రామానికి వెళ్లగా, గ్రామస్తులు రోడ్డు గురించి మొరపెట్టుకుంటే ముఖ్యమంత్రి, అదే జిల్లాకు చెందిన మరో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకువెళ్లినా రోడ్డు వేయించలేకపోయానని నీళ్లు నమిలారు! ఈ పరిణామాలను విశ్లేషిస్తే పెత్తందార్లు ఎవరు? సామాజిక న్యాయం అర్థం ఏమిటి? వాగ్దానం అమలు కాకపోయినా ఆ గ్రామంలో ఇళ్లకు స్టిక్కర్లు వేస్తారా? ఇది ప్రజారంజక పాలనా లేక పెత్తందార్ల రాజ్యమా?

-జి.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ప్రజాస్వామ్యంలోనే ఉన్నామా?

ప్రజాస్వామ్యంలో నూటికి నూరు ఎవరికీ రావు అని ప్రభుత్వ సలహాదారు సజ్జలగారు సెలవిచ్చారు. ముఖ్యమంత్రి గారు మాత్రం 175కు175 అసెంబ్లీ స్థానాలు గెలుస్తాం అని ప్రభుత్వ వేదికలమీదనుంచే సవాల్ విసురుతున్నారు. ముఖ్యమంత్రిగారి మాటలు విశ్వాసంలోకి తీసుకున్నా, వాస్తవ పరిస్థితులను పరిశీలించినామనం ప్రజాస్వామ్యంలోనే ఉన్నామా అన్న సందేహం కలుగుతుంది. సలహాదారులు పాలకులకు సమస్యలు సృష్టించకూడదు. సజ్జలగారు తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటే ముఖ్యమంత్రి గారు మరింత ధైర్యంగా ముందుకు పోగలరు.

-జి.రామకృష్ణా, ఏలూరు, ఏలూరు జిల్లా

### ప్రపంచ శాంతి కావాలి

ఇటీవల కాలంలో ప్రపంచంలో అగ్రరాజ్యాలు కాకుండా చిన్నదేశాలుకూడా అణ్వాయుధాలు తయారు చేస్తున్నాయి. ముఖ్యంగా ఉత్తరకొరియా, పాకిస్థాన్ లాంటి దేశాల దగ్గర అణ్వాయుధాలు ఉన్నాయి. ఇందువలన ప్రపంచానికి పెను ప్రమాదం ఏర్పడుతుంది. ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ మంచివ్యక్తికాదు. ఎప్పుడుఅమెరికాతో కయ్యానికిసై అంటాడు. పాకిస్థాన్ తీవ్రవాదదేశం. అణ్వాయుధాలు తీవ్రవాదుల చేతులో పడితే పెనుప్రమాదం. ముఖ్యంగా భారత్‌కు పెను ముప్పు. రష్యా, ఉక్రెయిన్‌పై యుద్ధం ఇంకా కొనసాగిస్తుంది. ఈ విషయాలు గమనిస్తే ప్రపంచ శాంతికి విఘాతం కలిగే అవకాశంఉంది. కావున అగ్రరాజ్యాలు సహనం పాటించాలి. ప్రపంచశాంతి విషయంలో భారత్ చొరవ చూపాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# క్రమశిక్షణారాహిత్యమే కాంగ్రెస్‌కు శాపం!

**దశాబ్దాలపాటు జెండామోస్తున్న కార్యకర్తలు తీవ్ర నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. ఎంతకాలం ఈ కంచిగరుడ సేవ అనేభావంతో పక్కపార్టీలవైపు చూస్తున్నారు. ఇతరపార్టీల్లో ఈ జాడ్యం ఉన్నా ఈ స్థాయిలో లేదు. ఇంతకాలం కాంగ్రెస్‌ను అట్టిపెట్టుకున్న వర్గాలు క్రమేపీ దూరమైపోతున్నాయి. ఇప్పటికైనా అధిష్టానవర్గం ఆలోచించాలి. పనిచేసే కార్యకర్తలకు, ప్రజాభిమానం ఉన్నవారికి కీలకబాధ్యతలు అప్పగించాలి. ప్రజాదరణ, ప్రజావిశ్వాసం అనేవి చాలాసున్నితమైనవి. కానీ అదే సమయంలో అవి చాలా చెంచలమైనవికూడా. ఒకసారి విశ్వాసం, నమ్మకం సన్నగిల్లితే గట్టెక్కించడం ఎవరితరంకాదు.**

దామెర్ల సాయిబాబ

కష్టకాలంలో కలిసి ఉండడం, కలిసి ఉంచడం అందరివల్ల అయ్యేపనికాదు. చెరువులోకి నీరు చేరినప్పుడు కప్పలు చేరుకుంటున్నట్లే అధికారం కలిగిన నాడు వందిమాగధులు చకచక చేరు కుంటారు. నీరుపోగానే కప్పలు ఎలా వెళ్లిపోతాయో వీరు కూడా అలానే అదృశ్యం కావడం సహజం. అలాగే అధికారం పరిస్థితి అందుకు భిన్నంగా ఉండదు. ఒకసారి అధికారహోదాను అనుభ వించి ఆ తర్వాత పదవి లేకుండా సాధారణ వ్యక్తులుగా జీవనం సాగించడం అందరు అంత సులభంగా జీర్ణించుకోలేరు. అందుకే 'అధికారమంతమందు చూడవలె ఆ అయ్యా సౌభాగ్యముల్...' అన్నారు పెద్దలు. రాజకీయాల్లో పదవులు లేనివారి పరిస్థితి ఎంత దయనీయంగా ఉంటుందో, వారు అంతకుముందు పదవుల్లో ఉన్నప్పుడు ఎలా ఒకవెలుగు వెలిగారో బేరీజు వేసుకుంటే ఆశ్చర్యం కలగకతప్పదు. అధికారం లేనప్పుడు అందరిని ఐక్యంగా గీటుదాటకుండా ఉంచడమనేది ఎంతో కష్టతరమైన పని. అందులోనూ పార్టీ రాజకీయ పరిస్థితి ఆశాజనకంగా లేనప్పుడు కనుచూపు మేరలో మెరుగుపడే అవకాశాలు కన్పించనప్పుడు కప్పదాట్లు ఆపడం సామాన్య విషయం కాదు. సిద్ధాంతాలు, క్రమశిక్షణ, నైతిక విలువలు, జవాబుదారీతనం మృగ్యమైపోతున్న ఈ దుర దృష్టకర రోజుల్లో పార్టీలోని సభ్యులను, శ్రేణులను కట్టడి చేయ దం సాధ్యమయ్యే పనికాదని చెప్పొచ్చు. తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్‌పార్టీ ఈ పరిస్థితిని ఎదుర్కొంటున్నదేమో ననిపిస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లో గత ఎన్నికల్లో అవమానకర ఘోరపరాజయం తర్వాత కూడా ఇప్పటికీ ఆ పార్టీ పరిస్థితి ఏమాత్రం మెరుగు పడలేదని చెప్పొచ్చు. కొమ్ములు తిరిగిన నాయకులమని చెప్పుకునే పెద్దలను ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజలు మూలన కూర్చోబెట్టారు. ఈ పార్టీలో ఉంటే భవిష్యత్ లేదని అధికశాతం నేతలు ఇతర పార్టీల్లోకి వెళ్లిపోయారు. అయితే తెలంగాణలో పరిస్థితి వేరు. గత ఎన్నికల్లో వ్యూహాత్మకమైన పొరపాట్లు, తప్పులతో పరా జయంపాలైన తర్వాత కూడా పార్టీ నేతల్లో కనువిప్పుకలగక పోవడం దురదృష్టకరం. వాస్తవంగా ఓటమి అనేది భవిష్యత్‌లో సాధించే విజయానికి నిచ్చెనలాగా ఉపయోగపడాలి. చేసిన పొరపాట్లను, తప్పు ఒప్పులను సమీ క్షించుకొని, ఆత్మపరిశీలన చేసుకొని సరిదిద్దుకొని ముందుకు అడుగువేస్తే ఆ ఓటమి మళ్లీ ఎదిగేందుకు మెట్టులాగా ఉపయోగ పడుతుంది. కానీ కాంగ్రెస్ పార్టీలో ఆ పరిస్థితి కన్పించడం లేదు. అయితే ఒకమాట నిజం కావొచ్చు. కాలం ఎవరికీ ఒకేవిధంగా ఉండదు. కాలం కలిసివచ్చినప్పుడు పరిస్థితులు వాటంతట అవే ఎంత అనుకూలంగా తోసుకు వస్తాయో కలిసిరానప్పుడు ఒక్కొక్కటి వికటిస్తుంటాయి. కలిసి వచ్చినప్పుడు అంతా తమగొప్ప అన్నట్లుగా ఆనందోత్సవాలతో విర్రవీగడం, కలిసిరాన ప్పుడు పరనిందలతో నిర్వేదంతో మునిగితేలడం మానవ నైజం. ఈ జయాపజయాలకు మూల కారణం మానవ ప్రయత్నం అనేది కాదనలేని వాస్తవం. కాలం కలిసిరానప్పుడు అన్ని తప్పటడుగులే పడతాయని వేదాం తుల వాదన. ఏదిఏమైనా కలిసివచ్చినకాలంలో అవకాశాలు ఉపయోగించుకొని గర్వంతో విర్రవీగకుండా మంచి కార్యక్రమాలతో ప్రజలకు, పార్టీకి సేవలు అందించిన నేతలకు చిరకాలం ప్రజల హృదయాల్లో చోటు దక్కుతుంది. అదే అధికార గర్వంతో కన్నుమిన్ను కానక ప్రజాభిష్టానికి వ్యతిరేకంగా వ్యవహరించి ప్రజల సొమ్మును ఇష్టానుసారంగా భోంచేసి లక్ష్మీపుత్రులైతే అప్పటికప్పుడు తాత్కాలికంగా సంతృప్తి చెందినా ఆతర్వాత వాటి పరిణామాలు, ప్రభావాలు ఆ నేతలు, పార్టీలపైన, పడకతప్పదు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లోనే కాదు కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా అలాంటి పరిస్థితి ఎదుర్కొంటున్నదేమోననిపిస్తున్నది. పరాజయా లకు గల కారణాలు, కారకులను లోతుగా అధ్యయనం చేసి ఆత్మ పరిశీలన చేసుకొని ఓటమికి జరిగిన పొరపాట్లను సరిదిద్దుకొని భవిష్యత్‌లో విజయానికి ఒక మెట్టుగా ఉపయోగించుకోవాల్సిన పెద్దలు ఆ వైపు అడుగులు వేయడం లేదు. సమీక్షలు, సమావేశాలకు కొరత లేదు. అయితే క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిస్థితులను తెలుసుకోవడంలో హస్తినపెద్దలు విఫలమవుతున్నారేమోన నిపిస్తున్నది. ముఠాలు, గ్రూపులు, అంతర్గత విభేదాలు, ఒకటేమిటి ఎన్ని అవలక్షణాలు ఉండాలో అన్నీ పార్టీని కోలుకోలేకుండా చేస్తున్నాయి.

ఒక్క మాట

క్రమశిక్షణారాహిత్యమే కాంగ్రెస్‌కు శాపంగా పరిణమిస్తున్నది. గత ఎన్నికల్లో కూడా ఈ అంతర్గత కుమ్ములాటల ఫలితంగానే కాంగ్రెస్ పార్టీ ఎన్నో స్థానాల్లో ఓటమి పాలైంది. ప్రకటించిన మేనిఫెస్టోలోని అంశాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో విఫలమయ్యారు. ఇలాంటి ఎన్నో వ్యూహాత్మకమైన పొరపాట్లు జరిగాయి. ప్రతిచిన్న విషయానికి ఢిల్లీ ప్రదక్షిణలు తప్పలేదు. ఎంతటి తీవ్ర విషయాన్ని అయినా ఎన్ని రోజులైనా నాంచ్చి నాంచ్చి ఎదురుచూసి, ఎదురుచూసి కళ్లుకాయలు కాచేలా చేయడంలో కాంగ్రెస్ అధిష్టానవర్గం పెద్దలకు మించినవారు లేరని చెప్పొచ్చు. కాలమే కొన్ని సమస్యలకు పరిష్కారం ఇస్తుందన్న మాట వాస్తవమే కావొచ్చు. తొందరపాటు పనికిరాదనేది నిజమే కావొచ్చు. కానీ ఆలస్యంతో అమృతంకూడా విషమవుతుందనే సూక్తిని కాంగ్రెస్ పెద్దలు విస్మరిస్తున్నారేమో. గతంలో ఎన్నో అనుభవాలు చవిచూసిన తర్వాత కూడా కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఈ జాడ్యాన్ని వదిలిపెట్టలేకపోతున్నారు. హైకమాండ్ నిర్ణయాన్ని బాహాటంగా వ్యతిరేకించే సాహస చేయలేకపోయినా పక్కచూపులు చూడడమేకాదు ప్రత్యర్థి పార్టీలతో లోపాయికారీగా ఒప్పందాలు కుదుర్చుకుంటున్నవారు కూడా లేకపోలేరు. ఇక తెలంగాణ ప్రదేశ్‌కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మంచివక్త. వ్యూహాత్మకంగా వ్యవహరించగలుగుతున్నారు. తన ఉపన్యాసాలతో ముఖ్యంగా యువతను ఆకర్షించగలుగుతున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే ఠక్కుటమార గజకర్ణ, గోకర్ణ విద్యల్లో ఆరితేరినవారు. అయితే పార్టీలోని అన్నివర్గాలను, ముఠాలను సమైక్యంగా ముందుకు నడిపించలేకపోతున్నారు. తాను నడవడం కాదు పార్టీని ముందుకు నడపాలనే విషయాన్ని అంతగా పట్టించుకున్నట్లు కన్పించడం లేదు. దీనికితోడు రాష్ట్ర పరిస్థితి పట్ల అవగాహనలేని వారు పార్టీ భవిష్యత్ గురించి పట్టించుకోని కొందరు నాయకులు హస్తిన చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ అధిష్టానపెద్దల చెవుల్లో ఇల్లు కట్టుకొని లేనిపోని మాటలు చెప్తుండడం, ఇందుకు ఆ పెద్దలు కూడా సహకరిస్తుండడంతో పార్టీకి ఈ పరిస్థితి దాపురిస్తుందనేది కాంగ్రెస్ వాదుల ఆవేదన. దీనికితోడు పురుషుల్లో పుణ్యపురుషులువేరయా అన్నట్లు నాయకులు అనేక రకాలు బయలుదేరారు. మేధా సంపత్తితో తమ ప్రజ్ఞాపాటవాలతో నాయకులయ్యేవారు కొందరు అయితే, కుల, ధన బలంతో నాయకత్వం సంపాదించుకునేవారు మరికొందరు. ఈ తరగతులు కాగా గత ఒకటి, రెండు దశాబ్దాలుగా కొత్తరకం బయలుదేరింది. ప్రజల ముక్కుముఖం తెలియని వారు వెలుగులోకి రావడమేకాదు అత్యంత ప్రచారం పొందుతున్నారు. నాయకులుగా చెలామణి అవుతున్నారు. అందుకు వారిని తప్పుపట్టి ప్రయోజనం లేదు. వారి గత చరిత్ర ఏమిటో, వారి స్థాయి ఏమిటో, వారిపట్ల ప్రజల్లో ఉన్న అభిప్రాయం ఏమిటో తెలియకుండా, తెలుసుకునే ప్రయత్నం చేయకుండా ఏదో పార్టీ పదవి కట్టబెట్టి పంపే అధిష్టానం అనాలోచిత చర్యను తప్పుపట్టాలి. కాంగ్రెస్ పార్టీపట్ల విశ్వాసం, విధేయత, చిత్తశుద్ధి ఉన్న కార్యకర్తలు తగ్గిపోతున్నారు. క్రమశిక్షణ అనేది మరిచిపోయి ఎంతోకాలమైంది. కష్టం కలిగినప్పుడు వెళ్లవచ్చు. ఇష్టం ఉన్నప్పుడు రావొచ్చు అన్నట్లు తయారైంది. పార్టీని మార్చడం చొక్కాలు మార్చేంతగా సులభతరమైంది. మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టిక్కెట్‌పై గెలిచిన డజను మంది పార్టీ మార్చేశారు. ఇలాంటి మూకుమ్మడి కప్పదాట్లు ప్రజల్లో కూడా పార్టీపట్ల విశ్వాసం తగ్గిపోతున్నది. కాంగ్రెస్ పార్టీకి ఓట్లేసి గెలిపించినా, వారు పార్టీ మారిపోతారు కనుక మనమే ప్రత్యర్థి పార్టీకే ఓట్లు వేస్తే సరిపోతుందనే నమ్మకం ప్రజల్లో రానురాను పెరుగుతున్నది. ఇక యువతకు, మహిళలకు ప్రాధాన్యత ఇస్తామంటే తమ కుటుంబ సభ్యులను తీసుకొచ్చి ముందుపెడుతున్నారు. దీంతో దశాబ్దాలపాటు జెండామోస్తున్న కార్యకర్తలు తీవ్ర నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. ఎంతకాలం ఈ కంచిగరుడ సేవ అనే భావంతో పక్కపార్టీల వైపు చూస్తున్నారు. ఇతర పార్టీల్లో ఈ జాడ్యం ఉన్నా ఈ స్థాయిలో లేదు. ఇంతకాలం కాంగ్రెస్‌ను అట్టిపెట్టుకున్న వర్గాలు క్రమేపీ దూరమైపోతున్నాయి. ఇప్పటికైనా అధిష్టానవర్గం ఆలోచించాలి. పనిచేసే కార్యకర్తలకు, ప్రజాభిమానం ఉన్నవారికి కీలక బాధ్యతలు అప్పగించాలి. ప్రజాదరణ, ప్రజావిశ్వాసం అనేవి చాలా సున్నితమైనవి. కానీ అదే సమయంలో అవి చాలా చెంచలమైనవికూడా. ఒకసారి విశ్వాసం, నమ్మకం సన్నగిల్లితే గట్టెక్కించడం ఎవరితరం కాదు. ●

# ఉక్కు సంకల్పంలో 'యూటర్న్' వెనుక!

వరిగొండ కాశీ విశ్వేశ్వరరావు

ఎత్తుగడ ఎవరిదైనా విశాఖపట్నం ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ అంశంపై కేంద్రం వెనుకడుగు వేసినట్లే కనపడుతోంది. ప్రత్యేకించి ఎవరూ ఏ ప్రయత్నమూ చేయకుండానే కేంద్రం వెనుకడుగు వేసిందా? లేక తెరవెనుక నేతల మధ్య ఏదైనా ఒప్పందాల మధ్య ఈ నిర్ణయం జరిగిందా అన్న విషయం మరికొన్ని రోజులు గడిస్తేనే కానీ తెలియదు. ఒకపక్క తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం ఉక్కు కర్మాగారాన్ని వేలం బిడ్‌లో పాల్గొని తెలంగాణ ప్రభుత్వమే తీసుకుంటుందని సవాల్ విసిరారు. ఈ విషయమై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నోరు విప్పింది లేదు. ఇటీవల కాలంలో జగన్ ప్రధాని మోడీతో చాలాసార్లు ఆఘమేఘాల మీద రాజధానికి వెళ్లి కలిసివచ్చారు. ఈ నేపథ్యంలో వారి మధ్య సయోధ్య గురించి ఎన్నో కథనాలు వెలువడ్డాయి. బిజెపి, వైఎస్సార్సీపీ రాజకీయంగా కలిసిపోయినట్లేనని, అందుకు ప్రతిగా కర్ణాటక ఎన్నికలలో కొన్ని నియోజకవర్గాల గెలుపు బాధ్యత, ఖర్చు జగన్ మోయనున్నారని ఆ కథనాల సారాంశం. ఈ ఒప్పందంలో భాగంగానే విశాఖ ఉక్కు విషయంలో జగంది పై చేయి అయిందా, లేక కెసిఆర్ ప్రతిపాదన తర్వాత కేంద్రం తోక ముడిచిందా అన్న విషయం తెలియాల్సి ఉంది. ప్రస్తుతానికైతే కేంద్రమంత్రి ఫగ్గన్ సింగ్ కులస్తే వెల్లడించిన సమాచారం మేరకు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై ముందుకు వెళ్లడంలేదన్న విషయం అవగతమవుతుంది. బిడ్ వేస్తామని తెలంగాణ సిఎం కెసిఆర్ ప్రకటించడం, ఆ వెంటనే విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ సందర్శనకు సింగరేణి ప్రతినిధుల బృందం వెళ్లడం ఆఘమేఘాల మీద జరిగిపోయింది. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించే ఉద్దేశ్యంతోఉన్నట్లు కేంద్రం



ఏనాడో ప్రకటించింది. దానిపై రాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ ప్రత్యేక ఆందోళన కార్యక్రమాలు ఏవీ చేపట్టలేదు. స్టీల్ ప్లాంట్ ఉద్యోగ సంఘాలు మాత్రం ఆందోళనా కార్యక్రమాలు చేపట్టారు. అయినప్పటికీ కేంద్రం తన వైఖరిని మార్చుకునేందుకు ససేమిరా అంది. ఎట్టి పరిస్థితుల్లోనూ కేంద్రాన్ని ఒప్పించలేమని రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసింది. ఇంత జరుగుతున్నా, ప్రజలోంచి ఆందోళన వచ్చినప్పటికీ రాష్ట్రప్రభుత్వ అధికారులు కానీ, పెద్దలు కానీ కేంద్రప్రభుత్వ నిర్ణయంపై ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు. కేంద్రప్రభుత్వ పెద్దలకు ఆగ్రహం తెప్పించకూడదనే ఉద్దేశ్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం కిక్కురుమనకుండా ఊరుకుందని ప్రజలు నిర్ణయించుకున్నారు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వంపై ఇప్పటికే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఇటీవల విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కోసం మూలధన సేకరణకోసం కేంద్రం బిడ్‌లను ఆహ్వానించింది. కేవలం అదానీకి సకల సౌకర్యాలతో విశాఖఉక్కు ఫ్యాక్టరీని కట్టబెట్టాలని ఉద్దేశంతో ప్రధాని మోడీ ఉన్నారని ఆరోపిస్తూ కెసిఆర్ విశాఖ ఉక్కును తామే దక్కించుకుంటామని ప్రకటించారు. ఇటీవలే కెసిఆర్ తన పార్టీని భారత దేశానికి చెందిన పార్టీగా మార్చి తెరాస అన్నపేరును భారాసగా అన్నీ రాష్ట్రాలకు పార్టీని వ్యాపింపచేసే పనిలోపడ్డారు. ఉక్కు ఫ్యాక్టరీ విషయంలో కెసిఆర్ ప్రకటనకు కంగుతిన్నందునే కేంద్రం మాట మార్చిందని ఈ యూటర్న్ చెబుతోంది. అయితే కేంద్రంనిర్ణయం వెనుక ఎవరు ఉన్నారు? కేంద్ర యూటర్న్ నిర్ణయం ఎవరి ప్రతిభాపాటవాలు ఖాతాలో వేసుకుంటారో నాలుగు రోజులు ఆగితే కానీ తెలియదు. ఇప్పటికైతే కథ సుఖాంతమే కానీ ఎన్నికలయ్యాక మరి ఎన్ని యూటర్న్‌లు ఉంటాయన్నదీ ఎవరూ చెప్పలేం. ప్రస్తుతానికైతే కెసిఆర్ రంగంలోకి దిగబట్టే ఎట్టకేలకు కేంద్రం దిగివచ్చిందన్న భావన ఆంధ్రా ప్రజల్లో నాటుకుంది. ●

(రచయిత: అనుభవ పాత్రికేయులు)

# ధరల భారాన్ని తగ్గించలేరా?

మోటె చిరంజీవి

ఒకటి కాదు రెండు కాదు ఏకంగా అన్ని రకాల ధరలు పెరిగిపోతున్నాయి. ఎండలు పెరిగినట్టే ధరలు కూడా పెరిగిపోతుండడంతో సామాన్యుల బాధలు చెప్పలేని పరిస్థితి. సంపాదన అంతంత మాత్రమే ఉండడం ధరలు పెరిగిపోవడంతో ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయి. ఏం కొనేటట్టు లేదు ఏం తినేటట్టు లేదు అనే చందంగా ఉంది. మధ్యతరగతి బతుకుల జీవితాలు. రెక్కలు ముక్కలు చేసుకొని కుటుంబానికి మూడు పూటలా భోజనం పెట్టే పరిస్థితులు కనిపించడం లేదు. ఇప్పుడు మళ్లీ కరోనా కేసులు బయటపడుతున్నాయి. కేసులు బాగా పెరిగితే మళ్లీ లాక్‌డౌన్ తప్పదు. దేశంలో ధరల మోత మోగుతుంది. పాల నుంచి వంట గ్యాస్ వరకు, పన్నుల నుంచి వైద్య ఖర్చుల వరకు అన్ని ఖర్చులు భారీగా పెరిగిపోవడంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. పెరిగిన ఖర్చులకు అనుకూలంగా ఆదాయాలు లేకపోవడంతో నెలనెల భారం పెరుగుతూనే ఉంది. కడుపునిండా తినడానికి కూడా భయపడే రోజులు తెచ్చింది కేంద్ర ప్రభుత్వం. వంటింటి సరుకుల ధరలు భగ్గుమనిపించేలా చేసింది. గతంలో నెలవారి సరుకులు ఒకసారి తెచ్చుకుంటే ఇప్పుడు వారినికోసారి తెచ్చుకోవడమే అతి కష్టంగా ఉంది. జేబులో వెయ్యి రూపాయలు తీసుకొని వెళ్తే అరకొర సరుకులే వస్తున్నాయి. ఖర్చు లెక్కకు మించి అవుతుంది. చుట్టాలు వచ్చిన టీ ఇవ్వలేని దుస్థితి దాపురించింది. పెరిగిన ఖర్చులకు అనుకూలంగా ఆదాయాలు లేకపోవడంతో నెలనెల భారం పెరుగుతుంది. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతోపాటు ఇంటిఅద్దెలు, విద్యుత్ ఛార్జీలు, సొంతిల్లు కలిగిన వారికి ఆస్తి పన్నులు, విద్యవైద్యంలో పెరిగిన ఖర్చులు, కూరగాయలు, పాలు ఇతర నిత్యావసర ధరలతో అన్ని తరగతుల ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. కుటుంబ పోషణ కోసమే ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కూరగాయధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఐదుగురు కుటుంబ సభ్యులు ఉన్న ఇంటికి రోజుకు కేవలం కూరగాయలకే వందకుపైగా ఖర్చు అవుతుంది. వీటితో పాటు వంటనూనె లీటరుకు రూ.170 నుంచి రూ.190కి పెరిగింది. మేలురకం బియ్యం కిలో 50నుంచి 60వరకు పెరిగింది. ఇవి ఇలావుంటే కందిపప్పు, మినపప్పు, పెసరపప్పు ధరలు పెరిగాయి. కీలకమైన వంట గ్యాస్ ధరను భరించలేనంతగా మోడీ ప్రభుత్వం పెంచుకుంటూపోతుంది. ప్రస్తుతం ఒక గ్యాస్ రిఫిల్ సిలిండర్ ధర రూ.1,152 ఉంది. డెలివరీ ఖర్చు కలుపుకుంటే రూ.1200వరకు తీసుకుంటున్నారు. పెట్రోలు, డీజిల్ ధరలు కూడా రోజురోజుకు పెరుగుతూ జనానికి భారంగా మారుతున్నాయి. ఎన్నికలు ఉన్న సమయంలోనే పెట్రోల్,



డీజిల్‌ధరలు కేంద్రం కొంత తగ్గించి ఎన్నికలు అయిపోగానే ఆయా రాష్ట్రాల్లో దానికి రెట్టింపుగా పెంచుతూ ఉంది. దవాఖానాలోని మందులు కొనాలంటే కూడా ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. షుగర్ బిపిలకు సంబంధించిన మందుల ధరలు ఇటీవల కాలంలో రెట్టింపు అయ్యాయి. యాంటీబయాటిక్స్ మందుల ధరలు కూడా పెరుగుతూ ఉన్నాయి. ఇక విద్యుత్ ఛార్జీలు ఎడాపెడా పెంచుతూ, కస్టమర్, ఫిక్స్, ఓవర్‌లోడ్, ట్రూ అప్ ఛార్జీల పేరుతో రెండు నెలలకొకసారి ఏదో ఒక రూపంలో భారీగా వసూలు చేస్తున్నారు. దీంతో ప్రైవేట్ రంగంలో పనిచేసే ఉద్యోగులే కాకుండా ప్రభుత్వంలో పనిచేసే చిరుద్యోగుల జీవన ప్రమాణాలు కూడా ఇటీవల కాలంలో దారుణంగా తయారై కుటుంబ పోషణ కోసం అప్పులు చేయాల్సినటువంటి పరిస్థితి ఏర్పడడంతో అప్పులు కట్టలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ధరల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టవలసిన అవసరం ఉంది. గత తొమ్మిదేళ్ల పాలనలో 60 శాతం నుంచి 75శాతం వరకు నిత్యావసర ధరలు పెరిగాయి. ఇంటి ఖర్చులు డబుల్ అయ్యాయి. పేద, మధ్యతరగతి మీదనే ఎక్కువ పడుతుంది. ఫలితంగా సగటు పౌరుడు రోజురోజుకు పేదరికంలోకి నెట్టివేయబడుతున్నాడని కేంద్ర వాణిజ్య ,వ్యవహారాల శాఖ, కేంద్ర ఆర్థికశాఖ, కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వశాఖ, తదితర శాఖలు వెల్లడిస్తున్న గణాంకాలే తెలుపుతున్నాయి. దేశ జనాభాలో మధ్యతరగతి జనాభా 29శాతం, జాతీయ ఆదాయంలో వారిది 79 శాతం వాటా, దేశీయ వస్తు ఉత్పత్తుల వినియోగదారుల్లో 70 శాతం వారే ఉన్నారు. అంటే దేశ ప్రగతిలో వారి పాత్ర ఎంత కీలకమో అర్థం చేసుకోవచ్చు. కేంద్ర ప్రభుత్వ అసమర్థ విధానాల ఫలితంగా ఇప్పుడు దేశంలోని మధ్యతరగతి కొనుగోలు శక్తి నానాటికీ దిగజారిపోతుంది. నలుగురి కుటుంబ సభ్యుల సగటు ఖర్చు ఈ తొమ్మిదేళ్లలో రెండింతలు అయింది. నిత్యవసర సరుకులు రవాణా ఖర్చులు, విద్య, వైద్యం అద్దె ఇలా అన్నీ కూడా విపరీతంగా పెరిగిపోయాయి. సంవత్సరంలో ధరలను రెండు నుండి మూడుసార్లు పెంచుతూ వస్తుంది. కన్స్యూమర్ ఎలక్ట్రానిక్ కంపెనీలు ఇప్పటికే ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలను మూడు నుంచి ఐదు శాతం పెంచాయి. అసలే వేసవికాలం. వేసవికాలంలో ఎండలు ఎలా మండుతాయో ఫ్రిడ్జ్ వాషింగ్ మిషన్, ఎయిర్ కండిషన్ ధరలు కూడా అలాగే పెరుగుతున్నాయి. వీటి ధర ఇంతకు ముందు ధర కంటే పదిశాతం పెరగవచ్చని తెలుస్తుంది. ద్రవ్యోల్బణ ప్రభావం కూడా ఆటోరంగంపై కనిపిస్తుంది. ఆటో కంపెనీలు పలుమార్లు వాహనాల ధరలను పెంచాయి. చిన్నారుల పోషణకు అందించే ఉత్పత్తి ధరలు కూడా పెరిగిపోయాయి. గత రెండు ఏళ్లలో రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియా వడ్డీ రేటు పెంచడంతో రుణగ్రహీతలపై ఈఎంఐ భారం పెరిగింది. ఇలా అన్ని వర్గాల వారు, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగస్తులు, కూలి చేసుకొని బతికే కార్మిక కర్షక వర్గాల ధరల పెరుగుదలతో బతుకుబరువై, భారమైపోతుందని చెప్తున్నారు. ●

# ఆ 30 మంది జవాన్లను ప్రశ్నించేందుకు

# కేంద్రం నో!



**కోహిమా, ఏప్రిల్ 14:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నాగాలాండ్ పౌరుల కాల్చివేతకు సంబంధించిన కేసులో అభియోగాలను ఎదుర్కొంటున్న సైనికులను విచారించేందుకు కేంద్రం అనుమతించట్లేదు. ఈ మేరకు నాగాలాండ్ పోలీసులు కోర్టుకు వెల్లడించారు. దాదాపు యేడాదిన్నర క్రితం జరిగిన ఈ ఘటనలో 13 మంది పౌరులు, ఓ సైనికుడు ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. ఈ కేసులో దర్యాప్తు చేపట్టిన నాగాలాండ్ సిట్, 30 మంది సైనికులపై అభియోగాలు మోపింది. వారిని ప్రశ్నించేందుకు రాష్ట్ర పోలీసులు, కేంద్ర రక్షణ శాఖ నుంచి అనుమతి కోరారు. అయితే అందుకు సంబంధిత రక్షణ శాఖ అధికారులు నిరాకరించారని పోలీసులు న్యాయస్థానానికి తెలిపారు. నాగాలాండ్‌లోని మోన్ జిల్లా ఓటింగ్ గ్రామం సమీపంలో నిషేధిత ఎన్ఎస్‌సిఎన్(కె) సంస్థకు చెందిన యంగ్ ఆంగ్ చీలికవర్గం తిరుగుబాటుదారులు సంచరిస్తున్నట్లు 2021 డిసెంబరు 4న భద్రతాదళాలకు నిఘా సమాచారం అందింది. వెంటనే అప్రమత్తమైన బలగాలు ఆపరేషన్‌ను ప్రారంభించాయి. మెరుపు వేగంతో తిరు, ఓటింగ్ గ్రామాల మధ్య రోడ్డులోకి ప్రవేశించి, ఆ రోడ్డుపై ప్రయాణిస్తున్న ఓ వాహనంపై కాల్పులు జరిపాయి. అయితే వాహనంలో ఉన్నది తిరుగుబాటుదారులు కాదు. సామాన్య కూలీలు. వారంతా రోజూలాగే ఓ బొగ్గు గనిలో పనికి వెళ్లి సాయంత్రం వేళ ఇంటికి తిరిగొస్తున్నారు. వారిని తిరుగుబాటుదారులుగా బలగాలు పొరబడడంతో ఘోరం జరిగిపోయింది. ఆరుగురు కూలీలు అక్కడికక్కడే మృత్యువాతపడ్డారు. చీకటి పడుతున్నా కూలీలు ఇళ్లకు చేరుకోకపోవడంతో ఆందోళన చెందిన గ్రామస్థులు వారికోసం వెతుకుతూ వెళ్లారు. కాల్పుల సంగతి తెలుసుకుని ఆగ్రహంతో ఊగిపోయారు. బలగాలను చుట్టుముట్టి దాడి చేశారు. వాహనాలకు నిప్పుపెట్టారు. ఆత్మరక్షణ కోసం సిబ్బంది మళ్లీ కాల్పులు జరపడంతో ఏడుగురు స్థానికులు మృత్యువాతపడ్డారు. పౌరుల దాడిలో ఓ సైనికులు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దీంతో ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టేందుకు నాగాలాండ్ ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసింది. ఈ కేసులో సిట్ సమగ్రంగా దర్యాప్తు చేపట్టి 21 పారా కమాండో యూనిట్‌కు చెందిన 30 మంది ఆర్మీ సిబ్బందిపై అభియోగాలు నమోదు చేసింది. హత్య, హత్యాయత్నం, సాక్ష్యాల ధ్వంసం తదితర ఆరోపణల కింద ఈ అభియోగాలు మోపారు. ఆకస్మిక దాడిలో పాల్గొన్న సైనికులు స్టాండర్డ్ ప్రొసీజర్స్, ఎంగేజ్‌మెంట్ నియమాలను పాటించడం లేదని సిట్ ఆరోపించింది.

చంపాలనే ఉద్దేశంతోనే జవాన్లు కాల్పులు జరిపినట్లు పేర్కొంది. అయితే చట్టం ప్రకారం విధుల్లో ఉన్న భద్రతా దళాల చర్యలకు వ్యతిరేకంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలన్నా కేంద్రం నుంచి న్యాయపరమైన అనుమతులు అవసరం. ఈ క్రమంలోనే ఆ 30 మంది సైనికులను విచారించేందుకు నాగాలాండ్ పోలీసులు రక్షణ శాఖను అనుమతి కోరగా కేంద్రం అందుకు నిరాకరించింది.

# కర్ణాటకలో 'అమూల్', కేరళలో 'నందిని'పై రగడ!

**తిరువనంతపురం, ఏప్రిల్ 14:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల వేళ అమూల్ ప్రవేశం రాజకీయ రంగ పులుముకున్న నేపథ్యంలో పొరుగు రాష్ట్రానికీ ఈ మంటలు




వ్యాపించాయి. నందిని బ్రాండ్‌కు పోటీగా అమూల్ ప్రవేశాన్ని కర్ణాటకలో విపక్ష పార్టీలు వ్యతిరేకిస్తుంటే, ఇదే నందిని సంస్థ తమ రాష్ట్రంలో స్టోర్లు తెరవడంపై కేరళకు చెందిన పాల సహకార సంస్థ మిల్మా అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. తమ రాష్ట్ర పరిధులు దాటి విక్రయాలు చేపట్టడాన్ని తప్పుబట్టింది. ఇది సహకార స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొంది. కేరళ కోపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ మిల్మా పేరిట ఆ రాష్ట్రంలో పాల ఉత్పత్తులను విక్రయిస్తోంది. నందిని పేరిట పాలు, ఇతర ఉత్పత్తులను విక్రయించే కర్ణాటక మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ కేరళలో పలు చోట్ల ఔట్‌లెట్లు తెరవడంపై అభ్యంతరం వ్యక్తంచేసింది. లక్షలాది మంది పాడి రైతుల ప్రయోజనాల కోసం ఉద్దేశించిన సహకార వ్యవస్థకు వ్యతిరేకంగా నడుచుకుంటున్నారని మిల్మా సంస్థ ఆరోపించింది. కొన్ని రాష్ట్రాలకు చెందిన రాష్ట్ర పాల సహకార సంఘాలు తమ రాష్ట్రాల పరిధులను దాటి ఇతర రాష్ట్రాల్లోకి ప్రవేశిస్తున్నాయి. ఇది సమాఖ్య, సహకార స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధం. సహకార స్ఫూర్తికి ప్రాణం పోసిన త్రిభువన్‌దాస్, వర్గీస్ కురియన్ వంటి మహానుభావుల ఆదర్శాలకు వ్యతిరేకం అంటూ మిల్మా చైర్మన్ కెఎస్ మణి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కర్ణాటకలో అమూల్ తన ఉత్పత్తులను విక్రయించడాన్ని వ్యతిరేకిస్తూ కేరళలో నందిని బ్రాండ్‌ను ప్రమోట్ చేయడాన్ని ఎలా సమర్థించుకుంటారని మణి ప్రశ్నించారు. ఈ ధోరణి రాష్ట్రాల మధ్య అనారోగ్య పోటీకి దారితీస్తుందని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం అవసరం అని అభిప్రాయపడ్డారు. రాష్ట్రాల పరిధి దాటి వేరే రాష్ట్రాల్లో పాల ఉత్పత్తులు విక్రయించకూడదన్న ఒప్పందం పాల సహకార సంఘాల మధ్య ఉందని గుర్తుచేశారు. ఇతర రాష్ట్రాల్లో ఔట్‌లెట్లు ప్రారంభించడాన్ని మానుకోవాలని సూచించారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే కేరళలో పాల సేకరణ ఖర్చు అధికంగా ఉందని, తన వార్షిక లాభాల్లో 83 శాతాన్ని మిల్మా పాడి రైతులకు వివిధ రూపాల్లో తిరిగి చెల్లిస్తోందని పేర్కొన్నారు.

# మోడీజీ! నా మొరకూడా ఆలకించండి సోషల్‌మీడియాలో ఓ చిన్నారి వేడుకోలు

**శ్రీనగర్, ఏప్రిల్ 14:** మోడీజీ దేశం చెప్పింది మొత్తం వినండి నామొర కూడా ఆలకించండి అంటూ ఓ స్కూలులో చదువుతున్న చిన్నారి విద్యార్థిని పంపించిన విడియో సందేశం దేశవ్యాప్తంగా ప్రకంపనలు రేపింది. తమకోసం ఓ మంచి స్కూలు నిర్మించాలని ఆ చిన్నారి అభ్యర్థిస్తూ తీసిన విడియో సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. స్కూలు దుస్థితిని మొత్తం విడియోలో వివరించిన ఆమె దేశం మొత్తం చెప్పింది వినాలని, నా మొరకూడా ఆలకించాలని విజ్ఞప్తిచేసింది. జమ్ముకాశ్మీర్‌కి చెందిన సీరత్‌నాజ్ విడియోను స్థానిక మీడియా పోస్టుచేసింది. జమ్ముకాశ్మీర్‌లోని కథువా జిల్లా లొహాయ్ మల్హార్‌గ్రామానికిచెందిన సీరత్‌నాజ్ విడియోను ఒక మీడియా సంస్థ తన ఫేస్‌బుక్‌లో షేర్‌చేస్తే రెండు మిలియన్లకుపైగా వ్యూస్ దాదాపు 1.20 లక్షల లైకులు వచ్చాయి. ఐదునిమిషాల నిడివి ఉన్న ఈ విడియోలో బాలికతన గురించి పరిచయం చేసుకుంటూ స్థానికప్రభుత్వపాఠశాలలో చదువుతున్నట్లు తెలిపింది. తన పాఠశాల కాంపౌండ్‌లో నడుస్తూ మోడీజీ మా స్కూలులో వసతులు లేవని చర్యలు తీసుకోండి అని కోరింది. ఫోన్‌కెమేరాను తలుపులు మైసి ఉన్న ఓ గదిముందు ఉంచి ప్రిన్సిపాల్ ఆఫీస్ స్టాఫ్‌రూమ్ అని వివరించింది. ఫ్లోరింగ్ ఎంతమురికిగా ఉందో చూడాలనిచూపించింది. ఐదేళ్లుగా మా స్కూలు భవనం ఎంత అధ్వానంగా ఉందో చూడండి, మాకోసం మంచి స్కూలు కట్టాలని ఆమె ప్రాధేయపడింది. మురికిగా ఉన్న ఫ్లోర్‌పై కూర్చోవడంతో మా యూనిఫారాలు మురికి అవుతున్నాయని మా అమ్మలు తిడుతున్నారని ఏం చేయం మాకు కూర్చోడానికి బెంచీలు కూడా లేవని చెప్పింది. కాంపౌడ్‌వాల్ వద్ద విరిగిపోయి ఉన్న టాయిలెట్‌నుకూడా చూపించింది. కొత్తభవనం ఇక్కడ కట్టాలని ఒక ఖాళీస్థలాన్ని కూడా చూపించింది. నేలపై కూర్చోడానికి వీలులేకుండా మా పాఠశాల ఉండాలని, నా యూనిఫాం మురికిగా ఉందని మా అమ్మ నన్ను తిట్టకుండా ఉండేలా స్కూలు నిర్మించాలని మేం బాగా చదువుకుంటామని, దయచేసి మాకోసం ఒక మంచి పాఠశాలను నిర్మించాలంటూ విడియోను ముగించింది.



# ట్యునీసియా తీరంలో పడవ ప్రమాదం 25మంది మృతి, 15మంది గల్లంతు

**టునిస్, ఏప్రిల్ 14:** టునీషియా సముద్ర తీరంలో పడవ బోల్తా పడిన ఘటనలో మృతుల సంఖ్య 25కు చేరింది. ఇంకా 15మంది ఆచూకీ తెలియలేదని తీరరక్షణ దళం అధికారులు తెలిపారు. ప్రమాదం జరిగినపుడు పడవలో మొత్తం 110మంది ఉన్నట్లు అధికారులు తెలిపారు. బాధితులంతా వలసదారులని అధికారులు పేర్కొన్నారు. దాదాపు 70మందిని టునీషియా తీర రక్షణ దళాలు కాపాడి ఒడ్డుకు చేర్చినట్లు అధికారులు తెలిపారు. ఇటీవల సబ్‌సహారా ఆఫ్రికా ప్రాంతం నుంచి వలసలు అధికమైనట్లు అధికారులు వెల్లడించారు. టునీషియా మీదుగా ఇటలీ తీరానికి చేరుకొని యూరప్ దేశాలకు వెళ్లాలన్న ఆలోచనతో వారు ప్రాణాలకు తెగించి వస్తున్నారని అధికారులు పేర్కొన్నారు. పేదరికం నుంచి బయటపడేందుకు యూరప్ దేశాల్లో మంచి భవిష్యత్‌ను ఆశిస్తూ వారు అక్రమ వలసలకు సిద్ధపడుతున్నారు. ఈ నెలలోనే 14 వేలమందికిపైగా టునీషియా మీదుగా వెళ్లారని వారు తెలిపారు. గత నెలలో జరిగిన ఓ ప్రమాదంలో 52మంది చనిపోగా, 70మంది గల్లంతయ్యారని గుర్తు చేశారు.

# కాంగ్రెస్‌లో చేరుతున్న డిప్యూటీ మాజీ సిఎం

## డికేఎస్, సిద్ధరామయ్యలను కలిసిన లక్ష్మణ్ సవది

**బెంగళూరు, ఏప్రిల్ 14:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకుగాను బిజెపి ఒక సీనియర్ నాయకుడికి టికెట్ ఉపసంహరించడంతో ఆనాయకుడు నేరుగా కాంగ్రెస్ పార్టీలోచేరేందుకు నిర్ణయించుకున్నారు. కర్ణాటక మాజీ డిప్యూటి సిఎం లక్ష్మణ్ సవది రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ డికె శివకుమార్,మ ఆజీ సిఎం సిద్ధరామయ్యలను బెంగళూరులో శుక్రవారం ఉదయం కలుసుకున్నారు. సిద్ధరామయ్య ఇంట్లోనే వీరి భేటి జరిగింది. బిజెపినుంచి బుధవారమే వైదొలిగిన లక్ష్మణ్ వెంటనే కాంగ్రెస్‌కు మారుతున్నట్లు ఆరోజే సంకేతాలిచ్చారు. కాంగ్రెస్ పార్టీకూడా సవదిని బిజెపిపై పోటీకి నిలబెట్టేందుకే నిర్ణయించింది. ఆయనకు ఎలాంటి షరతుల్లేవని, పార్టీలో ఆయన్ను వేధింపులకు గురిచేసారని, కాంగ్రెస్ పార్టీలోనికి అలాంటి గొప్పనాయకులను ఆహ్వానించాల్సిందేనని, అది మాబాధ్యత అని ఆయనే కాదు సుమారు పదిమందికిపైగా సీనియర్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అయితే అందరికీ టికెట్లు ఇవ్వడానికి మావద్ద అవకాశాలు తక్కువని శివకుమార్ చెప్పారు. శివకుమార్ మాజీ సిఎం బిఎస్ యెడియూరప్పకు విధేయుడిగా అత్యంత శక్తివంతమైన లింగాయత్‌నాయకునిగాపేరుపొందారు. 63 ఏళ్ల సవది మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. టికెట్లకోసం చిప్పపట్టుకుని అడుక్కునేవాడిని కాదని నాకు ఆత్మాభిమానం ఉందని ఎవరి ఒత్తిడికో లొంగి ఈ ప్రకటనలు చేయడంలేదని సవది కుమతహళ్లి చేతిలో ఓటమి పాలయ్యారు. ఏడాది తర్వాత కాంగ్రెస్ జెనతదళ్ ఎస్ నుంచి తిరుగుబాటుతో బిజెపి మళ్లీప్రభుత్వం ఏర్పాటుచేయడంలో ఆయన కీలకపాత్రపోషించారు. దీనితో ఆయనకు డిప్యూటి సిఎం పోస్టు లభించింది.



విలేకరులతో అన్నారు. ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై మాట్లాడుతూ సవది నిర్ణయం బాధాకరమన్నారు. ఆయనతో నాకు అత్యంత సన్నిహిత సంబంధాలున్నాయని, కొన్నిపర్యాయాలు రాజకీయ సమస్యలు వస్తుంటాయని, అందుకే ఆయన కాంగ్రెస్‌లో తన రాజకీయభవిష్యత్తును వెతుకుతున్నారని అన్నారు. మేం మాపని మేం పార్టీపరంగా చేస్తామని బొమ్మై చెప్పారు. అథని నియోజకవర్గంనుంచి పోటీచేసిన సవది 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి 2012లో ఆయన అసెంబ్లీలోపోర్న్‌విడియోలు చూస్తున్నట్లు విడియోలు వైరల్ అయినా సరే వాటినుంచి అధిగమించారు. ఈసారి అథనినుంచి కుమతహళ్లి బిజెపి అభ్యర్థిగా వస్తున్నారు. 2018 ఎన్నికల్లో బిజెపి ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించి 104స్థానాలు గెలిచింది. కాంగ్రెస్; మిత్రపక్షం జనతాదళ్‌ఎస్ 80స్థానాలు, 37 స్థానాలు గెలిచాయి. 224 సీట్ల కర్ణాటక అసెంబ్లీకి పోలింగ్‌మే 10వ తేద ఈజరుగుతుంది. ఓట్లలెక్కింపు మే 13వ తేదీ జరుగుతుంది.

# 68.54కోట్లకు పెరిగిన వైరస్ బాధితులు

## ప్రపంచదేశాల్లో 68.41 లక్షల కరోనా మరణాలు

**జెనీవా, ఏప్రిల్ 14:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్నచిన్నదేశాల్లో అయితే ఈకేసుల పెరుగుదల మరింత కలవరం కలిగిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా శుక్రవారం నాటికి 68.54కోట్లమందికిపైగా వైరస్ బాధితులున్నారు. వారిలో 68.41 లక్షలమంది చనిపోయినట్లు తేలింది. మరో 39,538 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.81 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.04 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా కేసులు 24.82 కోట్లమందికిపైగా సోకితే వారిలో 20.34 లక్షలమందిచనిపోయారు. మరో 6424 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.40 కోట్లకుపైగా నమోదయితే మరో 21.96లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు.
ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.59 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.25 లక్షలమంది చనిపోయారు. మరో 6811 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.16 కోట్లకుపైగా ఉంటే మరో 27.24 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తున్నారు.




# యెమెన్..సౌదీ మధ్య శాంతి దిశగా తొలి అడుగు

## మొదలైన 800 మంది ఖైదీల మార్పిడి

**సనా, ఏప్రిల్ 14:** యెమెన్ యుద్ధంలో శాంతి దిశగా అడుగులు పడుతున్నాయి. శుక్రవారం అందుకు సంబంధించిన కీలక ఘట్టం మొదలైంది. అటు హౌతీ తిరుగుబాటుదారులు, ఇటు సౌదీ సంకీర్ణ సేనల వద్ద బందీలుగా ఉన్న 800 మంది ఖైదీల మార్పిడి ప్రారంభిస్తున్నట్లు రెడ్‌క్రాస్ తెలిపింది. ఈమేరకు హౌతీ రెబెల్స్‌కూ, సౌదీ సంకీర్ణ సేనలకూ మధ్య ఐక్యరాజ్యసమితి మధ్యవర్తిత్వంతో ఒప్పందం కుదిరింది. ఆ ఒప్పందంమేరకు ఖైదీల మార్పిడి కోసం మూడు రోజులపాటు సౌదీ అరేబియా..యెమెన్ రాజధాని సనా మధ్య విమానాలు తిరగనున్నాయి. ఈ విషయాన్ని యెమెన్ మానవ హక్కుల డిప్యూటీ మంత్రి మాజిద్ ఫదాయిల్ పేర్కొన్నారు. గతేడాది అక్టోబర్‌లోనూ దాదాపు 1000మంది ఖైదీలను ఇరు వర్గాలు మార్పిడి చేసుకున్నాయన్నది గమనార్హం. యెమెన్ యుద్ధం 2014లో మొదలైంది. హౌతీ రెబెల్స్ దేశంలోని ప్రధాన నగరమైన సనాతోపాటు ఉత్తరభాగంలోని కీలక ప్రాంతాలను స్వాధీనం చేసుకున్నారు. దాంతో, అంతకుముందు అధికారంలో ఉన్న ప్రభుత్వం దక్షిణ భాగానికే పరిమితమైంది. ఆ ప్రభుత్వంలోని కొందరు సౌదీకి వలస వెళ్లారు. సౌదీ నేతృత్వంలోని సంకీర్ణ సేనలు రెబెల్స్‌పై యుద్ధం ప్రకటించాయి. రెబెల్స్‌కు ఇరాన్ మద్దతు ఇస్తోంది. దాంతో, ఈ యుద్ధం ఇరాన్..సౌదీ మధ్య పరోక్ష యుద్ధంగా మారిపోయింది. మరోవైపు యెమెన్ పౌరులపై సౌదీ దళాలు జరుపుతున్న దాడుల పట్ల అంతర్జాతీయ సమాజం నుంచి విమర్శలు వచ్చాయి. దాంతో, సౌదీకి అమెరికా మద్దతు ఉపసంహరించుకుంది. యెమెన్ యుద్ధంలో దాదాపు 1,50,000మంది చనిపోయారు.

# అమెరికా రక్షణశాఖ వివరాలు లీక్ 21 యేళ్లయువకుడి సంచలనం

**వాషింగ్టన్, ఏప్రిల్ 14:** అమెరికా రక్షణశాఖకు చెందిన అత్యంత కీలకమైన రహస్యాలను యుద్ధప్రణాళికలను లీక్‌చేసిన 21 ఏళ్ల యువకుడిని పోలీసులు అరెస్టుచేసారు. ఆతడు అమెరికా ఎయిర్‌నేషనల్ గార్డ్ జాక్ టెయిక్సీరా అని గుర్తించారు. మసాచుసెట్స్‌లోని ఆతడి నివాసంలో ఎఫ్‌బిఐ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. జాక్‌పై గూఢచర్యం అభియోగాలునమోదుచేసిన పోలీసులు శుక్రవారం బోస్టన్‌లోని న్యాయస్థానం ఎదుట హాజరుపరచనున్నారు. ఈ దశాబ్దకాలంలో అమెరికాలో అతిపెద్ద భద్రతా రహస్యాల లీక్ ఇదేకావడంతో బైడెన్ యంత్రాంగానికి మింగుడుపడటంలేదు. జాక్ టెయిక్సీరా మసాచుసెట్స్ 102 ఎయిర్‌నేషనల్ గార్డ్ ఇంటెలిజెన్స్ విభాగంలో సైబర్‌ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్స్ జర్నీమ్యాన్‌గా పనిచేస్తున్నాడు. 2019లో సర్వీసులో చేరిన జాక్ కేప్‌కోడ్‌లోని ఒటిస్‌వద్ద విధులు నిర్వహించాడు. చిన్నహోదాలో ఉండే వ్యక్తికి కీలకపత్రాలు ఎలా చిక్కాయో అంతుబట్టడంలేదు. ఈ విభాగంనుంచే అమెరికా వాయుసేన దాడులకు ముందు డ్రోన్లద్వారా సమాచారాన్ని సేకరిస్తారు. ఇరాక్ సిరియా వంటిచోట్ల అమెరికా పదాతి దళాలకు అవసరమైన సహాయ కార్యక్రమాలు ఇలాగే జరుగుతాయి. అత్యంత రహస్య ఆపరేషన్లకువెళ్లే బృందాలకు కూడా సహాయంగా ఉంటారు. దీనితోపాటు నాటో జనరల్స్ ప్రపంచవ్యాప్తంగా ఉన్నఅమెరికన్ బ్యూరోక్రాట్లకు అవసరమైన సహకారం అందిస్తుంది. ఈనేపథ్యంలోనేషనల్‌గార్డ్ ఇంటెలిజెన్స్‌లో పనిచేసేవారికి అమెరికాలోని అత్యంత రహస్య పత్రాలనుచూసే అవకాశం ఉంటుంది. వాటిల్లో మ్యాప్‌ల విశ్లేణ పత్రాలుంటాయి. అమెరికా సైన్యంలోని 600 మందికిపైగా అధికారులకు టాప్‌సీక్రెట్‌క్లియరెన్స్‌లున్నాయి. అమెరికా రక్షణ రహస్యాలు మొదటిసారి మార్చి 1న డిస్కార్డ్ అనే సోషల్‌మీడియాలో కనిపించాయి. తర్వాత వీటిసంఖ్య మరింతపెరిగింది. డిస్కార్డ్‌ను ఎక్కువగా విడియోగేమర్లు చాట్‌రూమ్‌లకోసం వినియోగిస్తుంటారు. వీటిల్లోమైన్‌క్రాఫ్ట్



అనే గేమ్‌కోసం ఫిలిప్పినో యూట్యూబర్‌కోసం ఏర్పాటుచేసిన చాట్‌రూమ్‌ల్లో ఇవిప్రత్యక్షం అయ్యాయి. తర్వాత మరింత విస్తరించాయి. లీక్ తీవ్రతను తగ్గించేందుకు బైడెన్‌ప్రయత్నించారు. నిపుణులు మాజీ అధికారులు ఇదిఉక్రెయిన్‌యుద్ధంకకు సంబంధించిన అంచనాలను మాత్రమేకాకుండా ప్రపంచ వ్యాప్తంగా గూఢచర్యానికి పాల్పడుతుందనే విషయాన్ని హైలైట్‌చేసే భారీ లీక్ అని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. జాక్‌తోపాటే పెంటగాన్‌లో పనిచేసే చాలామంది కల్నల్స్,యుద్ధనౌకల కెప్టెన్లు, జూనియర్ అధికారులు, ఇంటెలిజెన్స్ విభాగంలోపనిచేసే ఏజెంట్లకు ఇలాంటి క్లియరెన్సులు లభించాయి. జాక్‌కు కూడా ఇలాగే యాక్సెస్ లభించినట్లుతెలుస్తోంది. అయితే కీలకమైన డాక్యుమెంట్లను జాతీయ గార్డు యూనిట్‌తోపంచుకోవడం దారుణం. నిజంగా పెంటగాన్ వైఫల్యమేనని వైట్‌హౌస్‌ప్రతినిదులు పేర్కొంటున్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 11,100 మృతులు 20

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,47,97,269

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్14:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 11,100కేసులు నమోదయ్యాయి. మృతి 20 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,97,269కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,42,16,583మంది కోలుకోగా 49,622మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,064కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.70 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,53,377కి చేరగా,79,99,206మంది వరకు కోలుకున్నారు. 1,48,471మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,60,538కి చేరింది.అందులో 67,71,367మంది కోలు కున్నారు.71,675 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,81,037కి చేరింది.అందులో 40,38,990 మంది కోలుకున్నారు. 40,333మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,00,706కి చేరింది.

# శ్రీలంకనుంచి లక్షకుపైగా కోతులు చైనాకు ఎగుమతి



**కొలంబో, ఏప్రిల్ 14:** చైనానుంచి రుణాలు తీసుకున్న శ్రీలంక వాటి తీర్చులేక నిండా మునిగిపోయింది. తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న శ్రీలంక హంబన్‌తొట్టెరేవును 99 ఏళ్లపాటు చైనాకు లీజుకిచ్చింది. అంతరించిపోతున్న ఒకరకం కోతులు పంపాలని చైనా కోరినవెంటనే శ్రీలంకప్రభుత్వం ఇపుడు లక్షకోతుల నుఎగుమతి చేసేందుకునిర్ణయించింది. టోక్‌మకాక్ కోతులను పంపించాలనిచైనాచేసిన ప్రతిపాదనను ఇపుడు శ్రీలంక వ్యవసాయ శాఖ పరిశీలిస్తోంది. ఈ జాతికోతులు శ్రీలంకకే ప్రత్యేకం. ఇంటర్నేషనల్ యూనియన్‌ఫర్ కన్సర్వేషన్ ఆఫ్ నేచర్(ఐయుసిఎన్) ప్రకారం తమదేశంలోని జూలలో ఉన్న టోక్‌మకాక్‌కోతులను ప్రదర్శనకోసం ఎగుమతిచేయాలనికోరుతూ చైనాప్రతినిధులు శ్రీలంక వ్యవసాయ మంత్రి మహింద అమరవీరాని కలిసి ప్రతిపాదనలుచేసారు. తమదేశంలో ఈకోతుల సంఖ్య అధికంగా ఉన్నందున డ్రాగన్ విజ్ఞప్తికి వెంటనే స్పందించింది. మొదటి విడత కోతులను తరలించడంపై మంత్రి ఇటీవలే చర్చలుకూడా జరిపారు. శ్రీలంకలో టోక్‌మకాక్ కోతులసంఖ్య30 లక్షలకుపైగా ఉంది. దీనితో స్థానికంగా పంటలకు నష్టం కలిగిస్తున్నాయి. ఈ సంతతిని అరికట్టేందుకు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఫలితం లేదని శ్రీలంక ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం 250 వ్యవసాయ ప్రాంతాల్లో సర్వేనిర్వహిస్తే 110 చోట్ల ఈ కోతులు పంటలు ధ్వంసంచేసాయి. అలాగే 235 ప్రాంతాల్లో తీవ్రనష్టం 155 చోట్ల పాక్షికంగా నష్టంజరిగినట్లు తేలింది. ఎక్కువభాగం శ్రీలంక వావయ్య ప్రావిన్సుల్లోనే పంటలకు నష్టం కలిగినట్లు గుర్తించారు. శ్రీలంకలో విదేశీ మారకనిల్వల కొరతతో మొదలైన ఆర్థికసంక్షోభం రాజకీయ మానవతా సంక్షోభానికి దారితీసింది.


# టెక్సాస్ డెయిరీఫామ్‌లో అగ్నిప్రమాదం 18వేలకుపైగా ఆవులు సజీవదహనం

**టెక్సాస్, ఏప్రిల్ 14:** అమెరికాలోని టెక్సాస్‌లో ఉన్న ఒక భారీ డెయిరీ ఫామ్‌లోని యంత్రంలో షార్ట్ సర్క్యూట్‌కారణంగా ప్రమాదవశాత్తూ మంటలు చెలరేగి 18వేలకుపైగా ఆవులు దుర్మరణం పాలయ్యాయి. పేలుడు అనంతరం అగ్నికీలలు చెలరేగడంతో సజీవదహనం అయ్యాయి. అమెరికాలోని టెక్సాస్‌లో చోటుచేసుకన్న ఈ ప్రమాదం



ఇపుడుప్రపంచాన్ని నివ్వెరపరుస్తోంది. డెయిరీఫామ్ నిర్వాహకుడు కూడా తీవ్రంగా గాయపడ్డాడు. ఆసుపత్రిలోప్రాణాలతో పోరాడుతున్నాడు. టెక్సాస్‌లోని డిమ్మిట్‌ప్రాంతంలోని సౌత్‌ఫోర్క్ డెయిరీఫామ్‌లో ఈప్రమాదం జరిగింది. ఇక్కడ 18వేలకుపైగా ఆవులున్నాయి. వాటి సంరక్షణకు పదులసంఖ్యలో ఉద్యోగులుకూడా ఉన్నారు. యంత్రాలతో పాలనుసేకరించి ప్రాసెస్‌చేసి చాలా ప్రాంతాలకు సరఫరాచేస్తారు. రోజులాగే షెడ్డు శుభ్రంచేసి పాలు సేకరణకు యంత్రాలను సిద్ధంచేస్తుండగా భారీ పేలుడు సంభవించింది.చూస్తుండగానేమంటలు ఫామ్ అంతా వ్యాపించాయి. డెయిరీఫామ్‌మొత్తం మంటల్లో చిక్కుకుంది. ఆపరిసరాలన్నింటినీ దట్టమైన పొగ కమ్మేసింది. పొగకారణంగా ఊపిరాడక పెద్దసంఖ్యలో ఆవులు చనిపోయాయి. మంటల్లో చిక్కుకున్న కొంతమందిని సురక్షితంగా బయటకు తెచ్చారు.

# జమ్మూకాశ్మీర్‌లో కూలిన పాదచారుల వంతెన - 40 మందికి గాయాలు



**ఉధమ్‌పూర్, ఏప్రిల్ 14:** జమ్మూకాశ్మీర్‌లో శుక్రవారం ఘోర ప్రమాదం జరిగింది. ఉధమ్‌పూర్ జిల్లాలో పాదచారుల వంతెన కుప్పకూలింది. ఈ ఘటనలో 40మందికిపైగా గాయపడ్డారు. చెనానీ బ్లాక్‌లోని బెయిన్ గ్రామం బేణీ సంగమం ప్రాంతంలో వైసాఖీ ఉత్సవాలు జరుగుతుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. వైసాఖీ ఉత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చిన భక్తులు..పాదచారుల వంతెనపైకి ఒక్కసారిగా రావడంతో అది కుప్పకూలిందని జమ్మూ డివిజనల్ కమిషనర్ రమేశ్‌కుమార్ తెలిపారు. దుర్ఘటన గురించి తెలియగానే అక్కడికి చేరుకున్న పోలీసులు, సహాయక బృందాలు.. బాధితులకు సహాయక చర్యలు చేపట్టారు. గాయపడినవారిని ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నామని అధికారులు తెలిపారు. ఈ ప్రమాదానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

# వచ్చే పదేళ్లలో మరో కొవిడ్ తరహా మహమ్మారి

## హెచ్చరించిన పరిశోధన సంస్థ

**లండన్, ఏప్రిల్ 14:** ప్రపంచాన్ని కరోనా వైరస్ అతలాకుతలం చేసింది.చైనాలో వెలుగులోకి వచ్చిన ఈ మహమ్మారి లక్షలాది మందిని పొట్టనబెట్టుకుంది. ఇప్పటికీ ప్రపంచంలో ఏదో ఒక మూల కొత్త రూపంలో సంతరించుకొని మానవాళిని భయపెడుతూనే ఉంది. అయితే లండన్ కేంద్రంగా జరిగిన ఓ తాజా పరిశోధన మరో ఆసక్తికర అంశాన్ని వెలుగులోకి తెచ్చింది. వచ్చే పదేళ్లలో కొవిడ్ తరహా మహమ్మారి మరోసారి ప్రపంచాన్ని చుట్టుముట్టే ప్రమాదం ఉందని హెచ్చరించింది. వచ్చే దశాబ్ద కాలంలో దాదాపు కరోనా వైరస్‌కు ఉన్నంత తీవ్రతతో మరో మహమ్మారి వచ్చే అవకాశం 27.5శాతం ఉన్నట్లు ఆరోగ్య విశ్లేషణా సంస్థ 'ఎయిర్‌ఫినిటీ లిమిటెడ్' వెల్లడించింది. వాతావరణ మార్పులు, అంతర్జాతీయ ప్రయాణాలు పెరగడం, జనాభా పెరుగుదల, జంతువుల నుంచి మనుషులకు సోకే సామర్థ్యం ఉన్న కొత్త వ్యాధులు పుట్టుకు రావడం వంటి కారణాలు అందుకు దోహదం చేస్తాయని పేర్కొంది. అయితే 100 రోజుల్లోగా సమర్థమైన వ్యాక్సిన్లను ఆవిష్కరించగలిగితే, వాటిని నివారించే అవకాశం ఉంటుందని తెలిపింది. మనిషి నుంచి మనిషికి వ్యాపించేలా పరివర్తన చెందగలిగే అవకాశం ఉన్న బర్డ్‌ఫ్లూ తరహా వైరస్‌లు వెలుగులోకి వస్తే, యూకేలో ఒకే రోజు 15వేల మంది మరణించే
ప్రమాదం ఉంటుందని ఎయిర్‌ఫినిటీ తెలిపింది. భారత్‌లో ఇప్పటికే సార్స్, మెర్స్, కొవిడ్-19 మహమ్మారులు వెలుగులోకి వచ్చిన విషయం విదితమే.

# అగ్నిప్రమాదాలు జరగకుండా ప్రజలను అప్రమత్తం చేయండి : ఎమ్మెల్యే ఆళ్ల నాని

ప్రభాతవార్త–ఏలూరు : అగ్నిప్రమాదాలు జరుగకుండా ప్రజలను అప్రమత్తం చేయడం జాతీయ అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహణ ముఖ్య ఉద్ధేశ్యమని రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, ఏలూరు శాసన సభ్యులు ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్(నాని) చెప్పారు. రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలను ఆయన ప్రారంభిస్తూ అగ్నిమాపక వారోత్సవ కరపత్రాలను, వాల్ పోస్టర్లను శాసన సభ్యులు ఆళ్ల నాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని మాట్లాడుతూ విపత్తులు ఎదురైనపుడు అగ్నిమాపక సిబ్బంది తమ ప్రాణాలు ఫణంగా పెట్టి ప్రజల ప్రాణ, ఆస్తులను కాపాడుతున్నారన్నారు. ఈ సందర్బంగా వారి సేవలను ఆయన కొనియాడారు. ఏలూరు జిల్లా అగ్నిమాపక అధికారి డి.మాల్యాద్రి మాట్లాడుతూ అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఈనెల 20వ తేదీ వరకు



పలు కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అగ్నిప్రమాదాలు , విపత్తులు చోటుచేసుకున్నపుడు తీసుకోవల్సిన జాగ్రత్తలపై అవగాహన పరచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు కేంద్ర అగ్నిమాపక అధికారి వి.రామకృష్ణ మరియు ఏలూరు అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఏలూరు అగ్నిమాపక కేంద్రంలో నిర్వహించబడిన అగ్నిమాపక వారోత్సవాల కార్యక్రమంలో స్మారక దినం సందర్భంగా అమరవీరుల స్తూపం వద్ద ఏలూరు జిల్లా అగ్నిమాపక అధికారి.డి. మాల్యాద్రి, ఏలూరు కేంద్ర అగ్నిమాపక అధికారి వి.రామకృష్ణ మరియు ఏలూరు అగ్నిమాపక సిబ్బంది, ఏలూరు రెడ్ క్రాస్ సంస్థ సిబ్బంది, లైన్స్ క్లబ్ సెక్రెటరీ యం.శ్రీనివాసరావు మెంటర్స్, ఏలూరు ఫోటో గ్రాఫర్ సంఘం నాయుకులు నివాళులు అర్పించారు. తదుపరి అగ్నిమాపక కేంద్రంలో ప్రదర్శించిన స్టాల్స్ ను సందర్శించి వాటి యొక్క ఉపయోగాలను వివరించారు.

పశ్చిమగోదావరి,ఏలూరు

వార్త

# కొత్తపల్లి సారాజ్యంలో భారీ ర్యాలీ



నరసాపురం ప్రభాతవార్త : నరసాపురం అంబేద్కర్ జయంతి సందర్భంగా కొత్తపల్లి సుబ్బారాయుడు ఆధ్వర్యంలో కొత్తపల్లి ఇంటి వద్ద నుండి భారీ ర్యాలీ నిర్వహించారు .తొలుత మెయిన్ రోడ్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దొండపాటి స్వాములు ఇంటి వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రజలు ఉద్దేశించి మాట్లాడారు .అంబేద్కర్ ఆశయాల తో ముందుకు వెళ్లాలని భారతదేశ రాజ్యాంగాన్ని దేశ విదేశాలు మెచ్చుకునేలా చేసిన మహనీయుడు అంబేట్కారని కొత్తపల్లి సుబ్బారాయుడు అన్నారు. కొత్తపల్లి నాని త దితర్లు పాల్గొన్నారు.



# దేశం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి





నరసాపురం ...ప్రభాతవార్త : నరసాపురం పట్టణం టాక్సీ స్టాండ్ అంబేద్కర్ సెంటర్ వద్ద అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో నర్సాపురం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పోత్తూరి రామరాజు గారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో నరసాపురం పట్టణ మండల నాయకులు వివిధ అనుబంధ కమిటీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# జంగారెడ్డిగూడెంలో అంబేడ్కర్ జయంతి





**జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం పట్టణంలో శుక్రవారం పలు రాజకీయ పార్టీలు, ప్రజాసేవా సంఘాలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోని వైసీపీ పార్టీ కార్యాలయంలో పట్టణ వైసీపీ అధ్యక్షుడు పిపిఎన్.చంద్రరావు ఆధ్వర్యంలో జరిగాయి. అంబేద్కర్ చిత్రపటానికి మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేశారు. పట్టణాధ్యక్షుడు చంద్రరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ నాగలక్ష్మి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ రీజియన్ చైర్‌పర్సన్ వందనపు సాయిబాలపద్మ మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి, బడుగు, బలహీనవర్గాల వారికి చేసిన సేవలను వివరించారు. వైసీపీ జిల్లా యూత్ అధ్యక్షుడు మడపటి గిరిబాబు, షేక్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ షేక్ అక్బర్, కౌన్సిలర్లు నేకూరి కిషోర్, ఉగ్గం ప్రసాద్, నాయకులు బత్తిన చిన్న, షేక్ అమీర్, నూలు సాయిజ్యోతి, సుంకర నాగ రవి తదితరులు పాల్గొన్నారు.

**తహసీల్దార్ కార్యాలయంలో...:**

స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటానికి తహసీల్దార్ స్లీవ జోజి పూలమాల వేసి నివాళులర్పించారు. డిప్యూటీ తహసీల్దార్లు వరలక్ష్మి, కె.రమేష్, కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు, వీఆర్యేలు పాల్గొన్నారు.

**అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో...:**

నవచైతన్య అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక దళితపేటలోని సీఎస్ఐ స్కూలు వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు జెట్టి గురునాథరావు పాల్గొని మాట్లాడారు. మాజీ జెడ్పీటీసీ ముప్పిడి శ్రీనివాసరావు, కొండపల్లి పండు, లాగు రవిబాబు, సోమరాజు, దున్నా శివ తదితరులు పాల్గొన్నారు.

**8వ వార్డులో :**

జంగారెడ్డిగూడెం 8వ వార్డులో మున్సిపల్ వైస్‌చైర్మన్ ముప్పిడి అంజి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి, నాయకులు మేడవరపు విద్యాసాగర్, బీవీఆర్.చౌదరి, మండవల్లి విజయసారథి, పోల్నాటి బాబ్జీ, వందనపు సాయిబాలపద్మ, పిపిఎన్.చంద్రరావు, పడమటి గిరిబాబు, చింతా అనిల్, పలువురు కౌన్సిలర్లు, చిప్పాడ వెంకన్న, సుంకర నాగదేవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ స్తంభం పై నుండి పడి లైన్మెన్ ధర్మేంద్ర మృతి

ద్వారక తిరుమల ప్రభాతవార్త: గ్రామంలో శుక్రవారం విషాద ఘటన నెలకొంది. మండల విద్యుత్ శాఖలో అసిస్టెంట్ లైన్మెన్ విధులు నిర్వహిస్తున్న ధర్మేంద్ర అనే ఉద్యోగి స్థానిక వి ఆర్ ఎం ఫంక్షన్ హాల్ దగ్గర ఉన్న విద్యుత్ స్తంభం పై మరమ్మతులు చేస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడటంతో తలకు బలమైన గాయం అయ్యింది. స్థానికులు తోటి ఉద్యోగస్తులు ఆస్పత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అధికారులు ఏలూరు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు.

# జాయింట్ కలెక్టర్ గా బాధ్యత చేపట్టిన రాంసుందరరెడ్డి



భీమవరం.ఏప్రిల్ 14 ప్రభాతవార్త : జిల్లా జాయింటు కలెక్టరు గా ఎస్ .రామ్ సుందర్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టారుశుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టరు కార్యాలయంలో జాయింటు కలెక్టరు ఛాంబర్ లో ఇన్చార్జి జె సి ఎం .సూర్య తేజ నుండి చార్జ్ తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లాలో పరిస్థితులు , జిల్లాలో రీ సర్వే జరుగుతున్న తీరు, ఏన్ని గ్రామాల్లో రీ సర్వే పూర్తయింది . జిల్లాలో అధికారులు వివరాలు తదితర వాటిని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్ .రామ్ సుందర్ రెడ్డి తెలుసు కున్నారు ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ శ్రీమతి కె. కృష్ణవేణి , భీమవరం ఆర్డీవో దాసి రాజు , ట్రైన్ డిప్యూటీ కలెక్టరు డి. అఖిల , కలెక్టరేట్ ఏ వో వై. దుర్గా కిషోర్, డి ఎల్ డి ఓ కె సి హెచ్ అప్పారావు , సమాచార శాఖ సహాయ సంచాలకులు డి .నాగార్జున,కలెక్టరేట్ సూపరింటెంట్ షా ,తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్పీ సత్యనారాయణకు రాష్ట్ర ఉగాది పురస్కారం



**జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త :** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన పోలీసు, అగ్నిమాపక అధికారులు, సిబ్బంది పలువురు రాష్ట్ర ప్రభుత్వం అందించనున్న ఉగాది పురస్కారాలకు ఎంపికయ్యారు. దిశా డీఎస్పీ, జంగారెడ్డిగూడెం ఇన్‌ఛార్జ్ డీఎస్పీగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న కూనపరెడ్డి వెంకటసత్యనారాయణ సేవా పతకానికి ఎంపికయ్యారు. ఇటీవల దిశా చట్టానికి సంబంధించిన నాలుగు కేసులను దర్యాప్తు చేయడంతో పాటు నిందతులకు యావజ్జీవ శిక్ష పడేలా ఆయన చేసిన కృషికి సేవాపతకం దక్కింది. డీఎస్పీ సత్యనారాయణను జంగారెడ్డిగూడెం పోలీసు సబ్ డివిజన్‌లోని సీఐ, ఎస్సైలు పలువురు శుక్రవారం అభినందనలు తెలిపారు.

# రాష్ట్రాన్ని ప్రజలే కాపాడుకోవాలి

## - వచ్చే ఎన్నికల్లో వైసిపి నీ సాగనంపాలి
## - మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

నూజివీడు ఏప్రిల్ 14 ప్రభాతవార్త: రాష్ట్రాన్ని ప్రజలే కాపాడుకోవాలని, వచ్చే ఎన్నికలలో వైసీపీని భూస్థాపితం చేయాలని , ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దళిత ద్రోహి అని టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోపించారు. శుక్రవారం ఆయన నూజివీడు లో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ పాము తాను పెట్టిన గుడ్లను తినేసినట్లు వైయస్ జగన్మోహన్ రెడ్డి తనకు ఓట్లు వేసిన వారిని ఇక్కట్లు పాలు చేస్తున్నారని అన్నారు. వారిపై కేసులు నమోదు చేస్తూ పలు రకాలు ఇబ్బందులకు చేస్తున్నారని ప్రభుత్వ పనితీరుపై ఎద్దేవా చేశారు. చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా నూజివీడు కు సాగునీరు అందించేందుకు ప్రణాళికలు రూపొందించగా గత ఎన్నికలలో టీడిపి అధికారంలో రానందున నూజివీడు ప్రాంతానికి సాగునీటి కొరత ఉందన్నారు. సమీపంలోని మల్లవల్లి పారిశ్రామిక వాడగా చేసేందుకు అశోక్ లేలాండ్ ఇతర ప్రముఖ కంపెనీలను ఏర్పాటు చేయగా వైసీపీ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటినన్నిటిని నిర్లక్ష్యం చేయటంతో 50 లక్షల మందికి పైగా ఉపాధిని కోల్పోయారని ఆయన ఆవేదన చెందారు. మచిలీపట్నం పోర్ట్ అభివృద్ధి చెందితే నూజివీడు మామిడికాయలను మచిలీపట్నం పోర్టుకు చేర్చి అక్కడ నుంచి ఇతర ప్రాంతాలకు మామిడి రేగుమతి చేయడం ద్వారా ఈ ప్రాంత రైతులకు గిట్టుబాటు ధర లభించేది అన్నారు. వైసీపీ ప్రభుత్వం రైతుల సంక్షేమం పట్టించుకోవడంలేదని





విమర్శించారు. రైతులకు ఏ విధమైన రాయితీలు ఇవ్వడం లేదన్నారు. తమ ప్రభుత్వం రైతు రాజ్యంగా ఉండేది అన్నారు. నూజివీడు ఎమ్మెల్యే రోజుకు 300 లారీలు ఇసుకను ఈ ప్రాంతం నుంచి అమ్ముకుంటున్నారని విమర్శించారు. ప్రజలకు మాత్రం బంగారం దొరుకుతుందేమో గాని లేదన్నారు. భోగాపురం విమానాశ్రయానికి తాము కృషి చేశామని వచ్చిన తర్వాత పట్టించుకోలేదన్నారు. కడపలో స్టీల్ ప్లాంట్ తగు అభివృద్ధి చేసేవారు మరి అన్నారు. వచ్చే ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపి, టిడిపి ప్రభుత్వాన్ని అధికారంలోనికి తీసుకురావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కొంతమంది పోలీసు అధికారులు టిడిపి కార్యకర్తలపై, నాయకులు పై అక్రమ కేసులు బనాయిస్తూ వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు అన్నారు. ఎప్పుడు ఒకే ప్రభుత్వం అధికారంలో ఉండదని పోలీసులు తెలుసుకోవాలన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అందరిని గుర్తు పెట్టుకుని వారికి వడ్డీతో సహా చెల్లిస్తామన్నారు. అందరూ పోలీస్ అధికారులు కాదని కొంతమంది అతిగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. పథకాల ద్వారా జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కుతూ డబ్బులు వేస్తున్నాడని, అది ఏమి గొప్ప కాదని రాష్ట్రంలో సంపదలు పెంచే పథకాలు పెట్టాలన్నారు. బటన్ నొక్కుడు వలన ప్రజలు భవిష్యత్తు తరాలు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ చేస్తానని చంద్రబాబు అన్నారు. రాత్రి పొద్దు పోయినప్పటికీ చిన్నపిల్లల సైతం తాను చెప్పేది వింటున్నారని ఇది వారి భవిష్యత్తుకు నిదర్శనం అన్నారు. నూజివీడు పరిసర ప్రాంతాల్లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని కారణం వైసీపీ ప్రభుత్వమేనన్నారు. స్థానిక ఎమ్మెల్యే నూజివీడు అభివృద్ధికి చేసిందేమిటి అని ప్రశ్నించారు. దీనికి ముందుగా నూజివీడులో ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, మాజీ ఎంపీ మాగంటి బాబు, నూజివీడు టిడిపి ఇంచార్జ్ ముద్రబోయిన వెంకటేశ్వరరావు, నాయకులు పర్వతనేని గంగాధరరావు, కాపా శ్రీనివాసరావు తదితరులు రోడ్షోలో పాల్గొన్నారు. నూజివీడు పట్టణంలోని విసన్నపేట రోడ్లో బైపాస్ పెద్ద గాంధీ బొమ్మ సెంటర్ నుంచి హనుమాన్ జంక్షన్ రోడ్ లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ కు ఆయన రోడ్ షో కొనసాగిస్తున్నారు. నియోజకవర్గంలోని చాట్రాయి, ముసునూరు, నూజివీడు, ఆగిరిపల్లి, మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తిరువూరు నియోజకవర్గం నుంచి కూడా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అంబేద్కరు ఆశయ సాధనకు కలసి కృషి చేద్దాం

నరసాపురం.ప్రభాతవార్త : మహనీయుల జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకుని, భావిత రాలకు తెలియజేద్దామని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి. ప్రసాదరాజు అన్నారు. శుక్ర వారం భారత రాజ్యాంగ నిర్మాత డా.బి. ఆర్ అంబేద్కర్ 132 వ జయంతి సందర్భంగా నరసాపురం పట్టణం స్థానిక అంబేద్కర్ సెంటర్ లో గల అంబేద్కర్ విగ్రహానికి, క్యాంప్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి. ప్రసాదరాజు ఘణ నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అతి పెద్ద ప్రజాస్వామ్య భారత దేశానికి రాజ్యాంగాన్ని వ్రాసి, బడుగు బలహీనర్గాల ,నిరు పేదలకు ఆశా జ్యోతి మహా మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని అయన అన్నారు.ప్రముఖ రాజకీయ నాయకుడు, తత్వవేత్త, రచయిత, ఆర్థికవేత్త, న్యాయనిపు ణుడు, బహుభాషావేత్త, తత్వశాస్త్ర పండితుడు , సంఘ సంస్కర్త, భారతదేశంలో అంటరానితనం , సామాజిక అసమానత నిర్మూలనకు తన జీవితాన్ని అంకితం చేశారని అయన అన్నారు. అంటరానితనం నిర్మూలన లేకుండా దేశ ప్రగతి సాధ్యపడదని ఆయన విశ్వ శి%శీ%చారని , ఆ మహానుభావుడు అందరి వాడని అయన అన్నారు. పేదల అభ్యున్నతి కోసం కృషి చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని, జీవిత చరిత్రను భావితరాలకు తెలియజేయాలని అయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డా.బి ఆర్ అంబేద్కర్ కి అరుదైన గౌరవం ఇస్తుందని అలాగే అంబేద్కర్ ఆశయాలకు అను గుణంగా ప్రభుత్వం నడుస్తుందని ఈ సందర్భంగా అన్నారు.125 అడుగుల అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని విజయవాడ నగరంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధనకు యువత తమ వంతు కృషి చేయాలని చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతనాల సలహా కమిటీ చైర్పర్సన్ బర్రె. లీలా శంకర్, మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి బర్రి శ్రీ వెంకట రమణ జయరాజు,



వైస్ ఛైర్మన్ కామన నాగిని, నర్సాపురం మొగల్తూరు మండలాల జడ్పిటిసిలు బొక్కా రాధాకృష్ణ, తిరుమాని బాపూజీ, వైస్ ఎంపిపి ఉంగరాల రమేష్ నాయుడు, కెనడి, బుల్లి మస్తాన్, పప్పుల రామారావు, కావలి నాని, బూసరపు జయప్రకాష్, గోరు. సత్తిబాబు, దొంగ మురళీకృష్ణ, జక్కరయ్య, అడిదల శ్యామల, సిరా కాంతమ్మ, జిల్లెల్ల దిలీప్, కొల్లా బత్తుల రవి కుమార్,నల్లిమిల్లి జోసెఫ్, వల్లభుని శేఖర్, యర్రంశెట్టి అంజి, శివాజి పాల్గొన్నారు.

# నవభారత వైతాళికుడు బిఆర్ అంబేద్కర్



**ప్రభాతవార్త–ఏలూరు :** విద్యార్థి దశనుంచే కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, ఏలూరు శాసన సభ్యులు ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాన్ (నాని) కొనియాడారు. డా.బిఆర్.అంబేద్కర్ 132వ జన్మదిన వేడుకల సందర్భంగా శుక్రవారం పాతబస్టాండ్ సెంటర్ లో ఉన్న భారతరత్న డా.బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి, ఎమ్మెల్యే ఆళ్ల నాని, నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణం కోసం డా. బిఆర్.అంబేద్కర్ నిరంతరం పరితపించారన్నారు. అంబేద్కర్ తాత్విక చింతనను నేటి యువత అలవర్చుకోవాలన్నారు. ఆచరణతోకూడిన విలువలను పాటించాలన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పునరంకితమై పనిచేస్తున్నారన్నారు. పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. జీవితం అందరికి ఆదర్శప్రాయమన్నారు. వారి ఆశయ సాధనలో నడవడమే మనమిచ్చే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. విద్యార్థి దశనుంచే కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కోనియాడారు. దళితులు ఆర్థికంగా ఎదగాలని వైఎస్ఆర్ బడుగు వికాసం వంటి మంచి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నామన్నారు. అంబేద్కర్ ఆశయ సిద్ధికోసం పునరంకితమవుతామని అన్నారు. ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ భారతరత్న అంబేద్కర్ ఆశయాల మేరకు సమ సమాజ స్థాపనే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నూకపెయ్యి సుధీర్ బాబు, కో–ఆప్షన్ మెంబర్లు ఎస్ఎంఆర్ పెదబాబు, మున్నుల జాన్ గురునాథ్, సాహిత్య అకాడమీ చైర్మన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి, ఎఎంసి చైర్మన్ నెరుసు చిరంజీవి, వైస్ చైర్మన్ కంచన రామకృష్ణ, కార్పోరేటర్లు పొలిమేర దాసు, మునగాల కేదారేశ్వరి నాని, విజయనిర్మల రమేష్, జయకర్, తేర ఆనంద్, తోటకూర కిషోర్, డింపుల్ జోజి, తుమరాడ శ్రవంతి, మధ్యాహ్నపు బలరాం, మాజీ ఎఎంసి చైర్మన్ మంచెం మైబాబు, ఎఎంసి డైరెక్టర్లు మేతర సురేష్, మట్టా రాజు, పలువురు కార్పోరేటర్లు, దళిత సంక్షేమ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు....



లింగపల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 14: లింగపాలెం మండలం రంగాపురం ములగలంపాడు సెంటర్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఇనుగంటిరాజేష్ బాబు. తొమ్మండ్రుమోహన్. రావు. బొల్లినపుల్లారావు. ముల్లగిరిసుమన్. సెక్రెటరీ ప్రసాద్. చిలుకబత్తుల నాగేశ్వరరావు అడ్వకేట్. నంబూరి వెంకటేశ్వరరావు. బంటు రాఘవులు. మాదాసివెంకటేశ్వరరావు. కాట్రు గంగారావు తాళ్లూరివెంకటేశ్వరరావు. కాట్రుబాబురావు. కాటూరు భీమయ్య. పిక్కప్పయ్య. గ్రామ పెద్దలు నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



కామవరపుకోట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త.: భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. తడికలపూడి బస్టాండ్ సెంటర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి, జెడ్పిటిసి కడిమి రమేష్ లు పూలమాలు వేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సిద్ధాంతాలకనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలన్నారు. కొత్తూరు బస్టాండ్ ఎదురుగా గల అంబేద్కర్ విగ్రహానికి సర్పంచ్ కర్రిపోతు అనూష భాగ్యరాజ్, కొండగూడెంలో పండు జగదీష్, డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ కే రవీంద్రల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో కామవరపుకోటలో భారీ ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా పలుచోట్ల అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహించారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కొత్తూరు బస్టాండ్ ఎదురుగా అంబేద్కర్ విగ్రహానికి చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి రామకృష్ణ ఆధ్వర్యంలో పూలమాలు వేసి నివాళు లర్పించారు. కామవరపుకోట చౌతన సెంటర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ మండల కార్యదర్శి టీవీఎస్ రాజు పూలమాలు వేసి నివాళులు అర్పించారు.

## ఘనంగా బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



దేవరపల్లి ఏప్రియల్ 14 (ప్రభాతవార్త): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు దేవరపల్లి మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు దేవరపల్లి స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేడుకల్లో గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు పాల్గొని బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎ%శీ%.పి.పి. కెవికె దుర్గారావు, జడ్పిటిసి పి. స్వర్ణలత, గ్రామ సర్పంచ్ కడిమి వీర కుమారి, దేవరపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ అనసూరి శ్రీనివాసరావు, అంబేద్కర్ కు నివాళులర్పించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## పెదనింద్రకొలనులో జగనన్న మా భవిష్యత్



నిడమర్రు, ఏప్రియల్ 14, ప్రభాతవార్త : నిడమర్రు మండలం పెదనింద్రకొలను గ్రామంలో జగనన్న మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ అసత్యారోపణలను తిప్పికొడుతూ వాస్తవాలను ప్రజలు తెలియజెప్పాల్సిన బాధ్యత గృహసారథులు, సచివాలయ కన్వీనర్లపై ఉందన్నారు. ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని సీఎం జగన్మోహన్‌రెడ్డి అమలు చేయడం వల్లే ప్రజల ముందుకు రాగలుగుతున్నామన్నారు. జగన్ పాలనలో లబ్ధి పొందిన ప్రతీ కుటుంబం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ప్రజలు మరోమారు వైసీపీకి పట్టం కట్టాలని కోరారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్



నిడమర్రు, ఏప్రియల్ 14, ప్రభాతవార్త : బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్. అంబేద్కర్ అని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్. అంబేద్కర్ జయంతిని శుక్రవారం నిడమర్రు మండలం పెదనింద్రకొలను గ్రామంలో నిర్వహించారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ సర్వసమానత్వం కోసం పాటుపడి దళితుల హక్కులకై కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన ఆశయాలకనుగుణంగా నడుచుకోవాలని కోరారు. వైసీపీ మండల అధ్యక్షుడు సంకు సత్యకుమార్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

కామవరపుకోట, ఏప్రిల్ -14, ప్రభాతవార్త : కామవరపుకోట మండలం తడికలపూడి బస్ స్టాండ్ సెంటర్ వద్ద జనసేన పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం కూలింగ్ మినరల్ వాటర్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు . ఈ చలివేంద్రాన్ని జనసేన పార్టీ చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ మేకా ఈశ్వరయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా మేకా ఈశ్వరయ్య మాట్లాడుతూ వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు గాను చలివేంద్రాలు ఎంతగానో దోహదపడతాయి అన్నారు. అనంతరం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని తడికలపూడిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కామవరపుకోట మండల జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ వలీ, మేరువ శివ, సింగవరపు హరీష్, మోటే పల్లి రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.




## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్



ఉండి. ఏప్రిల్14 ప్రభాతవార్త :బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ప్రముఖ పారిశ్రామికవేత్త ద్వారంపూడి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు .మండల పరిధిలోని ఎన్ఆర్పి అగ్రహారం లో ఉన్న బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ద్వారంపూడి నారాయణరెడ్డి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు .చిన్న పెద్ద తేడా లేకుండా అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ అందరి వాడని కొనియాడారు .అంబేద్కర్ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు .నేటి తరానికి అంబేద్కర్ ఒక రోల్ మోడల్ అని గుర్తు చేశారు .రాజ్యాంగ రచనలోఅంబేద్కర్ చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. అంబేద్కర్ను ఒక కులానికి ఒక మతానికి పరిమిత చేయటం తగదని హితవుపలికారు. భారత చరిత్రలో అంబేద్కర్ చరిత్ర చిరస్థాయిగా నిలిచిపోతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో బ్రహ్మానంద రెడ్డి ,వెంకటరెడ్డి ,గుప్త ,మత్తె రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు .

## బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ 132వ జయంతి వేడుకలు..

చింతలపూడి ప్రభాతవార్త ఏప్రిల్ 14 రాజ్యాంగ నిర్మాత, బహుముఖ ప్రజ్ఞాశాలి, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ గారి 132వ జయంతి సందర్భంగా బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు సింగం ప్రసాద్ ఆధ్వర్యంలో మహనీయులు, స్ఫూర్తి ప్రదాత డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిచారు ఈ కార్యక్రమంలో జిల్లా నియోజకవర్గ కన్వీనర్ ఎంజిలియా దిద్ల బిజెపి స్టేట్ కౌన్సిల్ నెంబర్ తోట నారాయణరావు మోహన్ రావు మణికుమార్ వరప్రసాద్ సౌండ్ సెక్రెటరీ బర్మా శశి రూరల్ అధ్యక్షులు శ్రీనివాస్ సెక్రటరీ రఘురాం మరియు బీజేపీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు అనంతరం స్వీట్స్ పంచి పెట్టినారు



## వృద్ధులకు అన్నదానం

కామవరపుకోట, ఏప్రిల్ -14, ప్రభాతవార్త శ్రీ వీరభద్ర హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో ఆసరా లేని వృద్ధులకు వికలాంగులకు వారి వద్దకే వెళ్లి భోజనం పంపిణీ చేస్తున్న కార్యక్రమం గత నాలుగేళ్లుగా కొనసాగిస్తున్న విషయం విధితమే. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 132వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం కామవరపుకోట శివారు పాతూరు గ్రామానికి చెందిన మాటూరి మురళి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మాటూరు మురళి మాట్లాడుతూ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని వృద్ధులకు వికలాంగులకు అన్నదానం నిర్వహించడం సంతృప్తికరంగా ఉందన్నారు హెల్పింగ్ హాండ్స్ సంస్థకు అంబేద్కర్ యువజన సంఘం తరఫున సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అన్నారు. వడ్లమూడి జగదీష్, అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు

## భగవద్గీత పోటిల్లో చిన్నారి చేతన ఫస్టు

భీమవరం ఏప్రిల్ 14 ప్రభాతవార్త :భీమవరం ఉద్దరాజు ఆనందరాజు ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 9,10 తేదీల్లో నిర్వహించిన జిల్లా స్థాయి భగవద్గీత శ్లోక పఠన పోటీలు సీనియర్స్, జూనియర్స్, సబ్ జూనియర్స్ అని మూడు విభాగాలుగా జరిగాయి. సబ్ జూనియర్స్ విభాగం లో 200మంది కి పైగా పోటీలో పాల్గొన్నారు. ఆ పోటీలలో భీమవరం లోని కొవ్వాడ కు చెందిన చిన్నారి బొలిశెట్టి చేతన ప్రథమ బహుమతి సాధించింది. ఈ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం గురువారం రాత్రి భీమవరం లోని ఆనంద ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ఉద్దరాజు కాశీ విశ్వనాధ రాజు గారు, దాయన చంద్రాజీ గారు, ముఖ్య అతిధిగా రాష్ట్రీయ సాంస్కృతిక విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ తిరుపతి కి చెందిన కుప్పా విశ్వనాధ శర్మ గారు విచ్చేసి వారి చేతుల మీదుగా విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలందరూ చిన్న వయస్సులోనే భగవద్గీత నేర్చుకోవాలన్నారు.



## మీడియా భవన నిర్మాణానికి విరాళాలు

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త** : రెవెన్యూ డివిజన్ కేంద్రం, మున్సిపాల్టీగా ఉన్న జంగారెడ్డిగూడెంలోని మీడియాకు స్థలం ఉన్నా, భవన నిర్మాణం జరగకపోవడంతో భవన నిర్మాణానికి శుక్రవారం పలువురు ముందుకొచ్చి విరాళాలు అందజేశారు. స్థానిక భగత్‌సింగ్ సేవా సంఘం నిర్వాహకులు చెరుకూరి శ్రీధర్ ఇంటి వద్ద జరిగిన మీడియా సమావేశంలో ముందుగా చెరుకూరి శ్రీధర్ తన వంతుగా మీడియా సంక్షేమానికి, భవన నిర్మాణానికి రూ50వేలు , ప్రముఖ వ్యాపారస్తులు నడిపల్లి సతీష్ రూ. 50వేలు అందజేశారు. చింతలపూడి నియోజకవర్గం నుంచి టీడీపీ ఆశావహులైన విద్యావేత్త బొమ్మాజీ అనిల్ తన వంతుగా రూ. 50వేలు, టీడీపీ నాయకుడు కొండ్రెడ్డి కిషోర్ రూ. 25వేలు ప్రకటించారు. సీనియర్ జర్నలిస్టు మనెల్లి గంగరాజు (ఎంజీఆర్) 100 సిమ్మెంట్ బస్తాలు, జనశక్తి పేపరు తరపున బొడ్డు వాసు రూ. 20వేలు అందజేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్టులు కేవీ. రమణరావు, కేఎస్. శంకరరావు, టీడీపీ నాయకుడు వెలిచేటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## భారతీయ జనతా పార్టీ బూత్ కమిటీ సమావేశం

అనకాపల్లి ఏప్రిల్ 14...తీయ జనతా పార్టీ బూత్ స్వశక్తికరన్ అభియాన్ లో భాగంగా శక్తి కేంద్రాల సమావేశం లింగపాలెం మండలం మఠం గూడెం గ్రామంలో శుక్రవారం లింగపాలెం మండల అధ్యక్షులు కుర్ర సుబ్రహ్మణ్యేశ్వర వరప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర సంఘటన మంత్రి శ్రీ మధుకర్ జి గారు విచ్చేశారు. మధుకర్ జీ మాట్లాడుతూ శక్తి కేంద్రాలు బూత్ కమిటీలు పై దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా జిల్లా అధ్యక్షులు సుధాకర్ కృష్ణ గారు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి గారు, విక్రమ్ కిషోర్ గారు ఎంజిలో దిద్లా గారు, కృష్ణ ప్రసాద్ గారు బొమ్మ రెడ్డి నాగచంద్రారెడ్డి రాయకుల చక్రధరరావు చిన్నం సతీష్ కుమార్ మరియు మండల కమిటీ లోని శక్తి కేంద్ర సభ్యులు పాల్గొన్నారు



## నిడదవోలులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి

నిడదవోలు ఏప్రిల్ 14 ప్రభాతవార్త : భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నిడదవోలు పట్టణ పరిసర గ్రామాలలో వివిధ రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు పట్టణమంతా పండుగ వాతావరణం సంతరించుకున్నది పట్టణంలోని అన్ని సెంటర్లలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద ఉదయం నుండి అన్ని వర్గాల ప్రజలు ఆయనకు నివాళులర్పించారు. ఎమ్మెల్యే జి శ్రీనివాస్ నాయుడు అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించారు. వైయస్సార్సీపీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ ఘనంగా నివాళులర్పించారు మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు ఆధ్వర్యంలో పట్టణంలో పలు సెంటర్లలో అంబేద్కర్ విగ్రహాల వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వర్లు పాల్గొన్నారు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ విగ్రహం వద్ద యుటిఎఫ్ కెవిపిఎస్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పించారు. కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు జిల్లాల రాంబాబు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. యోగ మిత్ర మండలి ఆధ్వర్యంలో యోగా గురువు సానిపు వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పించారు. ఎస్ వి డి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించిన అధ్యాపకులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కుందుల వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో పట్టణంలో పలు సెంటర్లలో అంబేద్కర్ విగ్రహాల వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. గాంధీ నగర్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన ఎల్ఎంసి డిప్యూటీ కలెక్టర్ మమ్మీ జై భారత్ ఎస్సి పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షులు పిల్లి డేవిడ్ కుమార్ పలువురు నాయకులు పాల్గొన్నారు కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షులు కారింకి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మహాజన సోషలిస్ట్ పార్టీ తూర్పుగోదావరి జిల్లా కో కన్వీనర్ చెట్టే రామకృష్ణ కుల నిర్మూలన పోరాట సమితి ఉమ్మడి జిల్లాల కార్యదర్శి గడ్డం రవీంద్రబాబు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి అర్పించారు. గౌడ సంఘ నాయకులు మారిశెట్టి వీర వెంకట సత్యనారాయణ ఘనంగా నివాళులు అర్పించారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొని ఘనంగా నివాళులర్పించిన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఏ కృష్ణ ప్రసాద్ అదనపు జూనియర్ సివిల్ పి శ్రీనివాస్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం రవికుమార్ పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు. బిజెపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు నీలం రామారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు



## జనసేన పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ కు ఘన నివాళి



దేవరపల్లి ఏప్రియల్ 14 (ప్రభాతవార్త): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శుక్రవారం గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు దొడ్డిగర్ల సువర్ణ రాజు ఆధ్వర్యంలో నియోజకవర్గం నాలుగు మండలాలలో ముప్పై చోట్ల అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి సుమారుగా '1000 'లడ్డూలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ దేవరపల్లి మండల అధ్యక్షులు కాట్నం గణేష్, త్యాజంపూడి జనసేన పార్టీ ఎంపీటీసీ వెంకటరత్నం, కృష్ణం పాలెం ప్రెసిడెంట్ నాయుడు దుర్గా ప్రసాద్, మాలే సతీష్, జాజి మొగ్గల శ్రీనివాస్, పోలుమాటి నాని, గౌతమ్ రాజు, నాగరాజు ,రమేష్ , మోహన్ ,మణి, వీర మహిళలు కవల సీతారత్నం,సాలాది వేణుమాధవ్, జన సైనికులు, తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేత్కర్



గోపాలపురం ఎప్రిల్ 14, (ప్రభాతవార్త) : భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ అందరి వాడని కొందరికే పరిమితం కాదని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. మండలంలో శుక్రవారం అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే తలారి వెంకట్రావు సుడిగాలి పర్యటన చేసి నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకల్లో ముఖ్య అతిధిలుగా పాల్గొన్నారు. ఇందులో భాగంగా గోపాలపురం గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద ఆయన భీమ్ రావ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మిటాయిలు పంపిణీ చేశారు. అనంతరం కొవ్వూరుపాడులో అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. దొండపూడిలో అంబెద్కర్ విగ్రహానికి నూతనంగా నిర్మించిన మందిరాన్ని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు.. దేశంలో అన్ని వర్గాల ప్రజల కోసం రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు అంబేత్కర్ అని చిరస్తాయిగా దేశప్రజల మదిలో నిలిచిపోతారని ఆయన పేర్కొన్నారు. అట్టడుగు వర్గాల ప్రజల జీవన స్థితిగతులను మార్చేందుకు రాజ్యాంగంలో కొన్ని ప్రత్యేక హక్కులను, రిజర్వేషన్లను, బడుగు బలహీన వర్గాల ప్రజల మదిలో దేవుడైయ్యాడని ఎమ్మెల్యే తలారి పేర్కొన్నారు. అంబెడ్కర్ చూపిన మార్గాలలో నడుచుకుంటూ ఆయన ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే వెంకట్రావు కోరారు. ఆయనతో పాటు ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, మండల వైసీపీ అధ్యక్షులు పోతిరెడ్డి నాగరాజు, సొసైటీ చైర్మన్ కూసం రామ్మోహన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఏస్కె ఖాదర్ వలి తదితతులు పాల్గొన్నారు.

## అందరి ఆశాజ్యోతి అంబేద్కర్ ...



ఉండి. ఏప్రిల్14. ప్రభాతవార్త : భారత రాజ్యాంగ నిర్మాత ,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఉండి నియోజకవర్గ ఇన్చార్జ్ పి.వి.ఎల్. నరసింహారాజు ,టిడిపి రాష్ట్ర కార్యదర్శి పోత్తూరి వెంకటేశ్వరరాజు ,జనసేన ఉండి నియోజకవర్గ ఇన్చార్జ్ జుత్తిగ నాగరాజు అన్నారు. మండల పరిధిలోని గ్రామ గ్రామాన వాడవాడల అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా కన్నులు పండుగ శుక్రవారం జరిగాయి .అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు ,వివిధ రాజకీయపక్ష నాయకులు ,ప్రజా సంఘాల నాయకులు ,వ్యాపారవేత్తలు, స్వచ్ఛంద సంస్థల నాయకులు ,పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు .జయంతి వేడుకలు పురస్కరించుకొని మిఠాయిలు, బిస్కెట్లు ,స్వీట్లు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా వివిధరాజకీయ పక్ష నాయకులు ,వెంకటేశ్వరరాజు, నరసింహరాజు, నాగరాజు మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడు అని గుర్తు చేశారు .అంబేద్కర్ కులానికి ,మతానికి చెందిన వాడు కాదని పేర్కొన్నారు .అంబేద్కర్ ఆసియా సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు కరీమేరక నాగరాజు ,కార్యదర్శి కిన్నెర వెంకన్న ,మాజీ మండల అధ్యక్షుడు జుత్తిగ శ్రీనివాస్ ,తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు కన్నెగంటి రూత్మాల,జనసేన నాయకులు ఎర్ర రవి ,వెంకటేశ్వరరావు ,వీర్లపల్లి విజయలక్ష్మి ,ప్రసాదు ,వీఆర్ఏ సంఘ నాయకులు పిల్లి సుబ్బారావు, గణేష్ ,వెంకటేశ్వరరావు ,వైసీపీ నాయకులు గుల్లుపల్లి అచ్చారావు, ఏడిద వెంకటేశ్వరరావు ,బొచ్చుఅచ్చారావు బడుగు బాలాజీ ,పాటూరి దొరబాబు ,రాయి సతీష్ ,కమతం సౌజన్య బెనర్జీ ,కరీం మేరక శివ నాగరాజు ,తదితరులు పాల్గొన్నారు .

## కనిపించే దేవుడు అంబేత్కర్

గోపాలపురం ఎప్రిల్ 14, (ప్రభాతవార్త) : దేశ ప్రజల అందరికి అవసరమైన అనుకూలమైన విధంగా బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచిస్తే అందులో దళిత వర్గాలకు ఆయన కనిపించే దేవుడైయ్యాడని గోపాలపురం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ మద్దిపాటి వెంకటరాజు అన్నారు. గోపాలపురం పెద్దగూడెంలోని అంబేద్కర్ జయంతి వేడుకల్లో భాగంగా వెంకట్రాజు విచ్చేసి ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అంబెత్కర్ బర్డే కేకును కట్ చేసి ఆనందంగా అందరికి పంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల చివరకు నెట్టివెయ్యబడ్డా అట్టడుగు జాతి అణగారిన వర్గాల ప్రజల కోసం ఎన్నో త్యాగాలు చేసి రాజ్యాంగాన్ని రచించి అగ్రవర్ణాలతో సహా వివిధ పదవుల్లో ఉంటు అనేక శిఖరాలు అధిరోహించే విధంగా రాజ్యాంగాన్ని రూపొందించి అంబేద్కర్ మహనీయులైయ్యారని కొనియాడారు. గ్రామ సర్పంచ్ నుంచి ప్రధాని, ఉపప్రధాని పదవుల వరకు ఆయన రచించిన రాజ్యాంగం ద్వారానే పదవులు చేపట్టారని చెప్పారు. తనలాంటి వారు ఎమ్మెల్యేగానో, ఎంపీగానో పోటీ చేస్తున్నారంటే ఆయన పెట్టిన బిక్షే అన్నారు. ఈ భూ ప్రపంచంలో భారతదేశ ప్రజలు జీవించున్నంత వరకు ప్రజల హృదయాల్లో అంబేత్కర్ నిలిచి ఉంటారని అన్నారు. ఆయన అడుగు జాడల్లో మనమందరం నడుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వెంకట్రాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జ్యేష్ఠ శ్రీధర్, చదలవాడ ప్రసాద్, మద్దిపాటి రమేష్, కూనపోమ్ ప్రసాద్, జ్యేష్ఠ శ్రీనివాసరావు, జామి సూర్యచంద్రం, దాసరి రవి తదితరులు పాల్గొన్నారు.



## జ్ఞాన నాయకుడు అంబేడ్కర్

పోడూరు, ఏప్రిల్ 14, ప్రభాత వార్త : పోడూరు మండలంలో వాడవాడలా అంబేడ్కర్ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పోడూరులో నూతన విగ్రహం ఆవిష్కరించారు. పోడూరు, కవిటం, జిన్నూరు, వేడంగి, మట్టపర్రు, జగన్నాథపురం, పండితవిల్లూరు తదితర గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు నాయకులు, ప్రజాప్రతినిధులు నివాళులు అర్పించి స్ఫూర్తిప్రదాత అని కొనియాడారు. పలుచోట్ల భారీ అన్నసమారాధన నిర్వహించారు.



## భారత రాజ్యాంగ నిర్మాత ఆశయాలు కొనసాగించాలి

ముసునూరు ఏప్రిల్14 ప్రభాతవార్త: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలని సిపిఐ ఎమ్ ఎల్ లిబరేషన్ మండల కార్యదర్శి వేముల బక్కయ్య అన్నారు. శుక్రవారం వలసపల్లి గ్రామంలో డా. బి.ఆర్ .అంబేద్కర్ జయంతి సందర్భంగా నివాళులర్పిస్తూ దళితులు సాగు భూములకు పట్టాలు మంజూరు చేయాలని, రాజ్యాంగాన్ని రక్షించుకోవాలన్నారు . డా. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు పోరాడాలని ,దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఆర్ఎస్ఎస్ బిజెపి ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ వైఫల్యం మూట కట్టుకుంటూ మత రాజకీయాల మాటున దేశ సంపదను ఆదానే, అంబానీలకు దోశ పెడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఆహార భద్రత సంక్షేమ పథకాలకు నిధులు కోత విధించి, పేదల వ్యతిరేక వైఖరిగా ప్రదర్శించింది. ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఫాసిస్ట్ పాలనకు జిహుజార్ అంటూ సాగిల పడుతున్నాడు. చట్టబద్ధంగా రావలసిన ప్రత్యేక హెూదా, విబజన హామీల అమలు పోలవరం నిధుల విషయంలో అక్రమ ఆస్తులు కేసులో నిండా మునిగిన జగన్ రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తున్నాడనీ విమర్శించారు .రహదారుల పైన సభలు, ర్యాలీలు నిర్వహించ రాదని జీవో నెంబర్ ఒకటి విడుదల చేసి ప్రజల హక్కులను కాల రాస్తున్నాడన్నారు. అగ్రకుల ఆదిపత్య పితృ స్వామి బావ జాలన్ని ప్రబోధించే మనోధర్మ శాస్త్రాన్ని రాజ్యాంగ స్థానంలో స్థాపిస్తే అంతకంటే భారతదేశానికి పెనుముప్పు ఉండదన్న అంబేద్కర్ హెచ్చరిక నిత్యం మనకు దిశ నిర్దేశం చేస్తుందన్నారు. ఈనెల 17వ తేదీన విజయవాడలో జరుగును మహా ధర్నా విజయవంతం చేయాలని కరపత్రాలు పంచుతూ పిలుపునిచ్చారు. అనంతరం ఆనంద దంత వైద్యశాల ధర్మాజీగూడెం వారి ఆధ్వర్యంలో చలివేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆముదాల చినబాబు, పల్లె పాము భవాని, బిలుగుది బాబురావు, జోజి, నాగభూషణం, ఆనంద్ మాస్టారు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు

కుక్కునూరు-ప్రభాతవార్త : అంబేద్కర్ 132జయంతి వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అసయంకోసం కృషి చేయాలని వారుకొరారు

## ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు



ద్వారకా తిరుమల ప్రభాతవార్త : మండలంలోని పలు గ్రామాల్లో ఎంతో అటహాసంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ముఖ్యంగా పంగిడిగూడెం గ్రామంలో నవభారత నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు తలారి వెంకట్రావు, ద్వారకాతిరుమల మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నేత బొండాడ వెంకన్న బాబు, జడ్పిటిసి చిగురుపల్లి సామ్యూల్, చెలికాని రాజబాబు,ప్రతాపనేని వాసు,గ్రామ సర్పంచ్ ప్రత్తిపాటి యోహాను, ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ సబ్ కలెక్టర్ సూర్య తేజ



నరసాపురం ఏప్రిల్ 14.ప్రభాతవార్త : శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132 జయంతిని పురస్కరించుకొని నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి సబ్ కలెక్టర్ ఎం సూర్య తేజ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరూ వాడని ఆయన బడుగు బలహీన అనగారిన వర్గాల వారికి ఆరాధ్య దైవము అన్నారు. పేదరికం నిర్మూలన రూపుమాపాలంటే ప్రతి ఒక్కరు ఉన్నత చదువులు చదువుకుని మంచి పౌరులుగా ఎదగాలన్నారు అత్యున్నతమైన భారత రాజ్యాంగమును రచించి భారత రాజ్యాంగ నిర్మాతగా పేరు పొందరన్నారు. పురుషులతో పాటు స్త్రీలు కూడా సమాన హక్కు కలిగి ఉండాలని పోరాడారని అన్నారు. ఆయన చిన్నతనంలోనే ఎన్నో అసమానతలు అవమానాలను పొద్ది ఉన్నత చదువులు చదువుకున్నారు అన్నారు ఆయన జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకుని నేటి యువత ఆదర్శప్రాయంగా నిలవాలని సబ్ కలెక్టర్ సూర్య తేజ సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ఏవో శ్రీ ఏడిద శ్రీను, డిప్యూటీ తాసిల్దార్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో నష్టపోయిన మామిడి రైతులకు పరిహారం చెల్లించాలి

నూజివీడు ఏప్రిల్ 14 ప్రభాతవార్త: అకాల వర్షాల వల్ల నష్టపోయిన మామిడి రైతులను ఆదుకోవాలి.ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారం చెల్లించాలనీ ఏపీ రైతుసంఘం నేతలు డిమాండ్ చేశారు. నూజివీడు ప్రాంతంలో సుమారు 70 వేల ఎకరాల్లో మామిడి తోటల ఉన్నాయి. ఇటీవల కాలంలో సంభవించిన అకాల వర్షాలు వల్ల మామిడి తోటలు పూర్తిగా దెబ్బతిన్నాయి .మామిడికాయలు రాలిపోయి ఎకరానికి నాలుగు టన్నులు నష్టపోయారు. దీంతో పాటు,పూత దశలో త్రిప్స్,కాయ దశలో తాటి మంగు,నల్ల మంగు తదితర చీడపీడలు వ్యాపించి మామిడిరైతులు కుదేలు అయ్యారు.ఎకరానికి రూ.50వేలు పైగానే నష్టపోయిన పరిస్థితి , నూజివీడు మండలం అన్నవరం, వెంకటాద్రిపురం, మిట్టగుడెం,లిలానగర్, దిగవల్లి, ముక్కోల్లుపాడు, సిధార్థనగర్, ఆగిరిపల్లి మండాల్లో రైతులు ఎక్కువగా నష్టపోయారు. ఉన్నకాయలను మార్కెట్ తీసుకు వెళ్ళితే నాణ్యత లేదని కొనకుండా తిరిగి పంపిచేయడంతో కూలీ,రవాణా ఖర్చులు కుడా రావటంతో లేదు. ఈ నేపథ్యంలో మామిడి రైతులను ఆదుకోవాలని కోరుతూ రైతుసంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్ష్ రాజేంద్రన్ ను కలసి వినతి పత్రం సమర్పించారు.నష్టపోయిన మామిడి తోటలను ఎన్యూమరేషన్ చేయాలని,జరిగిన నష్టాన్ని అంచినా వేసి రైతులకు పరిహారం ఇప్పించాలని ఆయనకు విన్నవించారు. అంతేకాకుండా నూజివీడు రెవిన్యూ డివిజన్ పరిధిలో ఉద్యాన డివిజనల్ ఆఫీసును నూజివీడులో ఏర్పాటు చేయాలని,మామిడి తోటలను వాతావరణ భీమా పథకంలో చేర్చి భీమా పరిహారం చెల్లించాలని రైతుసంఘం నేతలు డిమాండ్ చేశారు.

## అంబేత్కర్ కు నివాళులు అర్పించిన మంత్రి కారుమూరి



తణుకు – ప్రభాత వార్త :రాష్ట్ర పౌరసరఫరాల ,వినియోగదారుల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు తణుకు పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం తణుకు పట్టణంలోని ఎన్టీఆర్ పార్క్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు నివాళులు అర్పించారు. ఇరగవరం రోడ్డు, మూడో నెంబర్ స్కూలు వద్ద ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కోమరవరం గ్రామం వద్ద అంబేద్కర్ నూతన భవనంకు మంత్రి కారుమూరి ప్రారంభోత్సవం చేశారు. ముద్దాపురం గ్రామం లో కూడా నూతనంగా నిర్మించిన రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారు. తణుకు పట్టణంలోని 11వ వార్డు, మున్సిపల్ ఆఫీస్ ఆపోజిట్ రోడ్డు, శ్రీ కృష్ణుడు గుడి నుంచి 81వ రోజు జరుగు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గుబ్బల తమ్మయ్య మరియు పార్టీ నాయకులు,మంగెన సూర్య , చిట్టూరి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

**వెంకట్రాయపురం లో అంబేత్కర్ జయంతి .**

:భారతరత్నబిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు స్థానిక వెంకట్రాయపురం ప్రాథమిక పాఠశాలలో ప్రధానాపాధ్యాయులు పెద పాటి గోపాలకృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలోనిర్వహించబడ్డాయి.ఆయన ప్రసంగిస్తూ భారత రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ పాత్ర ఎనలేనిదని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన కృషి చేశారని అన్నారు. అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా విద్యార్థులు విద్యావంతులై ఉన్నత ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రుల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు.

ఉపాధ్యాయులు ముఖ్యంగా ప్రసంగించారు ముఖ్య అతిథిగా అమృత రావు పాల్గొని ప్రసంగించారు ఎల్లమెల్లి రమేష్,చదలవాడ బాబురావు , త్రిమూర్తులు ,వై శ్రీనివాసరావు , నాగేశ్వరరావు , తల్లిదండ్రులు ఇతరులు పాల్గొన్నారు.

**తణుకు...** ఆలిండియా పూలే అంబేద్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తణుకు సీఐ ముత్యాల సత్యనారాయణ, న్యాయవాది ఫౌండేషన్ వ్యవస్థాపకులు పొట్ల సురేష్, పాక చక్రవర్తి , ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీఐ ముత్యాల సత్యనారాయణ, సురేష్ మాట్లాడుతూ భారతదేశ ప్రజలందరికీ ఆదర్శ పురుషుడు నిరంతర పోరాట యోధుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. కార్యక్రమంలో మురాల షర్మిల,సతీష రవి , కిషోర్ కుమార్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు. తణుకు ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ టి ఎస్ ఎన్ మూర్తి అంబేత్కర్ చిత్ర పటానికి నివాళులు అర్పించారు .

**జనసేన ఆధ్వర్యంలో .....** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగం రూపకర్త భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తణుకు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్ర రావు మండపాక గ్రామంలో బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు . తేతలి గ్రామం ,తణుకు పట్టణంలోని మునిసిపల్ ఆఫీస్ వద్ద ,ఇరగవరం మండలం కంతేరు గ్రామంలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో తణుకు మండలం అధ్యక్షులు చిక్కాల వేణు, ఇరగవరం మండలం పార్టీ అధ్యక్షులు ఆకేటి కాశి ,తణుకు టౌన్ యూత్ అధ్యక్షులు తులసీరామ్, తణుకు టౌన్ ప్రధాన కార్యదర్శి పంతం నానాజీ, చిన్న రేల్లు రాయుడు, జవ్వాది ప్రసాదు, తణుకు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## బాక్సింగ్ లో మెరిసిన గొల్లపల్లి విద్యార్థిని



నూజివీడు ఏప్రిల్ 14 ప్రభాతవార్త: బాక్సింగ్ లో అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన విద్యార్థిని విజయ పరంపర ఇది. నూజివీడు మండలం గొల్లపల్లి లోని అన్నే రామ కృష్ణయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి దాసరి దీపిక. కిక్ బాక్సింగ్ లో మండల స్థాయి, నుంచి జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక మైన విజయాలు సాధించడం జరిగినది.2010 సంవత్సరం కోలకత్తా లో జరిగిన కిక్ బాక్సింగ్ జాతీయ స్థాయిలో 2వ స్థానం. 2010 విశాఖ పట్నం లో జరిగిన 17 వ ఓ పెన్ కిబాక్సింగ్ లో బంగారు పతకం.2010 జగిత్యాల లో జరిగిన కిక్ బాక్సింగ్ లో ప్రథమ స్థానం 2011 లో గన్నవరం లో జరిగిన కరాటే లో ప్రథమ స్థానం.2011 గుంటూరులో జరిగిన రాష్ట్ర పోటీల్లో మార్షల్ విభాగంలో ప్రథమ స్థానం2012 లో హైదరాబాద్ లో జరిగిన అండర్ 19 రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ లో ప్రథమ స్థానం సాధించి బంగారుపతకం సాధించినది 2013 జమ్ము కాశ్మీర్లో జరిగిన 57 వ జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ లో 3 వ స్థానం , విజయ నగరం లో జరిగిన 6వ ఆంధ్ర ప్రదేశ్ సీనియర్ బాక్సింగ్ చాంపియన్ షిప్ లో ద్వితీయస్థానం ఈ నెల 15 నుంచి 24 వరకు ఇంటర్నేషనల్ ట్రైనింగ్ క్యాంప్ పుణే లో జరుగునుమే 10 నుంచి 20వ తారీఖు వరకు నేపాల్ లో జరుగు చున్న ఇంటర్నేషనల్ కి క్ బాక్సింగ్ టోర్నమెంట్ లో పాల్గొంటుంది. ఈ రోజు ఆగిరిపల్లిలో హైస్కూల్ లో 132 వ అంబేద్కర్ జయంతి సంధర్భంగా సి ఐ చీటి నాగేంద్రరావు హైదరాబాద్ వారు 5, 000 రూ విరాళం దాసరి దీపిక కు అందించడం జరిగినది. జన బంధు స్వచ్ఛంద సంస్థ వారు, సన్మానం, మెమెంటో ఇవ్వటం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆగిరిపల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయుని పుష్పలత,సూరవరం హైస్కూల్ ప్రధానోఫాధ్యాయులు కో వెల ఆనంద్ గారు, జనబందు సేవా సంస్థ వారు, మరియు కోచ్ అంజిబాబు గారు మరియు గొల్లపల్లి హైస్కూల్ ఉపాధ్యాయులు నాగిరెడ్డి, . రవీంద్ర పాల్గొన్నారు.

## ఘనంగా అంబేత్కర్ జయంతి

.అత్తిలి – ప్రభాత వార్త :అత్తిలి మండలంలో డాక్టర్ బిఆర్ అంబేత్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు .అత్తిలి బస్టాండ్ వద్ద గల అంబేత్కర్ విగ్రహానికి ఏఎంసీ చైర్మన్ బుద్దరాతి భరణి ప్రసాద్ , అత్తిలి ఎంపిపి మక్కా సూర్యారావు వైసీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ , ఎస్సీ సెల్ అధ్యక్షుడు కోరుకొల్లు వెంకట్రావు , బిసి సెల్ అధ్యక్షుడు రంభ సూరిబాబు , మహిళా విభాగం అధ్యక్షురాలు కాకర్ల విశాలాక్షి , ఉప సర్పంచ్ మద్దాల శ్రీనివాస్ , ఈడూరు పద్మారావు , సబ్బితి రాజేష్ , పొనుకు వినయ్ బాబు , సర్పంచ్ గంటా విజేత నాగరాజు ,రాయుడు ధర్మారావు కాసాగాన అబ్బులు , తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు .

**స్కిన్నెర పురం ...** స్కిన్నెర పురం లో అంబేత్కర్ జయంతి సందర్భంగా ఎంపిటిసి కూరాకుల లక్ష్మి , దుర్గారావు , తమ్మబత్తుల సత్యన్నారాయణ తదితరులు పూలమాలలు వేశారు .మంచిలి లో వైసిపి నాయకులు వేంద్ర రాంపండు తదితరులు పూలమాలలు వేశారు .గుమ్మంపాడు లో వైసిపి నాయకుడు గొల్లపల్లి వివేకానంద అంబేత్కర్ కు నిలువెత్తు పూలమాలవేసి నివాళులు అర్పించారు

**కంచుమర్రు ....** గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. బాల బాలికలకు ఆటల పోటీలు నిర్వహించి, గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. భారీ అన్న సమారాధన కార్యక్రమం జరిపారు. గ్రామంలో ఉన్న స్కూలుకు, గ్రామ సచివాలయాలకు అంబేద్కర్ మెమొంటోలు అందచేశారు. జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ వెంకట కృష్ణంరాజు, వైయస్సార్ నాయకులు పెనుమత్స భాస్కర్ వెంకటపతి రాజు, మాజీ సర్పంచ్ తేలి. సుందర్రావు,తేలి శాంతి స్వరూప్, సూరిబాబు ,మధు,అబ్బాస్, సుధీర్, చలపతి, విజయ్, సత్యనారాయణ, పాల్గొన్నారు.



**టీడీపీ ఆధ్వర్యంలో అంబేత్కర్ జయంతి** ....రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 132వ జయంతి సందర్భంగా అత్తిలి పట్టణంలో , ఉరదాళ్లపాలెం గ్రామంలో విగ్రహానికి తణుకు మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు . ఉరదాళ్లపాలెం గ్రామంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఆరిమిల్లి రాధాకృష్ణ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అత్తిలి మండల పార్టీ అధ్యక్షులు ఆనాల ఆదినారాయణ, మండల పార్టీ సెక్రటరీ ఆల్తి సత్యనారాయణ, టౌన్ సెక్రటరీ పుతీనీడి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కేతా సత్యనారాయణ, మాజీ ఏఎంసీ చైర్మన్ దాసం బాబ్జి, నియోజకవర్గ తెలుగుయూవత ప్రధాన కార్యదర్శి కొరిపల్లి హరి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తేలి చిట్టిబాబు, మండల బీసీ సెల్ అధ్యక్షులు వర్రి శ్రీను, ఎస్ సి సెల్ నాయకులు కలిగితి దయానందమూర్తి, శివ, పాలూరు గ్రామ నాయకులు అల్లూరు ధనరాజు, కొమ్మర గ్రామ పార్టీ అధ్యక్షులు బాలకృష్ణ రాజు, ఉరదాళ్లపాలెం గ్రామ నాయకులు, నీతిపూడి శ్రీను, నీతిపూడి సత్యనారాయణ, నీతిపూడి పద్మారావు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.అత్తిలి **మండల పరిషత్ కార్యాలయంలో...** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఎంపీపీ మక్కా సూర్యారావు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ బుద్దారతి భరణి ప్రసాద్ , వైస్సార్సీపి మండల అధ్యక్షులు పైబోయిన సత్యనారాయణ ,ఎంపీడీఓ వివివియస్.రామారావు ,పంచాయతీ రాజ్, విస్తరణాధికారి ఎం.శ్రీనివాసరావు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది కె.శ్రీనివాస్ ,ఏ.రాజేంద్ర కుమార్, వైస్సార్సీపీ నాయకులుతదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం

.తణుకు – ప్రభాత వార్త :భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 132వ జయంతి సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ,కారుమంచి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ ముళ్ళపూడి హరిశ్చంద్ర ప్రసాద్ ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. యువకులు తమ రక్తాన్ని దానం చేయడం జరిగింది. కారుమంచి ఫౌండేషన్ వ్యవస్థాపకులు, రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ మేనేజర్ కారుమంచి యోహాన్ మాట్లాడుతూ మహనీయుడి జయంతి రోజున రక్తాన్ని దానం చేసిన ప్రతి ఒక్క రక్తదాతకు కృతజ్ఞతలు తెలిపారు. షేక్ మదీనా, కొడమంచిలి సాలెం, సి.హెచ్ మంజునాథ్,. వెంకట దుర్గాప్రసాద్, సత్యం నారాయణ, వెంకటేశ్వరరావు రక్తదాతలు తమ రక్తాన్ని దానం చేశారు. ఈ కార్యక్రమంలో జికె రాజు, దూలపల్లి విద్యాసాగర్, సువర్ణ రాజు, సచిన్, ముప్పిడి పెద్ద, ఉండ్రాజవరపు సతీష్, తదితరులు పాల్గొన్నారు.



## ముదినేపల్లి పోలీసుల ఆధ్వర్యంలో చలివేంద్రం

. ముదినేపల్లి మార్చి 14( ప్రభాతవార్త) ఏలూరు జిల్లా నూతన ఎస్పీకి బాధ్యతలు స్వీకరించిన మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు ముదినేపల్లి ఎస్సై షణ్ముఖ సాయి ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో శుక్రవారం చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ చలివేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు దూలం నాగేశ్వరావు విచ్చేసి తొలుత వాహనదారులకు బాటచారులకు ఎమ్మెల్యే చేతుల మజ్జిగ పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పుట్టినరోజు సందర్భంగా చలివేంద్రం ఏర్పాటు చేయటం ఎంత ఆనందదాయకమని అదేవిధంగా గత కొద్దిరోజులుగా ఉష్ణోగ్రత తీవ్రత అధికంగా ఉండటంతో వాహనదారులు, బాటచారులు మధ్యాహ్నం సమయంలో చాలా ఇబ్బందులు పడుతున్నారని వారిని వడదెబ్బ బారి నుండి చలివేంద్రం కొంత ఉపశమనం కల్పిస్తుందని ఇటువంటి మంచి కార్యక్రమం తలపెట్టినటువంటి ఎస్పీ మేరీ ప్రశాంతికి, ఎస్సై షణ్ముఖ సాయిని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, వైస్ ఎంపీపీ సునీత, పంచాయతీ సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ, నాయకులు రాచూరి రాధ, పోలీస్ అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## నిస్వార్థ నాయకుడు ప్రపంచ మేధావి అంబేద్కర్...



పెనుగొండ ఏప్రిల్ 14 ప్రభాతవార్త: స్థానిక ఎస్ వి కె పి అండ్ డాక్టర్ కె ఎస్ రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోఎన్ ఎస్ ఎస్ మరియు పొలిటిక్స్ విభాగం సంయుక్తంగా నిర్వహించిన 132వ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వై వి వి అప్పారావు మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచ మేధావి స్వాతంత్ర సమర యోధుడు, భారత దేశానికి మొదటి మినిస్టర్, నవభారత రత రాజ్యాంగ నిర్మాత, అణగారిన వర్గాల కృషి వలుడు, అస్పృశ్యతను రూపుమాపిన మనేయుడు అని ప్రశంసించారు. అంబేత్కర్ జీవితంలో ఎన్నో కష్టాలు నష్టాలు ఎదురైన ఆయన ఆశయ సాధనలో వెనుకంజ వేయలేదని , భారత దేశానికి చేసిన సేవలు మరువలేనివి ప్రశంసించారు. అలాంటి మహనీయుని స్మరించు కోవడం, నివాళి అర్పించడం అదృష్టమని కొనియాడారు. అనంతరం సీనియర్ ఇంగ్లీష్ అధ్యాపకులు పి వై కృపావారం మాట్లాడుతూ అంబేద్కర్ అణగారిన వర్గాల ఆనందాన్ని చూసి ఆనందించారని వ్యక్తిగత, ఈవితం అణగారిన వర్గాలకు త్యాగం చేసిన మహనీయుడనీ అందుకే అందరి హృదయాల్లో స్థిరస్తాయిగా నిలిచిపోతారని కొనియాడారు. నిస్వార్థ నాయకుడు ప్రపంచ మేధావి అని ఆయన ఆశయాలు ఆదర్శమని వ్యాఖ్యానించారు.అనంతరం అంబేత్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈకార్యక్రమంలో ఆఫీస్ సూపరింటెండెంట్ ఎస్. సూర్యనారాయణ, అర్. శ్రీనివాస్, ఎన్ ఎస్ ఎస్ అధికార్లు టి. దివాకర్, ఆర్ ఎస్ శ్రీనివాసు, పి మీరాయ్యా, బయోటెక్నాలజీ విభాగాధిపతి టి. రమేష్, జూవాలజీ విభాగాధపతి డాక్టర్ లక్ష్మి కాంతమ్మ, హిస్టరీ అధ్యాపకులు వెంకటేశ్వర రావు, తెలుగు అధ్యాపకులు కర్రి సురేష్, త్రినాథ్ రవికుమార్, నేమాని శ్రీనివాస్, చంద్రప్రసాద్ వెంకటేష్ , సాయిరాం, మహేష్, నాగబాబు, నాగమణి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## తరలి వెళ్లిన తెలుగు తమ్ముళ్లు



కామవరపుకోట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త : ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి గాను నూజివీడు పర్యటనకు విచ్చేస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సమావేశానికి గాను కామవరపుకోట మండలం నుండి అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు తరలి వెళ్లారు. తడికలపూడి గంగానమ్మ గుడి వద్ద నుండి చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి రామకృష్ణ ఆధ్వర్యంలో సుమారు 150 వాహనాలలో ర్యాలీగా నూజివీడు సభకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కిలారు సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### జనసేన ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



కామవరపుకోట, ఏప్రిల్ -14, ప్రభాతవార్త. : కామవరపుకోట మండలం తడికలపూడి బస్ స్టాండ్ సెంటర్ వద్ద జనసేన పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం కూలింగ్ మినరల్ వాటర్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు . ఈ చలివేంద్రాన్ని జనసేన పార్టీ చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ మేకా ఈశ్వరయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా మేకా ఈశ్వరయ్య మాట్లాడుతూ వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు గాను చలివేంద్రాలు ఎంతగానో దోహదపడతాయి అన్నారు.అనంతరం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని తడికలపూడిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కామవరపుకోట మండల జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ వలీ, మేరువ శివ, సింగవరపు హరీష్, మోటే పల్లి రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## కనిపించేదేవుడు డా. బి.ఆర్ అంబేద్కర్



టి.నర్సాపురం, ఏప్రిల్-14, ప్రభాతవార్త: దళితుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అంబేద్కర్ యువజన సంఘం టీ నర్సాపురం మండల నాయకులు దూబా విల్సన్ అన్నారు. శుక్రవారం చిన గురువాయిగూడెం గ్రామంలో ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహం వద్దఅంబేద్కర్ జయంతికార్య క్రమాన్ని ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా దళిత నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు దూబ విల్సన్ ప్రసంగిస్తూ రాజ్యాంగ రూపకల్పన ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీలకు అంబేద్కర్ అండగా నిలిచారని అన్నారు. రాజ్యాంగంలో ఆయన పొందుపరిచిన రిజర్వేషన్లు ఈరోజు అణగారిన వర్గాలకు పూలబాటగా మారాయి అన్నారు. ఆయన మన కోసం అనేక అవమానాలు భరించారని అన్నారు. అంబేద్కర్ మనకు అనేక విషయాలలో ఆదర్శప్రాయులని విద్య ద్వారానే గౌరవం పొందవచ్చునని నిరూపించినటువంటి ఏకైక వ్యక్తి అంబేద్కర్ అని తెలిపారు. కనిపించే దేవుడు అంబేద్కర్ మాత్రమేనని విల్సన్ అన్నారు. అదేవిధంగా మండలంలోని బొర్రంపాలెం, మక్కినవారి గూడెం తదితర గ్రామాలలో అంబేద్కర్ జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఉదయ రాజు పవన్ కుమార్ రాఘవేంద్ర కళ్యాణిమేడం బద్రి ప్రసాదు నాగబాబు రవి తదితరులు వందలా

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



వీరవాసరం, ప్రభాతవార్త, ఏప్రిల్ 14: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా జరిగాయి. ముందుగా నాయకులు అంబేద్కర్ విగ్రహాలకి, చిత్ర పటలకు పూలమాలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగ రచనకు అంబేద్కర్ పాటుపడిన విధానం, సమాజ స్థాపనకు రాజ్యాంగం ఏ విధంగా ఉపయోగపడుతుందనేది నాయకులు వివరించారు. అన్ని దేశాలకు మన రాజ్యాంగం ఆదర్శంగా నిలిచిందన్నారు. అంబేద్కర్ ఏ ఒక్క కులానికో మతానికో నాయకుడు కాదని అందరికీ ఆదర్శప్రాయుడు అని నాయకులు అన్నారు. ఆయా కార్యక్రమాల్లో గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు ప్రభుత్వ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఆశ ఫలించే... కలలు ఫలించిన శుభ తరుణం

పోడూరు, ఏప్రిల్ 14, ప్రభాత వార్త : వృత్తిలో చేరి భావిపౌరులను తయారు చేయాలని ఆశించి 1998లో ఉపాధ్యాయ అర్హతకు ప్రభుత్వం నిర్వహించిన రాత పరీక్షలో ఉత్తీర్ణులై ఇంటర్వ్యూలో అర్హతపొందినా కొన్ని సాంకేతిక కారణాలతో నిరుద్యోగులై అధికారం చేపట్టిన ప్రతీ ప్రభుత్వానికీ తమ సమస్యను వివరిస్తూ అనేక పోరాటాలు చేశారు.సుదీర్ఘ పోరాట ఫలితంగా డి యస్ సి1998 ఉపాధ్యాయ అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం మినిమం టైం స్కేల్ ప్రాతిపదికన ఉపాధ్యాయులుగా నియమిస్తూ ఈ నెల 12న ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులో జిల్లా విద్యాశాఖాధికారి నియామక పత్రాలను ఇవ్వడం జరిగింది.పోడూరు మండలంలో గురువారం 11మంది యం.టి.యస్.ఉపాధ్యాయులు గురువారం ఉదయం యం ఆర్ సి నందు మండల విద్యాశాఖాధికారి ఏ యస్ కే వి ప్రేమ జ్యోతి సమక్షంలో జాయినింగ్ ఆర్డర్ పొందిన అనంతరం ఆయాపాఠశాలలకు వెళ్ళి ఉపాధ్యాయ విధులలో చేరారు.ఈ సందర్భంగా యం.ఇ.ఓ మాట్లాడుతూ నూతనంగా విధులలో చేరిన ఉపాధ్యాయులు ప్రభుత్వ,విద్యాశాఖ అధికారులు సూచించే మార్గదర్శకాలను అనుసరిస్తూ,చక్కని బోధనాపటిమను అలవర్చుకుని విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన బోధన చేస్తూ ఉన్నత స్థాయికి చేరుకునేలా కృషి చేయాలని సూచిస్తూ,అభినందనలు తెలిపారు.ఆశలు ఫలించి ఉపాధ్యాయ విధులలో చేరిన నూతన ఉపాధ్యాయుల ముఖాలలో ఆనంద సంతోషాలు తాండవించాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘనాయకులు, ఉపాధ్యాయులు యం.ఆర్.సి సిబ్బంది పాల్గొన్నారు.

# ఆపద వస్తే కాపాడ్డానికి ముందుంటారు..



మార్చ్‌ఫాస్ట్.. డ్రిల్, యోగా అన్నింట్లోనూ ఆరితేరారు! ఆపద వస్తే కాపాడ్డానికి ముందుంటారు. ప్రాణాలమీదకు వస్తే సిపిఆర్ అందించి దేవుళ్ల అవుతారు. ఇవన్నీ విని వీళ్ల ఏ పోలీసులో అయ్యుంటారులే అనుకొంటే పొరపాటు. వీళ్లంతా ప్రభుత్వ ఆధ్వర్యంలో మొదటిసారి సెక్యూరిటీ గార్డ్ శిక్షణ తీసుకుంటున్న 32 మంది మహిళలు.

ఇద్దరు చంటిపిల్లలు మామగారికి పక్షవాతం. భర్త లైన్‌మెన్. ఇల్లు, ఆసుపత్రి ఖర్చులు. కుటుంబమంతా ఒకరి జీతంమీదే ఆధారపడాలి. తనకేమో బిటెక్ మధ్యలోనే ఆగిపోయింది. దీంతో ఎవరూ ఉద్యోగం ఇవ్వలేదు. ప్రవళిక పరిస్థితి ఇది. మల్లేశ్వరిది ఇంకో కథ! భర్త కిడ్నీ సమస్యలతో చనిపోయాడు. అతనికి సేవలు చేసి, ఆమె ఆరోగ్యమూ క్షీణించింది. అత్తింటివాళ్లు ఆదరించలేదు. దీంతో పుట్టింటికి చేరింది. ఇంటర్ కూడా పూర్తికాలేదు. కానీ ఎంత కష్టమైనా ఎవరి పైనా ఆధారపడొద్దన్నది ఆమె లక్ష్యం! అక్కడున్న 32 మంది అమ్మాయిలవీ ఇలాంటి కథలే.

**పెళ్లైన వారికీ...** పెద్ద చదువులు చదివిన వాళ్లకే అవకాశాలు అంతంత మాత్రం. మరి చదువు పూర్తిచేయని వాళ్ల పరిస్థితేంటి? ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలవారికి అవకాశాలు తక్కువ. ఇలాంటివారికి చేయూతనివ్వడానికి కేంద్రం దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ గ్రామీణ కౌసల్య యోజన పథకం కింద శిక్షణ అందిస్తోంది. ఈ ఏడాది పైలట్ ప్రాజెక్టు కింద మహిళలకూ సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ విభాగంలో శిక్షణ ఇవ్వాలనుకుంది. తెలంగాణలో పైలట్ ప్రాజెక్టు కింద మెదక్, సిద్ధిపేట, సంగారెడ్డి జిల్లాల వారికి అవకాశం కల్పించారు. అలా సంగారెడ్డిలోని దుర్గాబాయి మహిళా శిశువికాస కేంద్రంలో ఈ జనవరి నుంచి శిక్షణ ప్రారంభమైంది 32 మంది మహిళలు ఇందులో చేరారు. వారిలో 14 మంది వివాహితులు.

**ఈపిఎఫ్ ఇస్తారు...** 'శిక్షణలో భాగంగా మార్చ్‌ఫాస్ట్, డ్రిల్, వ్యాయామాలుంటాయి. గ్రామీణ యువతులు. పోషకాహార లోపంతో త్వరగా అలసిపోయేవారు. సెక్యూరిటీ విభాగమంటే దృఢంగా ఉండాలిగా! అందుకే పోషకాహారాన్ని అందిస్తున్నాం. కొందరికి చిన్న పిల్లలున్నారు. వాళ్లని విడిచి ఉండలేకపోతోంటే వెంట తెచ్చుకునే వీలు కల్పించాం. వాళ్లు మానసికంగా నిబ్బరంగా ఉండటమూ ప్రధానమే. అందుకే యోగానీ నేర్పిస్తున్నాం. ఇప్పటికే రెండు నెలల శిక్షణ పూర్తైంది. ఉదయం 9.30 నుంచి సాయంత్రం 5.30 వరకు శిక్షణ ఉంటుంది. వారాంతాల్లో ఇంటికి వెళ్లే అవకాశం కల్పించాం. ఉద్యోగం తప్పక చేయాలన్న నిబంధన ముందే పెట్టాం. నగరం చుట్టుపక్కల ఊళ్లలో ఎక్కడ పనిచేయగలరన్నదీ వాళ్లనే ఎంచుకోమన్నాం. రూ.10-12వేల జీతంతోపాటు ఈపిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలూ ఉంటాయి. అని చెబుతున్నారు మహిళా శిశు వికాస కేంద్రం మేనేజర్ సుగుణ. ఈ 32 మందిదీ ఒకే లక్ష్యం! తమ కాళ్లపై తాము నిలవాలని! ఈ శిక్షణతో మిగతావాళ్లకు స్ఫూర్తిగా నిలవాలని. ఆల్ దబెస్ట్ చెబుదామా మరి!

**ఆపదొస్తే ముందుంటారు....** ఇంటర్ పాసై 18-35 వయసులోపు వారిని, పేద కుటుంబాల మహిళలను ఈ శిక్షణకు ఎంపిక చేశారు. మూణ్నెళ్ల నివాసం, ఆహారం, యూనిఫాం వంటి వసతులన్నీ కల్పించి, వివిధ అంశాల్లో శిక్షణ ఇస్తారు. సెక్యూరిటీ గార్డు సూపర్ వైజర్ బాధ్యతలు, ఆపదవేళ స్పందించేలా, అగ్ని ప్రమాదాలు వంటివి జరిగినప్పుడు పరిస్థితిని అదుపు చేయడం, ప్రజల్ని రక్షించడం, ఎవరైనా అనారోగ్యం పాలైతే ఫస్ట్ ఎయిడ్ చేయడం, సిపిఆర్ వంటివి నేర్పిస్తున్నారు. తొక్కిసలాటలు, యాక్సిడెంట్ల సమయంలో స్పందించడం వంటివాటితోపాటు సాఫ్ట్‌స్కిల్స్‌నీ నేర్పిస్తున్నారు. ❑

# ఈ కాలంలో తక్షణ శక్తినిస్తుంది !



మండే ఎండల్లో ఓ గ్లాసు చల్లని చెరకు రసం తాగితే హాయిగా అనిపిస్తుంది. క్షణాల్లో శరీరం ఉత్తేజిత మవుతుంది. ఇందులోని చక్కెరలు, పోషక ఖనిజాలే అందుకు కారణం. చెరకు రసం వల్ల కలిగే ఇతర ప్రయోజనాలు.

- చెరకులో పిండి పదార్థాలు, మాంసకృత్తులతోపాటు పొటాషియం, జింక్ ఫాస్ఫరస్, క్యాల్షియం, ఐరన్ లాంటి ఖనిజాలుంటాయి. విటమిన్-ఎ, బి,సి కూడా ఎక్కువే.
- ఇది అలసట, నిస్సత్తువను తగ్గించి తక్షణ శక్తిని అందిస్తుంది. శరీరాన్ని రీహైడ్రేట్ చేస్తుంది.
- దీనిలోని ఖనిజాలు దంతాలు, ఎముకలకు బలాన్నిస్తాయి.
- మలబద్ధకాన్ని పారదోలుతుంది.
- క్రమం తప్పకుండా తాగితే రోగనిరోధకత పెరుగుతుంది.
- దీంట్లోని ఫ్లేవనాయిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర ఫెనోలిక్ సమ్మేళనాలు వృద్ధాప్య ఛాయలు రాకుండా అడ్డుకుంటాయి.
- పీచు సమృద్ధిగా ఉంటుంది. దీన్ని తాగిన వెంటనే పొట్ట నిండిన భావన కలిగి ఆకలి వేయదు. బరువు తగ్గాలనుకునే వారికి చక్కని ఎంపిక. కొలెస్ట్రాల్ స్థాయులను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది.
- నోటి దుర్వాసనను తగ్గించి దంతసమస్యలను నిర్మూలిస్తుంది.
- శరీరంలో ప్రొటీన్ స్థాయులను పెంచుతుంది. అలాగే మూంత్రపిండాల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.
- కామెర్లు వచ్చినవారికి ఈ రసం మేలు చేస్తుందంటారు కాలేయం పనితీరును మెరుగుపరచి అనారోగ్యానికి కారణమైన పదార్థాలను బయటకు పంపుతుంది. ❑

చెలి చిట్కా

బత్తాయిలు, నిమ్మకాయల్ని పదినిమిషాలు వేడినీటిలో ఉంచితే రసం ఎక్కువగా వస్తుంది



# ఆధునిక పైథానీ డిజైన్స్

మరాఠీ పెళ్లిళ్లలో సంప్రదాయంగా మెరిసిపోయే పైథానీ ఉత్తరదక్షిణాలు తేడాలేకుండా ఆ సేతు హిమాచలం సందడి చేస్తోంది. చీరలతో పాటూ ఆధునిక దుస్తుల డిజైన్లపైనా అందంగా అమరిపోతోంది. చీరలూ, దుపట్టాలూ, బ్లవుజులూ, పిల్లల పట్టు పరికిణీలూ.. ఇలా ఒకటేమిటి అన్నీ ఆకట్టుకుంటాన్నాయి. ముదురు రంగు వస్త్రాలపై జిగేల్‌మనే మెరుపులతో ఆకట్టుకునే ఈ నేత పనితనంలో చిలుకలూ, నెమళ్లూ, పూలతలదే హంగు అంతా బాగున్నాయి కదూ!









# ఆరోగ్య భాగ్యం

# ల్యూకేమియా-2



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

**కారణాలు**: సరైన కారణాలు తెలియవు. కొన్ని రకాల వైరస్ ఇన్ఫెక్షన్స్, రేడియేషన్, బెంజీన్, ఎరువుల మందులు, రసాయనాలు డ్రగ్స్, క్లైయిన్ ఫెల్టర్ సిండ్రోమ్, న్యూరోఫైబ్రోమాటోసిస్, బ్లూమ్ సింద్రోమ్ డౌన్స్, సింద్రోమ్ వంటి జన్యు పరమైన వ్యాధులున్న పిల్లలు, వారసత్వం, మంగో జాతి పిల్లల్లో, ఆటోఇమ్యూన్ వ్యాధులు, ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ చేసుకున్న తర్వాత కూడా ల్యూకేమియా కారణాలుగా చెప్పవచ్చు.

**వ్యాధి లక్షణాలు :** మొదట్లో సాధారణ లక్షణాలే కన్పిస్తాయి. తరుచు బాక్టీరియల్, వైరస్ ఇన్ఫెక్షన్స్, అంటువ్యాధులు రావడం, తరుచు నోటిపూత, చలి, జ్వరం, అలసట, బలహీనత, కిడ్నీ కాలేయం లేదా స్లీన్ వాపు, గజ్జిలో, మెడలోని లింఫ్ గ్రంధుల వాపు, తేలికగా రక్తస్రావం లేదా గాయాలు కావడం, తరు ముక్కు నుండి రక్త స్రావం, చర్మంపై చిన్న చిన్న ఎరుపు మచ్చలు (పెటికె), రాత్రిళ్ళు అధిక చెమటలు, ఎముకల నొప్పులు, పిల్లలు రక్తహీనతతో పాలిపోయి, వీక్‌గా ఉంటారు. కడుపు నొప్పి, ఆకలి లేకపోవడం, ఛాతీనొప్పి, ఆయాసం, దగ్గు, జలుబు, తలనొప్పి, చూపు తగ్గడం, ఫిట్స్, శరీరం వాపులు, రాషెస్, వాంతులు, చిగుళ్ళ వాపు వంటి వ్యాధి లక్షణాలుంటాయి.

**రిస్క్:** రేడియేషన్‌కి గురైన పిల్లలు, జెనిటిక్ వ్యాధులున్న వారు, వంశంలో ఎవరికూనా ఉన్నా, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న, సిగరెట్స్ త్రాగే పేరంట్స్ ఉన్న పిల్లల్లో రిస్క్ ఎక్కువ.

**కాంప్లికేషన్స్ :** గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీ వ్యాధిదారులు, ఎమోషనల్ ప్రాబ్లమ్స్, రక్తస్రావాలు, కేన్సర్స్, క్రానిక్ ల్యూకేమియా, కాటరాక్ట్, చెవుడు, ఎముకలు బోలువారడం (ఆస్టియోఫోరోసిస్), మాటలు సరిగా రాకపోవడం, ఎదుగుదల లోపాలు, ఇన్ఫెక్షన్స్ తరుచుగా, తీవ్రంగా రావడం, వంధ్యత్వం, మరణం వంటి అనేక కాంప్లికేషన్స్ ఏర్పడతాయి.

**వ్యాధి నిర్ధారణ:** బోన్‌మారో, లింఫ్‌నోడ్ ఆస్పిరేషన్ బయాప్సీ లంబార్ పంచ్చర్, ఎక్స్‌రే, జెనిటిక్ పరీక్షలు, రక్త పరీక్షలు, సిటిఎమ్‌ఆర్‌ఐ, స్కానింగ్ ద్వారా వ్యాధినిర్ధారణ చేయవచ్చు.

**జాగ్రత్తలు-చికిత్స :** ల్యూకేమియా రకం, వ్యాధి తీవ్రతవ్యాప్తి రోగి వయస్సు, మెడికల్ హిస్టరీ, ఇతర సమస్యల్ని బట్టి రోగి ప్రతిస్పందనను బట్టి చికిత్స చేయాల్సి ఉంటుంది. విశ్రాంతితోపాటు తగిన ఎక్సర్‌సైజ్‌లు చేయించాలి. రోగ నిరోధక శక్తిని పెంపొందించేలా సులభంగా జీర్ణవయ్యే పోషకాహారం కొద్ది కొద్దిగా ఇవ్వాల్సి ఉంటుంది. ఎమోషనల్ సపోర్ట్ ఇవ్వాలి. ఇమ్యూనో థెరపీ, టార్గెటెడ్ థిరపీ, మెడికల్ హిస్టరీ, ఫ్యామిలీ హిస్టరీని బట్టి ఇవ్వాల్సి ఉంటుంది. అబ్‌నార్మల్ తెల్లరక్తకణాలు ఉత్పత్తి కాకుండా చూడాలి. రేడియేషన్ థిరపీ, కీమో థిరపీ, బయో లాజికల్ థిరపీ స్టెమ్‌సెల్ ట్రాన్స్‌ప్లాంట్, బ్లడ్ ట్రాన్స్ ఫ్యూజిన్, ఆంటిబయటిక్స్, కేన్సర్ మందుల్ని డాక్టర్ల పర్యవేక్షణలో వాడాల్సి ఉం టుంది. వీటివల్ల జుట్టు రాలడం, వికారం, వాంతులు, చర్మ సమస్యలు, పోషణలోపం వంటి అనేక సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయి. ఆరంభ దశలో ల్యూకేమియా వ్యాధిని గుర్తించడం కష్టం. తగిన జాగ్రత్తలు, చికిత్స ద్వారా కాంప్లికేషన్స్ లేకుండా, వ్యాధి లక్షణాల్ని బట్టి జీవితకాలాన్ని కొంతవరకు పొడి గించవచ్చు. వ్యాధి ఇతర అవయవాలకి వ్యాప్తి చెంద కుండా (సెకండరీస్) కొంత వరకు ఆరికట్టవచ్చు.

**హోమియో చికిత్స:** ఆర్స్ ఆల్బ్ : 6-30. తరచు జలుబు, దగ్గు, ఆయాసం వల్ల నీరసం, ఆందోళన, అస్థిమితంగా, పల్చటి పిల్లలకిది ఇవ్వదగ్గ మందు. అర్ధరాత్రి తర్వాత ఎముకల్లో కోయుచున్నట్లు, పొడుచున్నట్లు బాధలు, అధిక చెమటలు, వాంతులు ఉంటాయి.

**ఎఖినేషియా క్యూ:** రక్త దోషంతో వచ్చే బాధలకిది ప్రధానాషధం. ఇన్ఫెక్షన్స్, చర్మంపై ఎర్రటి మచ్చలు, పుండ్లు రావడం, ముక్కు, చిగుళ్ళ వాపు, రక్తం కారడం నిస్రాణ ఉంటుంది.

**కార్బోవెజ్ :** ఆకలి తగ్గి పొట్ట ఉబ్బరం, తలనొప్పి, నిస్రాల రక్తహీనత, విరేచనాలు, లివర్, స్లీన్ వాపు ఉంటుంది.

**లేకసిస్ :** తలనొప్పి చిరాకు, గొంతులో నొప్పి, ముక్కు గొంతు, చర్మం నుండి రక్త స్రావాలు, చలి, జ్వరం, నోటి పొక్కులు, పూత, ఎముకల వాపు, బాధలుంటాయి. ఇవేగాక నేట్రంఫాస్, సైలీషియా, తూజీ, కాల్కేరియా అయోడ్, హైడ్రాస్టిన్, ఆర్నికా, ఎపిస్ మందుల్ని లక్షణానుసారం డాక్టర్ల పర్యవేక్షణలో వాడితే కొంత వరకు సత్ఫలితాల్ని పొందవచ్చు. ❑



# క్యారట్లతో పాలిమర్లు !





క్యారట్ ఉండే కెరోటినాయిడ్స్ అనే పదార్థంవల్ల వాటికి ఎరుపు, నారింజ, పసుపు.. మొదలైన రంగులు వస్తాయి. ఇవే విటమిన్-ఎగా మారి కంటిని అతినీల లోహిత కిరణాల నుంచి రక్షిస్తాయి. క్యారట్లతో మరో వస్తాయి. ఇవే విటమిన్-ఎగా మారి కంటిని అతినీల లోహిత కిరణాల నుంచి రక్షిస్తాయి. క్యారట్లతో మరో ప్రయోజనమూ ఉందంటున్నా శాస్త్రవేత్తలు. వాటిలోని బీటా-కెరోటిన్ లాంటి కెరోటినాయిడ్స్ అణు నిర్మాణం కొన్ని రకాల పాలిమర్లను పోలి ఉందని ఓ పరిశోధనలో కనుగొన్నారు. బీటా-కెరోటిన్ లాంటి కెరోటినాయిడ్స్ అను నిర్మాణం కొన్ని రకాల పాలిమర్లను పోలి ఉందని ఓ పరిశోధనలో కనుగొన్నారు. బీటా-కెరోటిన్ నుంచి సేకరించిన ఓ పదార్థంతో బయోడిగ్రేడబులో పాలిమర్‌ని అభివృద్ధి చేసినట్లు చెబుతోందా శాస్త్రవేత్తల బృందం. దీనికి సంబంధించిన పరిశోధక వ్యాసం అమెరికన్ కెమికల్ సొసైటీ. జర్నల్‌లో ప్రచురించారు. సహజ. బయోడిగ్రేడబుల్ పదార్థాల నుంచి ఉత్పత్తిచేసిన పాలిమర్స్‌కు ఆహార పానీయాలూ, ఔషదాలు, కాస్మటిక్స్, ఎలక్ట్రిక్, వస్త్ర పరిశ్రమల్లో గిరాకీ ఉంది. విద్యుత్ వాహక లక్షణం ఉండటంవల్ల ఇండిగో, వెనిలిన్, మెలనిన్‌ల నుంచి తయారుచేసిన బయో పాలిమర్స్‌ను ఇప్పటికే ఉపయోగిస్తున్నారు. కెరోటినాయిడ్స్ కూడా ఆ కోవకే చెందుతాయంటోందా పరిశోధక బృందం. అతినీల లోహిత కిరణాలూ, కొన్ని రసాయనాలతో ఈ పాలిమర్స్‌లోని అణువుల్ని సులభంగా విడగొట్టొచ్చనీ, ఇవి వేగంగా ప్రకృతిలో కలిసిపోతాయనీ నిర్ధరించారు. ❑

# శ్రీహరి నామమే మధురం !



శ్రీ మహా విష్ణువును ఆరాధించిన వారు గొప్ప విష్ణు భక్తులు ప్రతి నిత్యం శ్రీహరి నామం జపిస్తూ రాక్షస మాయ నుండి కాపాడబడినవాడు ప్రహ్లాదుడు తన చిన్న తనం నుండే తల్లి గర్భం నుండే శ్రీహరి నామం యొక్క విశిష్టత గ్రహించాడు. తన తండ్రి హిరణ్యకశివుడు దుష్ట భావాలు కలవాడు. కొడుకు తన నామంగాక శ్రీహరి నామం పదేపదే పలకడంతో ఆగ్రహం వ్యక్తం చేసాడు ప్రహ్లాదుడు తన స్వంత కుమారుడే అయినప్పటికీ, తన శత్రువు శ్రీహరి నామం పదే పదే జపిస్తున్నాడు అన్న కారణంగా హిరణ్యక శివుడు తన స్వంత కుమారుడు అయినప్పటికీ ప్రహ్లాదుడికి మరణదండన విధించడానికి సిద్ధం అయ్యాడు విఫలం అయ్యాడు. శ్రీహరి నామం ముందు ఏ దుష్ట శక్తి పని చేయలేదని నిరూపించాడు. అందుకే శ్రీహరినామం అంతటి మధురం అయ్యింది అపురూపం అయింది. కౌరవులు నీతి తప్పిన తరుణంలో శ్రీకృష్ణుడి రూపంలో వచ్చి పాండవులను కాపాడింది సాక్షాత్తు శ్రీ మహా విష్ణువే అని చెప్పాలి. ఎందరినో కాపాడిన కలియుగ దైవం శ్రీ మహావిష్ణువు ప్రస్తుతం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి రూపంలో తిరుమలలో వెలసిన నిజ రూప దర్శనం అందుకు నిదర్శనం అట్టి మహా విష్ణువుని భక్తితో ప్రార్థిద్దాం. శ్రీహరి నామం ఎంతో మధురం విష్ణువు ఆపదలోనున్న ఏనుగును మొసలి బారి నుండి కాపాడాడు సకల జీవ కోటికి శ్రీ మహా విష్ణువు ఒక్కడే దైవం దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసం దశావతారాలు ఎత్తిన శ్రీ మహావిష్ణువు అందరికీ కొండంత ఇలవేలుపు. అదేవిధంగా విష్ణు సహస్ర నామం చదివిన వారికి సకల కోరికలు నెరవేరగలవు. ఎక్కడ శ్రీహరి నామం వినిపిస్తుందో అక్కడ సకల సౌభాగ్యాలు వెల్లి విరుస్తాయి.



**- ఎల్ ప్రఫుల్ల చంద్ర**

ఆధ్యాత్మికం

# వేసవిలో సహజంగా ..

ఈ కాలం వేడిగాలులు, హానికర రవి కిరణాలు చర్మ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. ట్యాన్, దద్దుర్లు, నిర్జీవంగా తయారవడం వంటివన్నీ వీటి పరిణామాలే! పరిరక్షణ కోసం రసాయనాలతో కూడిన క్రీముల వాడకం ఇంకాస్త చేటు చేయొచ్చు. సహజంగా కాపాడేద్దామా?

- రెండు స్పూన్ల ఓట్స్‌కి తగినన్ని పాలు కలిపి పేస్ట్‌లా చేయాలి. దానికి చెంచా చొప్పున టొమాటో, నారింజ గుజ్జు కలిపి పేస్ట్‌లా చేయాలి. శుభ్రం చేసుకున్న ముఖానికి, మెడకీ పట్టించి ఆరనివ్వాలి. తర్వాత చేతుల్ని కొద్దికొద్దిగా తడిచేసుకుంటూ కడిగేయాలి. టొమాటో, నారింజ ట్యాన్‌ని పోగొడితే, పాలు నిగారింపు తెచ్చిపెడతాయి.
- 2 లేదా 3 స్పూన్ల ముల్తానీ మట్టికి చిటికెడు సేంద్రియ పసుపు, తగినన్ని గులాబీనీళ్లు కలిపి చిక్కని పేస్ట్‌లా తయారు చేసుకోవాలి. దీన్ని ముఖానికి రాసి ఆరాక కడిగేయాలి. ముల్తానీ మట్టి చర్మ రంధ్రాల్లో పేరుకున్న మురికి, జిడ్డు తొలగించి ముఖాన్ని తేటగా మారుస్తుంది. పసుపు ట్యాన్‌ని
- నిగనిగలాడే చర్మం కావాలా? బాగా పండిన బొప్పాయి ముక్క తీసుకొని మెత్తగా మెదపాలి. ఆ గుజ్జును ముఖానికి పట్టించి, ఆరనిచ్చి కడిగితే సరి. దీనిలోని ఎంజైమ్‌లు మృతకణాలను తొలగించి, చర్మాన్ని మృదువుగా మారుస్తాయి.



# కెకెఆర్‌పై చెలరేగి దుమ్మురేపిన ఆరెంజ్ ఆర్మీ



## నైట్‌రైడర్స్‌పై 23 పరుగుల తేడాతో సన్‌రైజర్స్ గెలుపు

**కోల్‌కత్తా:** ఐపిఎల్ 2023లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జూలు విదిల్చింది. 19వ మ్యాచ్‌గా ఈడెన్‌గార్డెన్స్‌లో జరిగిన హోరాహోరీ మ్యాచ్‌లో కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌ను సొంతగడ్డపైనే చిత్తుచేసింది. మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌చేసిన ఆరెంజ్ ఆర్మీ హ్యారీబ్రూక్ 55 బొంతుల్లో 100 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. 12 ఫోర్లు, మూడు సిక్స్‌లతో అజేయ సెంచరీ బాదడంతో నాలుగు వికెట్ల నష్టానికి ఆరెంజ్ ఆర్మీ 228పరుగులుచేసింది. అనంతరం లక్ష్యఛేదనలో కోల్‌కత్తా టీమ్ చివరికి ఏడు వికెట్ల నష్టానికి 205 పరుగులకే పరిమితం అయింది. 23 పరుగుల తేడాతో మార్‌క్రమ్‌జట్టు గెలిచింది. సీజన్‌లో నాలుగోమ్యాచ్ ఆడిన హైదరాబాద్‌కు రెండో విజయం కాగా కోల్‌కత్తాకు ఇది రెండో ఓటమి. మ్యాచ్‌లో హ్యారీబ్రూక్ సెంచరీ బాదడంతో టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌చేసిన సన్‌రైజర్స్ టీమ్ నాలుగు వికెట్లనష్టానికి 228 పరుగులుచేసింది. హ్యారీబ్రూక్‌కు తోడుగా కెప్టెన్ ఆడెన్ మార్‌క్రమ్ 50 పరుగులుచేసాడు. 26 బంతుల్లో రెండు ఫోర్లు, ఐదు సిక్స్‌లుతో రాణించాడు. అభిషేక్‌శర్మ 17 బంతుల్లో మూడు ఫోర్లతో రెండుసిక్స్‌లు బాది 32 పరుగులుచేసాడు. హెన్రిచ్ క్లాసెన్ 16 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. కోల్‌కత్తా నైట్‌రైడర్స్ బౌలర్లలో రస్సెల్‌మూడు వికెట్లు తీస్తే వరుణ్‌చక్రవర్తి ఒక వికెట్‌తీసాడు. అంతకు ముందుమ్యాచ్‌లో చివరి ఓవర్‌లో ఐదుసిక్స్‌లు బాది కోల్‌కత్తానైట్‌రైడర్స్‌కు విజయం తెచ్చిన రింకూసింగ్ ఆట సరిపోలేదు. కెప్టెన్ నితీష్‌రాణా 41 బంతుల్లో 75 పరుగులుచేసి ఐదుఫోర్లు, ఆరు సిక్సర్లు బాది టాప్‌స్కోరరుగా నిలిచాడు. చివరిలో విజయం కోసం రింకూసింగ్ 31 బంతుల్లో 58 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. నాలుగుఫోర్లు నాలుగు సిక్సరలతో చివరివరకూ పోరాడినా ఫలితం దక్కలేదు. సన్‌రైజర్స్ బౌలర్లలో మయాంక్ మార్కండే మార్కో జాన్సెన్‌లు చెరో రెండు వికెట్లుసాధించారు.



### ఐపిఎల్ తరహాలో సౌది

## భారీ క్రికెట్ లీగ్‌కు కసరత్తు

### బిసిసిఐ సహకారం కోసం సంప్రదింపులు

**దుబాయి:** ప్రపంచంలోనే అతిపెద్దక్రికెట్ లీగ్ అనగానే ఐపిఎల్ అని చెపుతారు. ఇపుడు అంతకుమించిన ప్రతిష్టాత్మకంగా సౌదీ అరేబియా లీగ్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఇందుకోసం ఐపిఎల్ ఫ్రాంచైజీలతో పాటు బిసిసిఐ సాయంకూడా తీసుకుంటున్నది. ఇప్పటికే ఫార్ములా వన్, సౌదీ ఆరేబియన్ గ్రాండ్‌ప్రిక్స్, లివగోల్ఫ్ తదితర క్రీడా ఈవెంట్లు నిర్వహిస్తున్న సౌదీ ఇపుడు క్రికెట్‌మీద దృష్టిసారిస్తోంది. ఇప్పటికే నూతన క్రికెట్‌లీగ్ గురించి ప్రణాళికలు ఐపిఎల్ యజమానులకు సౌదీ వివరించింది. అమలులో ఉన్న బిసిసిఐ నిబంధనలప్రకారం క్రికెటర్లు ఎవరూ ఇతర దేశాలు నిర్వహించే టి20 లీగ్‌ల్లో ఆడటానికి వీలులేదు. కానీ తమ లీగ్‌లో భారతక్రికెటర్లు ఆడేందుకువీలుగా నింధనలు సడలించాలని బిసిసిఐని సౌదీ కోరుతోంది. ఒకవేళ సౌదీ అబ్యర్థనకు బిసిసిఐ స్పందిస్తే ఈలీగ్‌లో భారత క్రికెటర్లకు బంపర్ ఆఫర్లు లభిస్తాయి. సౌదీ భారత్‌ల మధ్య ఇప్పటికే మంచి సంబంధాలున్నాయి. క్రికెట్ ద్వారా మనదేశంతో సంబంధాలను మరింత బలోపేతచేసుకోవాలని సౌదీ భావిస్తోంది. ప్రపంచంలోకెల్లా అత్యధిక జనాభా ఉన్న భారత్‌నుంచి పెద్దమొత్తంలో పర్యాటకులను ఆకర్షించాలనేదికూడ సౌదీ వ్యూహంగా ఉంది. 2030 నాటికి ప్రనపంచంలోనే నంబర్‌వన్ టూరిస్టు డెస్టినేషన్‌గా సౌదీ మారాలన్న లక్ష్యంతో కృషిచేస్తోంది. దిఏజ్‌పత్రిక కథనంలో సౌదీ ఏడాదిగా క్రికెట్ లీగ్‌కోసం చర్చలుజరుపుతున్నట్లు వెల్లడించింది. ఫుట్‌బాల్, ఎఫ్‌వన్‌లలో భారీగా నిధులు వెచ్చించిన సౌదీ క్రికెట్‌లోనూ పెద్దమొత్తంలోపెట్టుబడి పెట్టాలని చూస్తోందని ఐసిసి ఛైర్మన్ గ్రెగ్ బార్కేల్ వెల్లడించారు. సౌదీ లక్ష్యం నెరవేరితే ఆదేశానికి భారీ నిధులు రావడంతోపాటు భారత్‌తో సంబంధాలు బలపడతాయి. పర్యాటకులకుసైతం ఆకర్షణీయంగా మారుతుంది. ప్రస్తుతం గల్ఫ్‌లో మ్యాచ్‌ల నిర్వహణకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోనే నిర్వహిస్తున్నారు. గ్లోబల్‌క్రికెటింగ్ డెస్టినేషన్‌గా తాము రూపొందాలని ఇపుడు సౌదీ భావిస్తోంది. ఆదేశంలో క్రికెటర్లు తక్కువ ఉండటంతో ఎక్కువమంది విదేశీ ఆటగాళ్లతో లీగ్‌ను మొదలుపెడుతోంది.

## రికీపాంటింగ్‌తో జూనియర్‌పాంటింగ్ హల్‌చల్



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 16వ సీజన్‌లో రికీపాంటింగ్ ఢిల్లీకేపిటల్స్ హెడ్‌కోచ్‌గా పనిచేస్తువన్నాడు. ఈ సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్ ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లోను ఓటమి పాలయి పాయింట్లపట్టికలో చివరి స్థానంలోఉంది. డేవిడ్ వార్నర్, అక్షర్‌పటేల్ మినహా ఇతరులు రాణించకపోవడంతో ఢిల్లీవరుస ఓటములు చవిచూస్తోంది. దీనికితోడు రిషబ్‌పంత్ కూడా ప్రమాదం కారణంగా దూరం కావడంతో ఆతడు లేని లోటు తెలుస్తోంది. ఢిల్లీకేపిటల్స్ హెడ్‌కోచ్ పాంటింగ్ ఆర్సీబీ స్టార్ విరాట్‌కోహ్లీ ఒక ప్రమోషన్ కార్యక్రమం సందర్భంగా ఎదురుపడ్డారు. చాలారోజుల తర్వాత ఇద్దరు కలవడంతో పిచ్చాపాటి మాట్లాడుకున్నారు. వీరి మీటింగ్‌లో ఒక కుర్రాడు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచాడు. పాంటింగ్ వెనకాల నిలుచుని అదేపనిగా కోహ్లీని చూస్తున్నాడు. కాసేపటి తర్వాత కోహ్లీకి ఆకకుర్రాడిని పరిచయం చేసాడు. అచ్చం నీలాగే ఉన్నాడు. కొత్తవాళ్లతో మాట్లాడా లంటే బెరుకు అనుకుంటా అని కోహ్లీనవ్వుతూ అన్నాడు. పాంటింగ్‌అదేమీ కాదు ఒకసారి నువ్వు నచ్చావనుకో ఇక జన్మలో నిన్ను వదలడు అని అన్నాడు. తర్వాత ఇద్దరూ అక్కడినుంచి వెళ్లిపోయారు. రికీపాంటింగ్‌కుమారుడు జూనియర్ పాంటింగ్ అలియాస్ ఫ్లెచర్ విలియమ్ పాంటింగ్.ఐపిఎల్‌చూసేందుకు తండ్రితోపాటు వచ్చిన ఫ్లెచర్‌మ్యాచ్‌లను ఎంజాయ్‌చేస్తున్నాడు. పాంటింగ్‌లాగే ఫ్లెచర్‌కు కూడా క్రికెట్ అంటేపిచ్చి. ఢిల్లీకేపిటల్స్ షేర్‌చేసిన ఈ విడియో ఇపుడు నెట్‌లో వైరల్ అవుతోంది.



## 23న ఆర్సీబీ గోగ్రీన్ మ్యాచ్

**ముంబయి:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ఆర్సీబీ బెంగళూరుజట్టు కొత్త ప్రయోగంచేస్తోంది. ఆర్సీబీ శనివారం మధ్యాహ్నం ఢిల్లీకేపిటల్స్‌తో ఆడుతోంది. ఈమ్యాచ్ రెండుజట్లకు ఎంతో కీలకం. తన పరాజయాల పరంపరకు అడ్డుకట్టవేయడానికి ఆర్సీబీ ఈమ్యాచ్‌లోనైనా గెలిచి ఈసీజన్‌లో బోణీ కొట్టాలని ఢిల్లీకేపిటల్స్ పట్టుదలతో ఉంది. రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఫ్రాంచైజీ తన జెర్సీని మార్చివేస్తోంది. లేత ఆకుపచ్చ రంగుతోకూడిన జెర్సీని ధరించబోతోంది. ఈ కొత్త జెర్సీతో ఈనెల 23వ తేదీ మ్యాచ్ ఆడనున్నట్లు ఫ్రాంచైజీ ప్రకటించింది. బెంగళూరు హోం పిచ్‌పై రాజస్థాన్ రాయల్స్‌ను ఢీకొట్టనున్నది. గోగ్రీన్ జెర్సీగా ప్రకటించింది రాయల్‌ఛాలెంజర్స్. పచ్చదనం పరిరక్షించాలన్న సందేశం ఇవ్వడానికి జెర్సీని లేత ఆకుపచ్చరంగులోకి మార్చుకుంది. ప్రతి ఏటా కూడా ఆర్సీబీ జట్టు ఒక మ్యాచ్‌ను ఇలా గ్రీన్ జెర్సీతో ఆడటం ఆనవాయితీగా వస్తోంది. గత సీజన్‌లో ఇదే జెర్సీతో సన్‌రైజర్స్ హైదరాబాద్‌ఙు ఎదుర్కొంది. ఆమ్యాచ్‌లో ఆర్సీబీ 67 పరుగుల తేడాతో గెలిచింది. 2011నుంచి గ్రీన్‌జెర్సీని ధరించడం ఆనవాతీగా మార్చుకుంది. పెద్దగా అదృష్టం కలిసి రాలేదు. ఇప్పటివరకూ డజను మ్యాచ్‌ల్లోఆర్సీబీ ప్లేయర్లుగ్రీన్‌జెర్సీతో గ్రౌండ్‌లోకి దిగారు. రెండు మ్యాచ్‌ల్లో మాత్రమే విజయం సాధించారు.

## షమీతో ప్రీతిజింటా నవ్వుల్‌పువ్వుల్!



**మొహాలి:** పంజాబ్‌కింగ్స్‌సహయజమాని ప్రీతి జింటా తమకు గతంలో తమ జట్టులో ప్రాతినిధ్యం వహించిన మహ్మద్‌షమీతో క్రికెట్ మైదానంలోనే ముచ్చట్లు పెట్టడం వైరల్ అయింది. గుజరాత్ టైటాన్స్‌తో పోటీపడి చివరి బంతికి ఓటమి పాలయిన పంజాబ్‌కింగ్స్ ఈసారి కూడా విజేత కాలేదు. మ్యాచ్ ముగిసిన తర్వాత గుజరాత్ టైటాన్స్ బౌలర్ మహ్మద్ షమీతో ముచ్చటించడం ఆసక్తిగా మారింది. ఇద్దరూ చాలాసేపు మాట్లాడుకుంటూ పిచ్చాపాటి కబుర్లు చెప్పుకుంటూ నవ్వుకున్నారు వీరిద్దరు నవ్వుతున్న ఫొటోలను కెమెరామెన్ క్లిక్‌మనిపించాడు. గుజరాత్ టైటాన్స్ ఈఫోటోను షేర్‌చేస్తూ పాత స్నేహితుడిని కలిసిన ఆనందం అనుకుంటా అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ఇక షమీ పరంగాచూస్తే 2019 నుంచి 2021వరకూ పంజాబ్‌కింగ్స్‌లో ఉన్నాడు. తర్వాత పంజాబ్‌కింగ్స్‌కు కీలక బౌలర్‌గా వ్యవహరించాడు. గత సీజన్‌నుంచి కొత్తజట్టుగా వచ్చిన గుజరాత్ టైటాన్స్‌కు ఎంపికయి ఐపిఎల్ ఈసీజన్‌లో జిటి తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నాడు.

# వాణిజ్యం


## ఐటి రంగ లాభాలకు టిసిఎస్, ఇన్ఫోసిస్ కీలకం

**ముంబై, ఏప్రిల్ 14:** టిసిఎస్, ఇన్ఫోసిస్ రెండూ ఐటి మార్కెట్లో దిగ్గజాలే. అయితే ప్రస్తుతం అంతర్జాతీయంగా ఈ రంగంలో పరిణామాలు రోజు రోజుకూ దిగజారుతున్నాయి. ఆర్థిక వ్యవస్థలో అనిశ్చితులు ఇందుకు కారణాలుగా ఉన్నాయి. తాజాగా ఈ రెండు కంపెనీలు తమ నాలుగవ త్రైమాసిక ఫలితాలను మార్కెట్లోకి విడుదల చేశాయి. భారత ఐటి సేవల రంగం విలువ 245 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇందులో ప్రత్యర్థులైన టిసిఎస్, ఇన్ఫోసిస్ భారీ వ్యాపారాన్ని కలిగి ఉన్నాయి. ఈ వారం రెండు కంపెనీలు తమ నాలుగో త్రైమాసిక ఫలితాలను విడుదల చేశాయి. ఈ రెండు కంపెనీలు మార్కెట్ల అంచనాలను అందుకోలేక పోయాయి. ఈ క్రమంలో టిసిఎస్ రూ.11,530 కోట్ల లాభాల అంచనాలకుగాను రూ.11,392 కోట్లను ఆర్జించింది. ఇన్ఫోసిస్ రూ.6,613 కోట్లను ఆర్జిస్తుందని అంచనా వేయగా చివరికి రూ.6,128 కోట్ల లాభాన్ని ప్రకటించింది. ఆదాయ ఆర్జన విషయానికి వస్తే టిసిఎస్ 16.9 శాతం వృద్ధితో రూ.59,160కోట్లను నమోదుచేసింది. ఇదే క్రమంలో ఇన్ఫోసిస్ రెవెన్యూ 16శాతం పెరిగి రూ.37,441 కోట్లను ఆర్జించింది. టిసిఎస్ టాప్‌లైన్, బాటమ్‌లో రెండంకెల వృద్ధిని నమోదు చేయగలిగింది. ఈ క్రమంలో ఇన్ఫోసిస్ జనవరి నుంచి మార్చి మధ్య కాలంలో 10 బిలియన్ డాలర్లతో బలమైన ఆర్డర్ బుక్ కలిగి ఉండగా, ఇన్ఫోసిస్ 2.1 బిలియన్ డాలర్ల ఆర్డర్ బుక్ కలిగి ఉంది. ఇక డివిడెండ్ విషయానికి వస్తే టిసిఎస్ ఒక్కో షేరుకు రూ.24 చెల్లిస్తున్నట్లు ప్రకటించింది. అయితే ఇన్ఫోసిస్ ఒక్కో షేరుకు రూ.17.50 డివిడెండ్ చెల్లించాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఐటి మేజర్ టిసిఎస్ 6.15 లక్షల మంది ఉద్యోగులను కలిగి ఉండగా, ఈ క్రమంలో 40వేల మంది ఫ్రెషర్లను నియమించుకున్నట్లు వెల్లడించింది. ఇదే సమయంలో ఇన్ఫోసిస్ 3.43 లక్షల మందిని కలిగి ఉంది. ప్రస్తుతం మార్కెట్లో టిసిఎస్ షేర్లు రూ.3,192 వద్ద ఉండగా, ఇన్ఫోసిస్ షేర్లు రూ.1,383.40 వద్ద ఉన్నాయి.




## ఆఫీస్ స్పేస్‌లో ఇండియన్ కంపెనీలు ముందంజ

**ముంబై, ఏప్రిల్ 14:** కార్యాలయాల కోసం స్థలాన్ని లీజుకు తీసుకున్న కంపెనీల్లో భారతీయ సంస్థలే ముందంజ ఉన్నాయని సిబిఆర్‌ఇ ఇండియా నివేదిక వెల్లడించింది. దేశవ్యాప్తంగా తొమ్మిది ప్రధాన నగరాల్లో 2023 జనవరి- మార్చిలో స్థల లీజింగ్‌లో అమెరికా కంపెనీలను ఇక్కడి సంస్థలు వెనక్కి నెట్టాయని తెలిపింది. దాదాపు డిసెంబర్ త్రైమాసికం మాదిరిగానే జనవరి- మార్చిలో మొత్తం డిమాండ్‌లో భారతీయ సంస్థల వాటా ఏకంగా 50 శాతం ఉంది. 2022లో తొలిసారిగా అమెరికన్ కంపెనీలను మించి భారతీయ సంస్థలు ఎక్కువ స్థలాన్ని లీజుకు తీసుకున్నాయి. అంతకుముందు ఏడాదితో పోలిస్తే 2023 మార్చి త్రైమాసికంలో స్థల ఆఫీస్ స్పేస్ లీజింగ్ 9శాతం పెరిగి 1.26 కోట్ల చదరపు అడుగులుగా నమోదైంది. స్థల ఆఫీస్ స్థల లీజింగ్‌లో బెంగళూరు, ఢిల్లీ ఎన్‌సిఆర్, చెన్నైల వాటా 62శాతం ఉంది. హైదరాబాద్ స్థిరంగా 14 లక్షల చదరపు అడుగుల డిమాండ్‌ను చూసింది. ఢిల్లీ ఎన్‌సిఆర్ స్వల్పంగా పెరిగి 24 లక్షలు, ముంబై రెండింతలై 16 లక్షలు, చెన్నై స్వల్పంగా అధికమై 20 లక్షలు, పుణె కొద్దిగా పెరిగి 12 లక్షల చదరపు అడుగులు నమోదైంది. బెంగళూరు స్వల్పంగా తగ్గి 35 లక్షల చదరపు అడుగులుగా ఉంది. 2022లో స్థల ఆఫీస్ లీజింగ్ 40శాతం అధికమై 5.66కోట్ల చదరపు అడుగులుగా ఉంది. ఇందులో దేశీయ కంపెనీల వాటా 2.77 కోట్ల చదరపు అడుగులు కాగా, అమెరికా కంపెనీలు 2 కోట్ల చదరపు అడుగుల స్థలాన్ని తీసుకున్నాయి. అంతకు ముందు త్రైమాసికాల్లో సాంకేతిక రంగ కంపెనీలే ముందు వరుసలో ఉండేవి. అందుకు భిన్నంగా జనవరి-మార్చి బిఎఫ్‌ఎస్‌ఐ, ఫ్లెక్సిబుల్ స్పేస్ కంపెనీలు చెరి 22 శాతం వాటాతో తొలిస్థానాన్ని సొంతం చేసుకున్నాయి. టెక్నాలజీ కంపెనీలు 20శాతం, ఇంజినీరింగ్, తయారీ 11, పరిశోధన, కన్సల్టింగ్, అనలిటిక్స్ కంపెనీలు 10శాతం వాటాకు పరిమితమయ్యాయి. మధ్య, భారీ స్థాయి డీల్స్‌లో బిఎఫ్‌ఎస్‌ఐ కంపెనీల గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్, భారతీయబ్యాంకులు, ఫ్లెక్స్‌కంపెనీలు ముందంజలో ఉన్నాయి. బిఎఫ్‌ఎస్‌ఐ కంపెనీల వాటా డిసెంబర్ త్రైమాసికంలో 20శాతం ఉంటే, మార్చిలో ఇది 44 శాతానికి పెరిగింది.



## టాటా కార్ల ధరలు పెంపు

**ముంబై, ఏప్రిల్ 14:** అంతర్జాతీయంగా ద్రవ్యోల్బణం కారణంగా ముడి సరుకుల రేట్లు భారీగా పెరిగాయి. ప్రస్తుతం ఈ ప్రభావం వాహన తయారీ రంగాన్ని కూడా తాకింది. దీంతో దేశీయ కార్ల తయారీ సంస్థ టాటా మోటార్స్ సంచలన నిర్ణయం తీసుకుంది. టాటా మోటార్స్ మే 1, 2023 నుంచి తమ ప్యాసింజర్ వాహనాల ధరలను పెంచుతున్నట్లు వెల్లడించింది. నియంత్రణ మార్పులు, పెరిగిన ఖర్చులను దీనికి కారణంగా కంపెనీ చెబుతోంది. వాటిలో కొంత భాగాన్ని వినియోగదారులకు బదలీ చేసేందుకు రేట్ల పెంపును ఆశ్రయించింది.




దీంతో కొత్త ఆర్థిక సంవత్సరం కార్లు కొనాలనుకునే వారికి కొత్త షాక్ తప్పదని చెప్పుకోవాలి. వేరియంట్, మోడల్ ఆధారంగా టాటా మోటార్స్ ప్యాసింజర్ వాహనాల ధరల్లో సగటు పెరుగుదల 0.6శాతంగా ఉంటుందని తెలిపింది. ఈ స్వల్ప పెరుగుదల తయారీలో పెరుగుతున్న ఖర్చులు, దాని వినియోగదారులకు అధిక నాణ్యత గత వాహనాలను అందించడానికి టాటాల నిబద్ధత మధ్య సమతుల్యతను కొనసాగించే ప్రయత్నమని కంపెనీ వెల్లడించింది. ప్రస్తుత తరుణంలో వాహనాల ధరలను పెంచాలని నిర్ణయించిన కార్ల తయారీ సంస్థ కేవలం టాటా మోటార్స్ ఒక్కటి మాత్రమే కాదు, ఇతర పోటీదారులపైన మారుతీ సుజుకీ, హ్యుందాయ్, హోండా వంటి ఇతర ప్రధాన కార్ల తయారీదారులు కూడా దేశంలో తమ కార్ల ధరలను పెంచాలని నిర్ణయించాయి. కారు మోడల్‌ను బట్టి 2వేల రూపాయల నుంచి 15వేల రూపాయల వరకు ధరలను పెంచుతున్నట్లు ప్రకటించాయి.

## పెరిగిన దేశ వాణిజ్య లోటు..

**ముంబై, ఏప్రిల్ 14:** గత మూడు నెలలతో పోలిస్తే, మార్చిలో వాణిజ్య లోటు విపరీతంగా పెరిగినట్లు గణాంకాలు వెలువడ్డాయి. దిగుమతుల కంటే పెద్ద మొత్తంలో ఎగుమతులు పడిపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడినట్లు పరిశ్రమల శాఖ వెల్లడించింది. ఫిబ్రవరిలో 17.43 బిలియన్లుగా ఉన్న లోటు మార్చినాటికి 19.73 బిలియన్లకు పెరిగినట్లు తెలిపింది. యేడాది ప్రాతిపదికన మార్చిలో ఎగుమతులు 13.9 శాతం తగ్గి 38.38 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. అయితే ఇప్పటికీ ఎగుమతులు 9నెలల గరిష్టస్థాయికి పెరగడం విశేషం. ఇక దిగుమతుల విషయానికి వస్తే, సంవత్సరానికి 7.9శాతం క్షీణించి 58.11 బిలియన్‌లకు చేరుకున్నాయి. ఇవి కూడా 3 నెలల గరిష్టానికి పెరగడం విశేషం. ఒక్కమాటలో చెప్పాలంటే, మార్చిలో ఎగుమతులు 13.3 శాతం పెరగ్గా అంతేస్థాయిలో దిగుమతుల్లోనూ వృద్ధి కనిపించింది. 2023 పూర్తి ఆర్థిక సంవత్సరానికి గాను సరుకుల ఎగుమతులు 6.03 శాతం పెరిగి 447.5 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. కాగా ఇదే అత్యధిక రికార్డు. దిగుమతుల విషయానికి వస్తే, 16.5 శాతం పెరిగి 714.24 బిలియన్ డాలర్లకు వృద్ధి చెందాయి. సేవా రంగంలో రికార్డు స్థాయిలో 26.79 శాతం పెరుగుదల నమోదైంది. మొత్తం వాణిజ్య లోటును గమనిస్తే, అంతకుముందు యేడాదిలో




కనిపించిన 83.5 బిలియన్ డాలర్ల నుంచి 2023లో 122 బిలియన్లకు చేరింది. దేశీయ సరుకుల ఎగుమతులు 2023లో 6శాతం పెరిగినా, రెండో అర్ధ సంవత్సరంలో మాత్రం అంతర్జాతీయ మందగమనం, వస్తువులధరల్లో బాహ్య డిమాండ్ తగ్గడం, చమురేతర ఎగుమతులు 0.5శాతం స్వల్పక్షీణత ఏర్పడినట్లు ఇక్రాకు చెందిన ప్రధాన ఆర్థికవేత్త అదితి నాయర్ వెల్ల డించారు. 2024లో ఈ ఆందోళనలు తీవ్రతరం కానున్నట్లు అభిప్రాయపడ్డారు. రానున్న రోజుల్లో ఎగుమతులు తీవ్ర ఒత్తిడికిలోను కావచ్చని చెప్పారు. ఫలితంగా తయారీ రంగం పనితీరుపై ఈ ప్రభావం పడి జిడిపి వృద్ధిని కిందకు లాగుతుందన్నారు. ఇండియా విదేశాలపై అధికంగా ఆధారపడుతున్న పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతులు 5.4 బిలియన్ డాలర్లకు చేరాయి. గతేడాదితో పోలిస్తే 44.6శాతం ఈ విభాగంలో వృద్ధి నమోదైంది. దిగుమతులు కూడా 23.8 శాతం వరకు గణనీయంగా తగ్గాయి.

## అమెజాన్‌లో 27వేల మందికి ఉద్వాసన

**ముంబై, ఏప్రిల్ 14:** ఉద్యోగుల తొలగింపుపై ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ సిఇఒ ఆండీ జాస్సీ కీలక వ్యాఖ్యలు చేశారు. సంస్థలో 27వేల మందిని తొలగించడం అనేది చాలా కఠినమైన నిర్ణయం, కానీ తప్పలేదని తెలిపారు. ఖర్చులను నియంత్రించుకునే చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ఈ మేరకు సంస్థ అధికారిక వెబ్‌సైట్‌లో ఒక లేఖను పోస్ట్ చేశారు. కంపెనీ ఎదుర్కొన్న సవాళ్లను వివరిస్తూ వాటాదారులకు సిఇఒ వార్షిక లేఖ రాశారు. ఖర్చు తగ్గించే ప్రయత్నాలు కంపెనీ వృద్ధికి సహాయపడతాయనే విశ్వాసాన్ని వ్యక్తంచేశారు. ఉద్యోగులను తొలగించే నిర్ణయం కష్టమైనదే కానీ దీర్ఘకాలంలోకంపెనీకి ప్రయోజనం చేకూరుస్తుందని ఆయన పేర్కొన్నారు. కంపెనీ సంక్షేమంపై లోతుగా సమీక్షిస్తూ, ఒక్కో బిజినెస్‌ను స్టడీ చేసిన అనంతరం తీసుకున్న నిర్ణయం రానున్న రోజుల్లో కంపెనీకి మంచి జరుగుతుందని నమ్ముతున్నామని పేర్కొన్నారు.




అలాగే ఖర్చులను తగ్గించేందుకు అమెజాన్ కంపెనీకి చెందిన ఫిజికల్ స్టోర్స్‌ను మూసివేశామన్నారు. అమెజాన్ ఫ్యాబ్రిక్, అమెజాన్ కేర్ ఎఫర్ట్స్‌ను కూడా మూసివేస్తున్నట్లు చెప్పారు. తొలగించిన ఉద్యోగులకు తెగతెంపుల చెల్లింపు, తాత్కాలిక ఆరోగ్య బీమా ప్రయోజనాలతోపాటు బయట ఉపాధిని కనుగొనడంలో సహాయం అందిస్తుంది. మే నెల నుంచి సిబ్బంది వారానికి కనీసం మూడు రోజులు ఆఫీసు నుంచి పని చేస్తారని కూడా ఆండీ జాస్సీ పేర్కొన్నారు.

## బ్రిటన్ ప్రధాని భార్యకు ఇన్ఫోసిస్ నుంచి రాబడులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:** దేశీయ ఐటి దిగ్గజ కంపెనీల్లో ఒకటిగా ఉన్న ఇన్ఫోసిస్ తన నాలుగో త్రైమాసిక ఫలితాలను ప్రకటించిన విషయం విదితమే. ఈ క్రమంలో కంపెనీ తన ఆదాయాల గురించిన రిపోర్టును ప్రకటించింది. త్రైమాసికంలో రూ.6,134 కోట్ల బలమైన లాభాలను నమోదు చేసింది. అయినప్పటికీ కంపెనీ మార్కెట్ అంచనాలను అందుకోవడంలో విఫలమైంది. ఈ క్రమంలో కంపెనీ షేర్‌హోల్డర్లకు గుడ్‌న్యూస్ చెప్పింది. ఒక్కో షేరుపై రూ.17.50 డివిడెండ్ చెల్లించాలని నిర్ణయించినట్లు ప్రకటించింది. అయితే కంపెనీ తీసుకున్న నిర్ణయం బ్రిటన్ ప్రధాని రిషి సునక్ భార్య అక్షత మూర్తికి భారీగా ఆదాయాన్ని తెచ్చిపెట్టనుంది. కంపెనీ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి కుమార్తె అక్షత ఇన్ఫోసిస్ సంస్థలో 3.89 కోట్ల షేర్లను కలిగి ఉన్నారు. కంపెనీ డివిడెండ్ చెల్లింపుకు జూన్ 2, 2023ను రికార్డు తేదీగా నిర్ణయించింది. దీంతో కంపెనీ నుంచి అక్షత రూ.68.17 కోట్లను ఆదాయంగా పొందనున్నారు. గతేడాది అక్టోబర్‌లో ప్రకటించిన ఒక్కో షేరుపై రూ.16.50 మధ్యంతర డివిడెండ్‌తో కలిపి మొత్తం రూ.132.4 కోట్లను ఆమె డివిడెండ్ ఆదాయంగా పొందనున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో ఇన్ఫోసిస్ మొత్తంగా ఒక్కో షేరుకు 31 రూపాయలని డివిడెండ్ల రూపంలో చెల్లించింది. ఇది అక్షతకు భారీ ఆదాయన్ని తెచ్చిపెట్టింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.